ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


గురువారము, డిసెంబరు 14, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- VIII నంబరు --4

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 23

**THURSDAY, THE 14th DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- VIII No. - 4**

**23 - Agrahayan, 1928 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ  డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఎనిమిదవ సమావేశము : నాల్గవ రోజు )
గురువారము, డిసెంబరు **14, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. ప్రకటన
   ప్రతిపక్ష నాయకుల సస్పెన్షన్ గురించి
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానములు
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. ప్రభుత్వ బిల్లులు
   1. 2006, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు(సవరణ) బిల్లు
   2. 2006, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు
   3. 2006, ఆంధ్రప్రదేశ౯ ప్రభుత్వ ఆస్తుల (కాపాడు, రక్షించు పునర్ గ్రహించు) బిల్లు
   4. 2006, రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినవి)

6. 610 జీ.ఓ.కు సంబంధించి ఆర్థికశాఖ మంత్రి వివరణ
7. లఘు చర్చ
   కడపజిల్లా, వేంపల్లి మండలంలోని భూములను స్వాధిన పరచటం గురించి

--------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment motions have been received today too. The adjournment notice given notice of by Sri T. Devender Goud and others regarding alleged violation of law by the Chief Minister in furnishing contradictory affidavits before the Election Commission and the Legislative Assembly, is disallowed.

The other adjournment motion given notice of by Dr. G.Vijaya Rama Rao and others regarding alleged confession by the Chief Minister about violation of land ceiling laws, is disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding alleged possession of D.K.T. patta lands by the Leader of the House contrary to the law, is disallowed.

The adjournment motion given notice of by Sri Chada Venbkat Reddy Garu and others regarding lathi charge and arrest of students agitating for enhancement of scholarships on 13.12.2006 at Hyderabad, is disallowed.

The other adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding indiscriminate imposition of fines by the traffic police resulting in the death of innocent persons in the twin cities, is disallowed.

The other adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding alleged surrender of lands by the Chief Minister to the Government, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding inordinate delay in construction of houses in Metpalli under Rajiv Gruha Kalpa, is also disallowed.

The last adjournment motion given notice of by Sri L.Raja Rao Garu regarding the supply of water for drinking and irrigation in Girijan areas, is also disallowed.

Some of the adjournment motions seem to be a repetition about which I made it abundantly clear that the matter will be taken up tomorrow and regarding the other motions raised by Sri Komireddi Ramulu, Sri Akbaruddin Owaisi, Sri Chada Venkat Reddy and Sri L.Raja Rao, they can come under a different rule. I will examine it.

We will take up Question Hour now.

(ప్రతిపక్షాల నుండి తీవ్ర అంతరాయం )

మీరంతా ఒక నిమిషం కూర్చోండి. Hon'ble Chief Minister would like to respond. Please sit down.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నా కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో నిన్న ప్రధాన ప్రతిపక్షంతోపాటు, మరికొన్ని పార్టీలు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాయి. ఆ సందర్భంలో మీ

ఛాంబర్స్‌లో మీటింగ్ జరిగినపుడు, ఈ విషయమై చర్చ ఎప్పుడు రావాలనే ప్రస్థావన వచ్చినపుడు, మీరు సోమవారం సజెస్ట్ చేస్తే .....

మిస్టర్ స్పీకర్ : సోమవారం కాదు, మంగళవారం.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మేము సోమవారం సజెస్ట్ చేయడం జరిగింది. కాని 610 ఇష్యూ మీద డిస్‌కషన్ ఉంది కాబట్టి, సోమవారం వద్దు అని చెపితే అప్పుడు మీరు మంగళవారం అని చెప్పడం జరిగింది. అప్పుడు శాసనసభా వ్యవహారాల మంత్రి రోశయ్యగారు శుక్రవారం అయినా పరవాలేదని నిన్న చెప్పారు. శుక్రవారం అంటే రేపు. కాని మామూలుగా నిన్న ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఈవేళ ఇవ్వకూడదు. కాని ఈ రోజు మళ్లీ ఇచ్చి చాలా అర్జంట్‌గా డిస్‌కషన్ చేయాలంటూ తొందరపడుతున్నాయి ప్రధాన ప్రతిపక్షంతో సహా మరి కొన్ని పక్షాలు. కాబట్టి మీరు అనుమతి ఇస్తే మాకేవిధమైన అభ్యంతరం లేదు. ఈరోజు క్వశ్చన్ అవర్ అవుతూనే చర్చను చేపట్టమని కోరుతున్నాను.

MR.SPEAKER: I will take it up. I will examine and take it up. In what form it will be taken up, will be examined. After Question Hour it will be taken up.

(తెలుగుదేశం, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: The imposition of fines by police is resulting in the death of innocent people.

MR.SPEAKER: I will find a way out. సిపిఐ వాళ్లకు సంబంధించి వారు ఏదయితే విద్యార్థులపై లాఠీఛార్జ్ విషయమై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో దానిని ఏ విధంగా చర్చకు తీసుకోవాలో.. you meet me in my chamber. ఎప్పుడు, ఏ సందర్భంలో ఏ రూల్ కింద టేకప్ చేయాలో I will advise you and accordingly we will take it up. Kindly cooperate.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం కొనసాగింపు)

The matter is resolved. Immediately after Qeustion Hour. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం. ప్రశ్నోత్తరాల తర్వాత చర్చకు తీసుకోమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. Yes, the Government is willing. Immediately after Question Hour. క్వశ్చన్ అవర్ అయిపోగానే ఈ ఇష్యూను టేకప్ చేద్దాము. Please sit down. Kindly understand.

(అంతరాయం )

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా క్వశ్చన్ అవర్ అయిపోగానే టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాల సమయం అయిన తర్వాత టేకప్ చేద్దాము. Please cooperate now. That is enough.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం .........

డా.జి. విజయ రామారావు : ఇరుపక్షాల వారు సంసిద్ధంగా ఉన్నప్పుడు అభ్యంతరం ఏముంటుంది?

మిస్టర్ స్పీకర్ : మీరంతా చర్చ కావాలన్నారు. మొదట గవర్నమెంట్ ఏమందంటే శుక్రవారం అంది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఈరోజు క్వశ్చన్ అవర్ అయిన తర్వాత తీసుకోవలసిందిగా అడిగారు. కాబట్టి ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తర్వాత ఈ అంశం టేకప్ చేద్దాము. Immediately after Question Hour we will take up. నేను ఆ విషయాన్నే చెప్పాను విజయరామారావుగారు. మీరు వినరు. ఎస్ ......మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ .

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం ....

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరంతా కూర్చోండి. ఈ రోజు ప్రశ్నోత్తరాల తర్వాత చర్చ జరుగుతుంది. Please take your seats. సిపిఎం పార్టీ మెంబర్స్‌కి సంబంధించిన అంశం కూడా ఇదే కాబట్టి ,మొదటి గంట క్వశ్చన్ అవర్ అయిన తర్వాత డిస్కషన్ జరుగుతుంది. The Government has come forward. Immediately after Question Hour we will take up the issue. Now please take your seats. During the course of you discussion, can put forward your demand.

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం )

మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా రిజక్టు అయింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేము ఒప్పుకోలేదు కదా !

(సభలో నవ్వులు )

మిస్టర్ స్పీకర్ : మీరు ఒప్పుకోవడం ఏమిటి? మీరు కాదు డిసైడ్ చేసేది, నేను చేస్తాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం రాజీవ్ పల్లెబాట కార్యక్రమం కింద .........

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలకు చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి, అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: Now this is not proper. Every demand has been considered. ఈ రోజే చర్చించడానికి గవర్నమెంట్ ముందుకు వచ్చింది. కాబట్టి మీరు దయచేసి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గ్రహించండి. ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్. నిన్న క్వశ్చన్ అవర్ జరగలేదు, మొన్న జరగలేదు. ఈ రోజు కూడా జరగకూడదా? దయచేసి వెళ్లి కూర్చోండి.

(అంతరాయం )

ఇవన్నీ మీ ప్రశ్నలు కావా? క్వశ్చన్ అవర్ అయిన తర్వాత టేకప్ చేస్తే will the heavens fall? Kindly cooperate.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా .....మొదటి కార్యక్రమంలో 750 హామీలిచ్చారు .........

(ప్రతిపక్ష పార్టీల నుండి నిరంతర అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఒక్క నిమిషం. (పతిపక్ష పార్టీలనుద్దేశించి) You made your point very clear. మీరు అసలు ఈ ఇష్యూ మీద సీరియస్‌గా ఉన్నారా లేదా ? ఆ నిర్ణయానికి ముందు రండి. Otherwise it will not go on like this. ఈ రోజే టేకప్ చేయడానికి గవర్నమెంట్ ముందుకు వచ్చింది. కాబట్టి క్వశ్చన్ అవర్ అవగానే టేకప్ చేద్దాము. అది కొనసాగుతున్న సాంప్రదాయం. If there is any important issue, after Question Hour will take it up. The Government has come forward. We are taking it up. . మీరు దయచేసి వెళ్లి కూర్చోండి. క్వశ్చన్ అవర్ అయ్యాక ఈ ఇష్యూని డిస్కషన్‌కు తీసుకోవాలా వద్దా అన్నది అప్పుడు మీ ఇష్టం వచ్చినట్లు చేయండి. I told that first hour is Question Hour. ప్రశ్నోత్తరాల సమయం ముఖ్యమైనది. కాబట్టి దాని తర్వాత టేకప్ చేద్దాము.

(ఈ దశలో పోడియం దగ్గర నిలబడ్డ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

ఇప్పుడే టేకప్ చేయాలంటే, 10 ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. అన్ని పార్టీల వారి ప్రశ్నలున్నాయి.

ఉ.8.40

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నా విజ్ఞాపన ఒకటే. వారికి చర్చ పట్ల ఆసక్తి ఉండి, అర్థవంతమైన చర్చ జరగాలని ఉంటే తమరు చెప్పిన విధంగా మీ ఆదేశం ప్రకారం క్వశ్చన్ అవర్ కాగానే చర్చించడానికి ప్రభుత్వం కూడా సంసిద్ధతను ప్రకటించింది. వారి ఉద్దేశ్యం బహుశా, వారి ప్రవర్తన ద్వారా వ్యక్తం అవుతున్నది ఏమిటంటే, చర్చ అక్కర్లేదు, చర్చకు వస్తే ఏవేవో వస్తాయి, ఇంకా ఎవరెవరివో భాగోతాలు వస్తాయి అనే భయంతో చర్చకు ఆస్కారం లేకుండా, ఒక వైపు చర్చ కావాలంటూనే, మరో వైపు చర్చకు అవకాశం కల్పించకుండా అడ్డు తగులుతున్నారు. కాబట్టి సభా కార్యక్రమాల్ని మీరు సవ్యంగా నిర్వహించవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే సభా కార్యక్రమాలకు అడ్డు తగులుతుంటే, ఈ ఒక్క గంట సేపు వారికి సభ నుండి ఉద్వాసన పలికి, కార్యక్రమాల్ని నిర్వహించవలసిందిగా కోరుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం, అభ్యంతరం )

(ఒకటా, రెండా, వేల ఎకరాల పేదల భూముల్ని ఆక్రమించిన ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

MR.SPEAKER: I am appealing to all the party leaders. Today itself immediately after Question Hour the matter will be taken up. Kindly cooperate. The House has to be disciplined. డిసిప్లేన్ లేకపోతే హౌజ్ నడవడం ఇంపాజిబుల్.

The Members who are obstructing the business of the House are named. This is not at all proper.

(దళితుల భూముల్ని ఆక్రమించిన ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నినాదాలివ్వసాగారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు ఈ విధంగా ప్రశ్నోత్తరాల సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు అని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, మీ అనుమతితో I beg to move:

## ప్రకటన

## ప్రతిపక్ష నాయకుల సస్పెన్షన్ గురించి

"That under sub-rule (2) of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today's Question Hour:

Sri N.Amarnatha Reddy,
Smt.Padala Aruna,
Sri T.Atchannaidu,
Sri Karanam Balaramakrishna Murthy,
Sri Nara Chanrababu Naidu,
Sri Errabelli Dayakar Rao,
Sri T.Devender Goud,
Sri B.C.Govindappa,
Sri K.Harishwar Reddy,
Sri N.Janardhan Reddy,
Smt.G.Jayalakshmamma,
Sri T.Jayaprakash,
Sri K.Jogulu,
Sri K.Kala Venkatrao,
Sri P.Keshav,
Sri A.S.Manohar,
Sri S.Maruthi,
Sri K.Mohana Rao,
Sri P.Narayanaswami Naidu,
Sri V.Narender Reddy,
Sri D.Narendra Kumar,
Sri Ch.Rajeshwar Rao,
Sri Ch.Satyanarayana Murthy,
Smt.A.Sridevi,
Smt.P.Sujatha,
Sri G.Syam Sunder Sivaji,
Sri D.Uma Maheswara Rao,
Sri Ch.Venbkata Rao,
Sri A.Chandra Sekhar,
Sri T.Jaya Prakash Reddy,
Sri Nayani Narasimha Reddy,
Smt. M.Padma Devender Reddy,
Sri T.Padma Rao,
Sri S.Ramalinga Reddy,

Sri E.Ravinder Reddy,
Sri G.Vijaya Rama Rao,
Sri T.Harish Rao,
Sri M.Abdul Gafoor,
Sri M.Narasimha,
Sri Sunnam Rajaiah,
Sri Paturu Ramaiah,
Sri J.Ranga Reddy and
Sri Thammineni Veerabhadram."

( "చట్టం కాదు కాదు మీ చుట్టం" అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today's Question Hour:

Sri N.Amarnatha Reddy,
Smt.Padala Aruna,
Sri T.Atchannaidu,
Sri Karanam Balaramakrishna Murthy,
Sri Nara Chanrababu Naidu,
Sri Errabelli Dayakar Rao,
Sri T.Devender Goud,
Sri B.C.Govindappa,
Sri K.Harishwar Reddy,
Sri N.Janardhan Reddy,
Smt.G.Jayalakshmamma,
Sri T.Jayaprakash,
Sri K.Jogulu,
Sri K.Kala Venkatrao,
Sri P.Keshav,
Sri A.S.Manohar,
Sri S.Maruthi,
Sri K.Mohana Rao,
Sri P.Narayanaswami Naidu,
Sri V.Narender Reddy,
Sri D.Narendra Kumar,
Sri Ch.Rajeshwar Rao,
Sri Ch.Satyanarayana Murthy,
Smt.A.Sridevi,
Smt.P.Sujatha,
Sri G.Syam Sunder Sivaji,
Sri D.Uma Maheswara Rao,
Sri Ch.Venbkata Rao,
Sri A.Chandra Sekhar,
Sri T.Jaya Prakash Reddy,
Sri Nayani Narasimha Reddy,
Smt. M.Padma Devender Reddy,
Sri T.Padma Rao,
Sri S.Ramalinga Reddy,

Sri E.Ravinder Reddy,
Sri G.Vijaya Rama Rao,
Sri T.Harish Rao,
Sri M.Abdul Gafoor,
Sri M.Narasimha,
Sri Sunnam Rajaiah,
Sri Paturu Ramaiah,
Sri J.Ranga Reddy and
Sri Thammineni Veerabhadram."

(Pause)

The motion was adopted and the Hon'ble Members were suspended from the service of House for the Question Hour.

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : జనార్ధన రెడ్డీ, నీ భాష మార్చుకుంటే బాగుంటుంది. అప్పుడు నువ్వూ బాగుంటావు. నువ్వు వారిని రెచ్చగొట్టి, పంపిస్తావు.

MR.SPEAKER: I request the members suspended to kindly leave the House.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు, డా.ఎన్. జనార్ధనరెడ్డినుద్దేశించి, బియ్యం, బియ్యం అని అనసాగారు)

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు):(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) మీ కథ చెపుతా! స్పీకర్‌గారూ, మీరైనా మా రెస్క్యూకి రావాలి.

(మార్షల్స్ ప్రమేయంతో సస్పెండ్ అయిన సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు)

ఉ. 8.50

శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ కె. రోశయ్య: అమ్మా, మీ ప్రశ్నకు సమాధానం చెబుతూ వుంటే మీరు మాతో సహకరించకుండా, వారితో సహకరిస్తూ వుండడం వల్ల మిమ్ములను కూడా సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి: నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ కె. రోశయ్య: మీరు కూర్చొని, సహకరిస్తామంటే నేను మీ సస్పెన్షన్ విత్‌డ్రా చేసుకుంటాను, నాకు అభ్యంతరం లేదు.

( శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి సభ నుండి నిష్క్రమించారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పల్లెబాట సందర్భంలో ఇచ్చిన హామీలు

ప్రశ్న నం . 31 ( 6665)

సర్వశ్రీ / శ్రీమతి ఎం . పద్మ దేవేందర్ రెడ్డి, టి. పద్మారావు (సికింద్రాబాద్), ఇ. రాజేందర్ (కమలాపూర్), కె. లింగయ్య (నేరేళ్ల), కె. నగేష్ (ఆతేరు), ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), టి. హరీష్ రావు (సిద్ధిపేట), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట) –గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట కార్యక్రమం క్రింద ముఖ్యమంత్రి గారు ఎన్ని హామీలు యిచ్చారు?

ఆ) ఇంతవరకు ఎన్ని హామీలు అమలుచేశారు? ఇందుకోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఇ) ఇంతవరకు అమలుపరచని హామీలు ఎన్ని? ఆ హామీల అమలు కోసం ఖర్చు చేయడానికి అంచనా వేసిన మొత్తం ఎంత?

**ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య): అధ్యక్షా,**

అ) రాజీవ్ నగర బాట కార్యక్రమానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు మొత్తం 1252 హామీలు యిచ్చారు. రాజీవ్ నగర బాట కార్యక్రమానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు మొత్తం 750 హామీలు యిచ్చారు.

ఆ) రాజీవ్ పల్లెబాట క్రింద ఇంతవరకు 1039 హామీలను (83 శాతం) అమలుపర్చడం జరిగింది. ఇందుకోసం రు.1037.82 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. రాజీవ్ నగర బాటకు సంబంధించి ఇంతవరకు 425 హామీలను (57 శాతం ) అమలుపర్చడం జరిగింది. ఇందుకోసం రు. 1614.94 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఇ) రాజీవ్ పల్లెబాట కార్యక్రమం క్రింద ఇంకా 213 హామీలను అమలుచేయవలసి వుంది. వాటిని అమలుపర్చడానికి రు. 10,189.82 కోట్ల మొత్తం అవసరం కాగలదు. అమలుపర్చవలసియున్న ఈ 213 హామీలలో కొన్ని జిల్లాలలో పెద్దతరహా సాగునీటి మరియు విద్యుత్ ప్రాజెక్టులు కూడా కలిసి వున్నాయి. వీటిని అమలుపర్చడానికయ్యే ఖర్చు మొత్తం అంచనా వ్యయంలో అధిక భాగంగా వుంది.

రాజీవ్ నగర బాట కార్యక్రమం క్రింద ఇంకా 325 హామీలను అమలుపర్చవలసి వున్నది. వాటి అమలు కోసం రు.2393.58 కోట్ల మొత్తం అవసరమవుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి):అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన మంచి కార్యక్రమాల్లో రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట కూడా చేరి వున్నాయి. ఈ రెండు కార్యక్రమాల వల్ల పల్లెలలోను, నగరాలలోను ఎక్కడా లేని డెవలప్‌మెంట్ వచ్చింది. ఎక్కడా లేని పనులు జరిగాయి. ఏ గ్రామానికి వెళ్లినా

అక్కడి అవసరాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి రాగానే అక్కడికక్కడ ఎస్యూరెన్స్ యిచ్చి పనులు టేకప్ చేసి చేయించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలను యింకా, యింకా చేపట్టవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రాజీవ్ గృహ కల్ప స్కీమ్ వుంది. దీనికి సంబంధించి నేను ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా యిచ్చాను. రాజీవ్ గృహకల్ప స్కీమ్‌ను త్వరితగతిన చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చినా జిల్లా యంత్రాంగం కదలడం లేదు. ఆ యంత్రాంగాన్ని కదిలించి రాజీవ్ గృహాలను వెంటనే కట్టించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. నిరుపేద ప్రజల భూములకు పట్టాలు యిప్పిస్తామని చెప్పిన విధంగా వెంటనే యిప్పించవలసిందిగా కూడా కోరుతున్నాను. మెట్‌పల్లిలో రాజీవ్ గృహకల్ప స్కీమ్‌కు నగరబాట కార్యక్రమం సందర్భంగా ఫౌండేషన్ స్టోన్ వేశారు. తగిన యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి వెంటనే టేకప్ చేయించవలసిందిగా మనవి చేస్తున్నాను. థ్యాంక్ యు అధ్యక్షా .

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, ఎంతో ప్రతిష్టాత్మకమైన రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట కార్యక్రమాల వల్ల పల్లె పల్లెనా, అదేవిధంగా నగరాల్లో ఎన్నో మంచి పనులు జరిగినటువంటి పరిస్థితి ఈనాడు మనకు కనబడుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు రాజీవ్ నగరబాట సందర్భంగా నెల్లూరుకు వచ్చినప్పుడు రాజీవ్ గృహకల్ప కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. ఆపని ఈనాడు పూర్తయి బిల్డింగ్స్ పైకి వచ్చాక ప్రజలు ఎంతో ఆనందపడ్డారు. అదే విధంగా రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమం కూడా వివిధ దశల్లో వుంది. అదే విధంగా ' సిప్ ' ద్వారా వచ్చిన రు. 6 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నెల్లూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం ఆరోజు జీవో విడుదల చేశారు. సర్వే కూడా పూర్తయింది. ఆ పని ఎప్పుడు మొదలు పెడతారో చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం ): అధ్యక్షా, హైదరాబాదులో వుండి చేసే దానికంటే, రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట కార్యక్రమాల ద్వారా గ్రామ గ్రామానికి, నగరాలకు తిరిగి అక్కడికక్కడ సమస్యలను పరిష్కారం చేసే అవకాశం ప్రభుత్వానికి ఏర్పడింది. కోరుట్లలో 30 పడకల ఆసుపత్రి కావాలనే డిమాండ్ చాలా కాలంగా వున్నా, ఈ సందర్భంగా ఆ సమస్యను పరిష్కరించారు. నా నియోజకవర్గంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి నేను చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాను. వసంతరావు పేటలో నిజాం కాలం నాటి ప్రాజెక్ట్ వుంది. దానికి రు. 3 కోట్లు కావాలని నేను చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు పదిసార్లు పోయినాను. తొమ్మిది సంవత్సరాల పాటు తిరిగినా ఆ కార్యక్రమం జరగలేదు. ముఖ్యమంత్రిగారి పల్లెబాట ద్వారా ఇది పరిష్కారమైంది. 8, 10 గ్రామాలకు లాభం చేకూరే మంచి కార్యక్రమం తీసుకున్నారు. ఆ పల్లె వారి తరఫున , నియోజకవర్గం తరఫున నా ప్రత్యేక కృతజ్ఞతలు.

శీమతి కొండా సురేఖ (శాయంపేట): అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట మంచి కార్యక్రమం . దీనివల్ల గ్రామాల్లో సమస్యలు చాలావరకు పరిష్కరించబడినాయి. ఇంకా కొన్ని గ్రామాలలో శాంక్షన్ అయిన వర్క్స్ స్టార్ట్ కాని పరిస్థితులు వున్నాయి. మా కాన్‌స్టిట్యుయెన్సీలో ఒక బిల్డింగ్‌కు ఫౌండేషన్ వేశారు, కానీ యింకా ఫండ్స్ రిలీజ్ కాలేదు. ఒక బ్రిడ్జ్ కోసం ఫౌండేషన్ వేశారు, కాని ఫండ్స్ రిలీజ్ కాలేదు. అటువంటివి ఏవయినా వుంటే అధికారులతో చర్చించి ఫండ్స్ వెంటనే రిలీజ్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవ ఆనం వివేకానందరెడ్డి గారు ఒక మాట అడిగారు. నెల్లూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు సంబంధించి జీవో యిస్యూ చేశాక ల్యాండ్ యాక్వయిర్ చేశారు. టెక్నికల్‌గా హ్యాండ్

వోవర్ అవుతోంది. పనులు మొదలుపెట్టడం జరుగుతుంది. రాజీవ్ పల్లెబాట సందర్భంగా సోదరీమణి అడిగిన కార్యక్రమాలకు సంబంధించి, బ్రిడ్జెస్ మొదలయిన పెద్ద పెద్ద కార్యక్రమాల ప్రారంభోత్సవం జరుగుతోంది కాని వెంటనే ఈ సంవత్సరమే పూర్తి కావాలంటే కష్టం . స్పిల్ వోవర్ వర్క్ వుంటుంది. నేను ఒక మాట మనవిచేస్తున్నాను. రాజీవ్ పల్లెబాటను గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు 2004 సంవత్సరం జూన్‌లో చేవెళ్లలో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సెకండ్ రౌండ్ టఎనిమిది జిల్లాలు తిరిగారు. ఫస్ట్ రౌండ్ రాష్ట్రం మొత్తం, సెకండ్ రౌండ్ ఎనిమిది జిల్లాలు తిరిగారు. దీనిలో పరమార్థం ఒకటే. ప్రభుత్వం ప్రజలకు చేరువగా వెళ్లాలి. వారు యిక్కడకు వచ్చి రిప్రజెంటేషన్స్ యివ్వడం కాకుండా, గవర్నమెంటే అక్కడికి వెళ్లాలి. స్వయంగా ముఖ్యమంత్రిగారు వెడితే మొత్తం గవర్నమెంట్ వెళ్లినట్లు లెక్క. ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలు తెలుసుకోవాలి. ముఖ్యమంత్రికి పిటిషన్ యివ్వగానే వర్క్ సపరేట్‌గా శాంక్షన్ కాదు. రెగ్యులర్‌గా ఏయే డిపార్ట్‌మెంట్స్ ద్వారా వర్క్ శాంక్షన్ చేయించాలో వాటిని చేస్తూ, బట్, హవెవర్ 2006- 07 సంవత్సరంలో దీనికి ప్రత్యేక హెడ్ క్రింద రు. 90 కోట్లు ప్రొవైడ్ చేశాము. ఏ హెడ్ క్రిందకు రాని రిక్వెస్ట్స్ కొన్ని వుంటాయి. అటువంటి వాటిని దృష్టిలో వుంచుకొని ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 90 కోట్లు సపరేట్ హెడ్ క్రింద ప్రొవైడ్ చేశాము. ఆ సపరేట్ హెడ్ నుండి రాజీవ్ పల్లెబాట పనుల క్రింద యిప్పటివరకు, సెకండ్ క్వార్టర్ క్రింద ఖర్చు చేసింది సుమారు రు. 30 కోట్లు. థర్డ్ క్వార్టర్ బిల్స్ పే చేయవలసినవి వున్నాయి. యియర్లీ రెగ్యులర్ డిపార్ట్‌మెంట్స్ క్రింద ఎలకేషన్స్ వుంటాయి. వారికి దరఖాస్తులు వస్తే ఆ దరఖాస్తులను ప్రయారిటీ బేసిస్ మీద ఆ డిపార్ట్‌మెంట్‌కు పంపించి ఎగ్జిక్యూట్ చేయించండని ఉత్తర్వులు యివ్వడం ఒక భాగం .
ఉ.9.00

ఇంకా ఏవైనా అన్‌కవర్డ్ ఇష్యూస్ ఉంటే, వాటి కోసం డబ్బు పెట్టడం జరుగుతుంది. ఇవన్నీ ప్రాంప్ట్‌గా ఆర్డర్సు ఇచ్చి, ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. నేను ఇందాకనే మనవి చేసినట్లు, మేజర్ వర్క్సు ఉన్నాయి. ఉదాహరణకి, ఒక పవర్ ప్రాజెక్టు కావాలంటారు. ఒక భారీ నీటిపారుదల ప్రాజెక్టు కావాలని రిప్రజెంటేషను ఇస్తారు. అది కూడా కౌంట్ అవుతుంది. కాని ఇమీడియెట్‌గా శాంక్షను ఇవ్వడం సాధ్యం కాదు. వాటికి చాలా ఫార్మాలిటీస్ ఉంటాయి. ఈ రెండు ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్సు ముఖ్యమంత్రి గారు టేకప్ చేసిన వాటి విషయంలో అందరు సభ్యులూ అభినందిస్తున్నందుకు సంతోషంగా ఉంది. వారి చొరవను అభినందించినందుకు కృతజ్ఞతలు.

శ్రీ చిట్టూరి బాపినీడు (తణుకు) : అధ్యక్షా, ఇంత కాలం మీరు సహనంతో, ఓర్పుతో సభను నడిపినందుకు ప్రత్యేకంగా మిమ్ములను అభినందిస్తూ, ఎన్ని సమస్యలు వచ్చినప్పటికీ సావధానంగా, సహనంతో, ఓపికగా అధ్యక్షత వహించినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను.

రెండవది, రాజీవ్ పల్లెబాట, నగరబాటల సందర్భంలో మా తణుకు పట్టణం విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు ధన్యవాదాలు. మా తణుకు ప్రాంతంలో ఎకరం రూ.12 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ రేట్లున్నాయి. ఆ రేట్సును కూడా దృష్టిలో పెట్టుకుని, పట్టణానికి సంబంధించి మాకు ఇళ్లు సక్రమంగా వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాట, నగర బాటలని చక్కని కార్యక్రమాలను చేపడుతున్నారు. There is a growing demand from the people to

tour all the Constituencies. అని ఒక పెర్సెప్షన్ వచ్చింది. చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, అమలుకు నోచుకోకుండా అమలు కాని విషయాలు చాలా వారి దృష్టికి వస్తున్నాయి. నా దృష్టిలో అసెంబ్లీ కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ కన్నా కూడా ముఖ్యమంత్రి గారు అన్ని నియోజకవర్గాలలో పల్లెబాట, నగరబాటలో పర్యటించినపుడు ఆయన దృష్టికి ఎన్నో సమస్యలు వస్తున్నాయి. సివిల్ వర్క్స్, సిమెంట్ కాంక్రీట్ వర్క్స్ వంటివి ఆయన ద్వారా అయితేనే బాగుంటుందని, వారి పరిధిలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట 8 జిల్లాలలోనే జరిగిందని చెప్పడం జరిగింది. ఆ 8 జిల్లాలు ఏవో చెప్పాలని కోరుతున్నాను. రవీంద్రారెడ్డి గారు చెప్పినట్లు, 294 నియోజకవర్గాలలో ఎన్ని కవరప్ అయ్యాయి? రాజీవ్ పల్లె బాటలో ముఖ్యమంత్రి గారు పర్యటించవలసినవి ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి? మూడు సంవత్సరాలుగా ఇందిరమ్మ గ్రామాలని అట్లాగే పెట్టారు. వాటిని ఈ 294 నియోజకవర్గాలలో కవరప్ చేయాలని కోరుతున్నాను.

డా. బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు): గౌరవ ముఖ్యమంత్రి గారు రాజీవ్ నగరబాట సందర్భంగా క్రితం ఆగస్టు నెలలో వచ్చినపుడు రాజీవ్ గృహకల్పకు శంకుస్థాపన చేయడం జరిగింది. కాని కాంట్రాక్టరు వెనక్కు వెళ్లిపోవడం, తర్వాత డిపార్టుమెంటు టేకప్ చేసినప్పటికీ, వాటర్ వంటి ఇతర ఇబ్బందులు వచ్చాయి. బెనిఫిషరీస్ ఆందోళన పడుతున్న సందర్భంలో ఐడి హెచ్ఎంటికి మార్పు చేయాలని రిక్వెస్టు చేయడం జరిగింది. అలా మార్పు చేసి ఎవరైతే రాజీవ్ గృహకల్ప కొరకు ముందుకు వచ్చారో వారి ఆశలు నిలబడే విధంగా వాటిని తీర్చాలని కోరుతున్నాను.

మరొక విషయం ఏమిటంటే, హడ్కో, ఆర్ అండ్ బి లో వంతెనకు శంకుస్థాపన చేయడం జరిగింది. హడ్కో వెనక్కు వెళ్లిపోయింది. ఆ వంతెనను పూర్తి చేయాలని కోరుతున్నాను.

అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాములో పట్టాలు ఇచ్చి, సైట్లు చూపించకుండా ఉంటే, మన ప్రభుత్వం వచ్చేక సైట్లు చూపించి, హౌసింగ్ చేశాము. కలెక్టర్ సింఘాల్ గారు నగరబాట కొరకు తీసుకువెడితే, హౌసింగ్‌కు చాలా బాగుంటుందని చెప్పి, ఇండివిడ్యువల్ లెట్రిన్స్ శాంక్షను చేస్తామని చెప్పారు. గౌ.ముఖ్యమంత్రి గారిని 1000 లెట్రిన్స్ అడగటం జరిగింది. అవి ఇంకా కాలేదు.

ఆఖరుగా మరొక విషయం, గత 25 నుంచి 30 సంవత్సరాలుగా మా మండపేట పరిసరప్రాంతాలలో సాగునీటి సాగునీటి కాలవలోకి మునిసిపల్ మురికినీరు వెళ్లి 6,523 ఎకరాలలో పంట నష్టం జరిగితే, ఆ సమస్య నివారణకు 2 ఛానల్సు ఏర్పాటు చేసి, ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను ముఖ్యమంత్రి గారు పరిష్కారం చేశారని మనవి చేస్తున్నాను. అందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అలాగే మండపేట సెంటరులో సేద తీరడానికి రూ.1 కోటి 53 లక్షల ఖర్చుతో పార్కుకు శంకుస్థాపన చేశారు. దానికి కూడా సభ ద్వారా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పటి వరకూ అడిగిన వాటికి చెబుతాను. తర్వాత మిగతా మెంబర్సుకు అవకాశం ఇవ్వండి.

( గౌ.సభ్యులు శ్రీ పి. శశిధర రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : శశిధర రెడ్డి గారూ, 8 మంది సభ్యులు అడిగేరు. Let the Minister reply. I will give you later.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొట్టమొదట, మిత్రులు రవీందర్‌రెడ్డి గారు ఒక సలహా చెప్పారు. కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ తీసివేసి, దాని కంటే కూడా ముఖ్యమంత్రి గారు ప్రతి నియోజకవర్గాన్ని పర్యటిస్తే, ఆ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ఆలోచించమని అన్నారు. సభ్యుల అందరి సలహాతో చేయాల్సినదే కాని ఇది వెంటనే చేసే నిర్ణయం కాదు. వారు సలహా మాత్రమే చెప్పారు. సభ్యులకేం భయం అక్కర లేదు. గవర్నమెంటు ఆలోచిస్తుంది. కాని, తొందరపడి చేసేది కాదు. ఒక కార్యక్రమం చేస్తున్నాము. దాని ఇంప్లిమెంటేషను ఎట్లా ఎఫెక్టివ్‌గా చేయాలో ఆలోచిద్దాము. అంతేగాని, వారు సలహా చెప్పగానే కొట్టేశాం అనుకోకండి.

రెండవది, సోదరీమణి కుతూహలమ్మ గారు ఏఏ జిల్లాలని అడిగేరు. కృష్ణా, తూర్పు గోదావరి, కరీంనగర్, నిజామాబాదు, నెల్లూరు, ఆదిలాబాదు, పశ్చిమ గోదావరి, అనంతపూర్ జిల్లాలలో పర్యటించడం జరిగింది. మిగతా జిల్లాలలో కూడా పర్యటించాలనే ఆలోచనతో ఉన్నారు. అనేకమైన కార్యక్రమాలు మధ్యలో వస్తున్నందువల్ల ప్రయారిటీస్ ఫిక్సు చేసుకోవడంలో అవి వెనకబడ్డాయి. వీలైనంత వరకూ మిగిలిన జిల్లాలలో కూడా పర్యటించడానికి ప్రయత్నం చేస్తారు.

మండపేట నుంచి ఒక విషయం అడిగేరు. స్పెసిఫిక్ ఇష్యూస్‌కి నా వద్ద సమాచారం ఉండదు. డీటెయిల్సు లేవు. నా వద్ద ఎన్ని ప్రామిస్ చేశారో, ఎన్ని జరిగాయో, ఎంత ఖర్చు అయిందో, ఇంకా ఎన్ని పూర్తి చేయాలో ఉన్నాయి. జిల్లాల వారీగా ఎక్కడ జరిగాయో ఆ డీటెయిల్సు ఉన్నాయి. (కం)
ఉ. 9 . 10

ఏ జిల్లాలో రాజీవ్ పల్లెబాట క్రింద ఎన్ని వర్క్సు చేశాము, ఎన్ని స్కీములు చేశాము ? వాటిలో ఇంప్లిమెంట్ అయినవి ఎన్ని, పెండింగ్‌లో ఎంత ఉంది, ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నవి ఎన్ని అ వివరాలు ఉన్నాయి . రాజీవ్ నగర బాటలో కూడా ఉంది . వాటిలో కాన్స్టిట్యుయెన్సీ వారీ స్పెసిఫిక్‌గా ఉండదు . ఇప్పుడు డాక్టరుగారు చెప్పింది నోట్ చేసుకుని దానిని కూడా చూడమని చెబుతాను . కొమిరెడ్డి రాములుగారు రాజీవ్‌గాంధీ పల్లెబాట సందర్భంలో ముఖ్యమంత్రిగారు మెట్‌పల్లి రెవిన్యూ డివిజన్ సందర్భంగా ఒక మాట చెప్పారు అని అన్నారు . అది పెండింగ్ ఇష్యూ . దానిని జాగ్రత్తగా ఆలోచించి, కొన్ని డిమాండ్స్ ఉన్నాయి, కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్స్ ఏర్పాటుకు డిమాండ్స్ ఉన్నాయి . టోటల్ ఏడ్మినిస్ట్రేషన్ సెటప్ మార్చడానికి చాలా ఎక్సర్‌సైజ్ చేసి చేయాల్సిన అవసరం ఉంది . మీ నిర్ణయాలను గవర్నమెంట్ విత్ ఆల్ రెస్పెక్ట్స్ నోట్‌చేసుకోవడం జరుగుతుంది . రాజీవ్ నగరబాట కార్యక్రమం క్రింద రు . 40 క్రోర్స్ వజ్ ............... వారు అలాంటి హామీ ఇచ్చి వుంటే ఇంకా బ్యాలెన్స్ పీరియడ్ ఉంది కాబట్టి ,

అన్‌కవర్డ్ ఐటమ్స్ క్రింద రు 90 కోట్లు శాంక్షన్ చేశాము, గత 6 మాసాల నుండి రు . 30 కోట్లు ఖర్చయింది . బ్యాలెన్స్ ఎమౌంట్ ఉంది . కవర్ కానివి ఉంటే దాని క్రింద పెడతాము .

## న్యూఢిల్లీలోని ఎ.పి.భవన్‌కు చెందిన భూమిలో ఐదు నక్షత్రాల హోటల్ నిర్మాణం

ప్రశ్న నెం . 32(6396)

శ్రీ ఎస్ . ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ?

అ కొత్తఢిల్లీలోని ఎ . పి భవన్‌కు చెందిన స్థలంలో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మించే విషయాన్ని పరిశీలించవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాన్ని కోరిన విషయం వాస్తవమేనా ?

ఆ అయితే, ఆ ప్రాజెక్టు వివరాలు ఏమిటి ?

ఇ ప్రాజెక్టు ఎప్పటికి కార్యరూపం దాలుస్తుంది ?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాద రావు)**

అ. అవునండీ

ఆ. వివరాలను పరిశీలించి, మదింపు చేయడవుతున్నది .

ఇ. ప్రాజెక్టు ఎప్పటికి కార్యరూపం దాలుస్తుందనే విషయాన్ని కూడా పరిశీలించి మదింపు చేయడమవుతున్నది .

శ్రీ ఎస్ . ఉదయభాను ః అధ్యక్షా, ఢిల్లీలో ఎపి భవన్ స్థలంలో ఒక ఫైవ్‌స్టార్ హోటల్ కట్టాలని కేంద్ర టూరిజం శాఖవారు ఒక ప్రతిపాదన మన రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలిపారు . 2010 లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని దీనిని కట్టిస్తే చాలా ప్రయోజనకరంగా ఉంటుంది . ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది క్రీడాకారులు పాల్గొనే కామన్‌వెల్త్ క్రీడలు ఢిల్లీలో జరిగే సందర్భంలో కేంద్ర టూరిజం వారు ఇటువంటి హోటల్ ఎపి భవన్‌లో కట్టడానికి ఇచ్చిన సందర్భంలో భవిష్యత్తులో 2010 లో కామన్‌వెల్త్ క్రీడలు ముగిసిన తరువాత మన రాష్ట్రంనుండి ఢిల్లీ వెళ్లే అనేకమందికి, రాష్ట్ర అవసరాలు దృష్టిలో పెట్టుకుని హోటల్ నిర్మిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను . ఈ క్వశ్చన్ టూరిజం శాఖమంత్రిగారికి సంబంధించినది అనుకున్నాను, రెవిన్యూ మినిస్టరుగారికి వచ్చింది . అయినప్పటికీ, కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకున్నాను . ఢిల్లీలోని ఎపి భవన్‌లో సదుపాయాలు మెరుగుపరచడానికి టూరిజం శాఖవారు చర్యలు తీసుకోవాలి . ఎపిభవన్‌లో, మన ఆంధ్రప్రదేశ్‌లో దేశంలో ఏ రాష్ట్రంలోను జరుగని విధంగా జరుగుతున్న ప్రగతిని తెలిపేవిధంగా ఒక పెవెలియన్ ఏర్పాటుచేసి, ఢిల్లీ వెళ్లే సందర్శకులకు జరుగుతున్న అభివృద్ధిని తెలియజేసే విధంగా ఉంటే బాగుంటుంది . ఎపి భవన్‌లో సౌత్ ఇండియన్ రెస్టారెంట్‌కు వచ్చే జనం రద్దీ మరింకెక్కడా ఉండదు . ఆ రెస్టారెంట్‌కు చాలా మంచిపేరు ఉంది . దానిని కూడా దృష్టిలో పెట్టుకుని మన కల్చర్‌ను, రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేవిధంగా ఒక మ్యూజియంను

ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . ఇతర రాష్ట్రాల ముఖ్య కేంద్రాలలో కూడా మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ వంటి , దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలోను ప్రతి క్యాపిటల్‌లోను ఎపి భవన్‌లు ఏర్పాటుచేసి అందులో రూములు కట్టించితే మన రాష్ట్రం నుండి వెళ్లేవారికి ఉండడానికి సదుపాయంగా ఉంటుందనే ఆలోచన వుంది . కేంద్ర టూరిజం వారు ఇటువంటి సందర్భాలకు అన్నిరకాలుగా ప్రోత్సాహం ఇస్తున్నారు కాబట్టి ప్రతి రాష్ట్రంలోను ఎపి భవన్ ఏర్పాటుచేసి మన రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతికి అద్దంపట్టే విధంగా ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తే బాగుంటుంది . ఇందిరమ్మ గ్రామాలలో జరిగే అభివృద్ధి, 18 లక్షల ఇండ్లు కట్టించే కార్యక్రమం, జాతీయ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రంలో జరుగుతున్నవాటికి అక్కడ తెలిపేవిధంగా ఉంటే, ఇతర రాష్ట్రాల వారు దీనిని ఆదర్శంగా తీసుకునే విధంగా చేస్తే బాగుంటుంది . టూరిజం శాఖద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఎపి భవన్ , ఢిల్లీకి ఉన్న 7 ఎకరాలలో అన్ని వసతులతో, హంగులతో ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటుచేసి, 2010 లో కామన్‌వెల్త్ క్రీడలు ఐపోయిన తరువాత ఆ ఫైవ్ స్టార్ హోటల్‌లో మిడిల్ క్లాసువారు కూడా ఉండేవిధంగా వేరే పార్ట్ ఏర్పాటుచేసి, వసతులు పెంపొందించాలని కోరుకుంటూ, ఈ ఫైవ్‌స్టార్ హోటల్ ఎప్పటివరకు పూర్తిచేస్తారు ? ఎంత సమయం పడుతుంది తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఢిల్లీలో 20 ఎకరాల చిల్లర భూమి మన ఆధీనంలో ఉంది . ఎపి భవన్ రెసిడెంట్ కమీషన్ నుండి ఒక ప్రతిపాదన ల్యాస్ట్‌టైం వచ్చింది . 2010 లో జరుగుతున్న కామన్‌వెల్త్ గేమ్స్ దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజల, అధికారుల, ప్రజా ప్రతినిధుల అవసరాలు దృష్టిలో పెట్టుకుని అక్కడ జరిపే నిర్మాణాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ప్రతిపాదన వస్తే ప్రభుత్వం దానిని పరిశీలించేదానికి ఎంపవర్ కమిటీ ఏర్పాటుచేశారు . దాంట్లో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన రెసిడెంట్ కమీషనర్, ఎపి భవన్, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఐ అండ్ ఐ డిపార్ట్‌మెంట్, ప్రిన్సిపల్ సెక్రటరీ, జిఏడి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ఇ, ఫైనాన్స్, సెక్రటరీ ఆర్ అండ్ బి, మేనేజింగ్ డైరెక్టర్ ఇన్‌క్యాప్ , ఇంజనీర్ ఇన్ చీఫ్ , ఆర్ అండ్ బి, స్టేట్ ఆర్కిటెక్ట్, ఆర్ అండ్ బి, లతో ఈ కమిటీ ఏర్పాటుచేశారు . సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను . ఇటువంటి నిర్మాణం సమగ్రంగా ఉండాలనేది ప్రభుత్వం ఆలోచన . మన రాష్ట్ర సంస్కృతి, భవిష్యత్‌లో జరిగే అభివృద్ధిని ఇతరదేశాల ప్రజలకు చూపించేవిధంగా నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో ఎక్స్‌పర్ట్స్ టెక్నికల్ ఎడ్వయిజరీ కమిటీని అపాయింట్ చేశాము . ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ ఐ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్‌గా , మేనేజింగ్ డైరెక్టర్, ఇన్‌క్యాప్ వైస్ ఛైర్మన్‌గా , చీఫ్ జనరల్ మేనేజర్, ఇన్‌క్యాప్‌ను ఈ భవన నిర్మాణంలో అవసరమైన అనుమతి అందించడంలో సూచనలు ఇవ్వాలని చాలామంది ఎక్స్‌పర్ట్స్‌ను సభ్యులుగా తీసుకున్నాము, ప్రొ . జివి రావు, ఐ ఐ టి, న్యూ ఢిల్లీ, ఎన్ఎండిసి మెంబర్, న్యూ ఢిల్లీ, రిప్రజెంటేటివ్ , ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రిప్రజెంటేటివ్ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఎస్ .సి గుప్తా, ఎడిషనల్ కమీషనర్ అండ్ ఎడ్వయిజర్, అర్బన్ డెవలప్‌మెంట్, న్యూ ఢిల్లీ, ఇట్లా చాలా జాగ్రత్తలు తీసుకుని కమిటీ కానిస్టిట్యూట్ చేశాము . పెద్ద ఎత్తున చేపడుతున్న నిర్మాణానికి కావలసిన జాగ్రత్తలు తీసుకుని, సభ్యులు ఇచ్చిన సూచనలు కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని అన్నీ కాంప్రహెన్సివ్‌గా చేయాలని నిర్ణయించాము . వారు చెప్పిన సూచనలు దీనిని ఫైనలైజ్ చేసేప్పుడు అందులో ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకుంటాము .

ఉ.9.20

శ్రీ బి.వేదవ్యాస్ (మల్లేశ్వరం) : సర్, ఈ ఫైవ్ స్టార్ హోటల్‌ను కట్టే ప్రపోజల్, ఇప్పుడు ఎ.పి.భవన్‌కు వున్న ల్యాండ్‌లో కట్టాలనా లేక హైదరాబాద్ హౌజ్‌కు ఆల్టర్‌నేట్‌గా ఇచ్చిన ల్యాండ్‌లో కట్టాలనా ? ఇప్పుడున్న గోదావరి బ్లాక్‌ను డిమాలిష్ చేయబోతున్నారని వింటున్నాము. అది ఎంతవరకూ వాస్తవం ? అట్లాగే ఫైవ్ స్టార్ హోటల్‌ను టూరిజమ్ కార్పొరేషన్ ద్వారా కడతారా లేక ప్రైవేటు వ్యక్తులకు అప్పగించబోతున్నారా ? ఎందుకంటే సెంట్రల్ గవర్నమెంట్ ఆ ల్యాండ్‌ను మన రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది కాబట్టి ఆ హోటల్ నిర్మాణాన్ని ప్రైవేటు వారికి ఇవ్వబోతున్నారా లేక టూరిమ్ శాఖ ద్వారా కడుతున్నారా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 2010లో జరుగబోతున్న కామన్‌వెల్త్ గేమ్స్‌ను ఢిల్లీలో నిర్వహించాలని ఈ డెసిషన్‌ను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవసరాలకు సరిపడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఒక ప్రిస్టేజియస్ ఎవెంట్‌గా దానిని గుర్తించి మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దానికి బదులుగా మన రెసిడెంట్ కమీషనర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రపోజల్‌ను పంపించడం జరిగింది. టోటల్ ఎక్స్‌టెంట్ ఎ.పి.భవన్ ఏరియా సుమారు 8.87 ఎకరాలలోనూ, నర్సింగ్ హాస్టల్ 3.78 ఎకరాలలోనూ, పటోడీ హౌజ్ 7.56 ఎకరాలలోనూ వున్నాయి. మొత్తం 20.21 ఎకరాల విస్తీర్ణం గల భూమి మన అజమాయిషీలో వుంది. ఈ ప్రపోజ్డ్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ వారు ఒక ' ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ – రిక్వస్ట్ ఫర్ ప్రీ క్వాలిఫికేషన్ ' అనే పేరుతో అడిగారు.

ఆ డిటెయిల్స్ అన్నీ గవర్నమెంట్‌కు సబ్మిట్ చేయవలసి వుంది. ఇది ఇంకా పరిశీలన దశలో వుంది. ఇక, ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం 8 ఎకరాలలో జరుగుతుంది, ఆ వివరాలు వచ్చిన తరువాత చెబుతాను. ఇక ఫైవ్ స్టార్ హోటల్‌ను, ప్రైవేటు మరియు పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ లలో ఏర్పాటు చేసే వుద్దేశ్యం వుంది. అది ఇంకా ఎగ్జామినేషన్ స్టేజ్‌లోనే వుంది, ఫైనల్‌గా చెప్పడానికి మన దగ్గర ఫర్దర్‌గా సమాచారం లేదు. ఈ ప్రాజక్ట్‌కు ఫైనాలిటీ వచ్చిన తరువాత మరొకసారి డిస్కస్ చేద్దాము.

## భూ సంస్కరణల అమలు

ప్రశ్న నెం.33(6412)

సర్వశ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి), జి.దేముడు (చింతపల్లి), పి.వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలి (విజయవాడ –పశ్చిమ), ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) 1982, సుప్రీం కోర్టు తీర్పును పురస్కరించుకుని భూసంస్కరణల చట్టానికి సవరణలు చేసి, భూ సంస్కరణలను అమలు చేయడానికి ప్రభుత్వం చేపట్టే చర్యలు ఏమిటి ?

ఆ) రాష్ట్రంలో భూ సంస్కరణల చట్టం క్రింద ప్రభుత్వం మిగులు భూమిగా గుర్తించిన భూమి విస్తీర్ణం ఎంత ( లక్షల ఎకరాలు )

ఇ ) అయితే ఈ భూమిలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విస్తీర్ణం ఎంత, ఇంకా స్వాధీనం చేసుకోవలసి వున్న మిగులు భూమి విస్తీర్ణం ఎంత, ఆ వివరాలుం ఏమిటి ?

ఈ ) ఈ మిగులు భూమిని ప్రభుత్వం పంపిణీ చేయడానికి ఎంత కాలం పడుతుంది ?

రెవిన్యూ శాఖా మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):

అ) 1982, సుప్రీం కోర్టు తీర్పు నేపధ్యంలోని ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆ) ఇప్పటివరకు 8,43,182 ఎకరాల 82 సెంట్ల విస్తీర్ణాన్ని గుర్తించడమైనది.

ఇ) 1. స్వాధీనం చేసుకున్న భూమి విస్తీర్ణం 6,51,822.99 ఎకరాలు

2. పంపిణీ చేసిన విస్తీర్ణం 5,85,415.15 ఎకరాలు

3. ఇంకా స్వాధీనం చేసుకోవలసి వున్న విస్తీర్ణం 1,91,379.83 ఎకరాలు

ఈ ) ఇది ఒక నిరంతర ప్రక్రియ, ఎటువంటి కాల పరిమితినీ నిర్దిష్టపరచలేదు.

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, నిన్నా, ఈ రోజూ మన సభలో జరిగిన అలజడి, ఈ ప్రశ్నకు సంబంధం వున్న కామన్ సబ్జక్ట్ ' భూ సమస్య '. భూ పంపిణీ గురించి భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది. అయితే ఈ చట్టం వచ్చిన తరువాత, కొంత భూమిని సీలింగ్‌లో తీసుకుని, పేదలకు పంచిన మాట వాస్తవమే. అయితే ఇంకా తీసుకోవలసిన అవసరం వున్నది. కాదని కొంత మంది భూస్వాములకు సంబంధించిన భూములు సీలింగ్‌లో పోయి, వాటిని పేదలకు పంచినప్పటికీ, నేటి వరకూ ఆ భూములలోకి పేదలను వారు వెళ్లనివ్వడం లేదు. పేదలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కూడా భూస్వాముల పక్షాన్నే మాట్లాడుతోంది.

ఒక చిన్న ఉదాహరణ ఏమిటంటే, శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కంబిరిగామ్ గ్రామంలో కౌలు చేసుకుంటున్న రైతులకు ఆ భూములకు సంబంధించిన పట్టాలను ఇవ్వాలని 1975-76 సంవత్సరం నుంచీ పోరాటం జరుగుతోంది. ఆ భూములకు సంబంధించి ఒక సివిల్ కేసు వుంటే, పరశురామ్ చౌదరి గారు భారీ ఎత్తున పోలీసులను మొహరింపజేసి పేద రైతులను, పోరాటం చేస్తున్న వారిని అరెస్టు చేయించారు. మరి పేదలకు భూములను పంచాలని ప్రభుత్వమే చెప్పింది. అటువంటి ప్రభుత్వం పోలీసులను పెట్టి భూస్వాముల పక్షం వహించి, భూమి కావాలని అడిగిన పేద రైతులను అరెస్టు చేయడం ఎంత వరకూ న్యాయమో ప్రభుత్వమే ఆలోచించాలి.

ఇటువంటి సమస్యలు మన రాష్ట్రం మొత్తం మీద అనేకం వున్నాయి కాబట్టి ఎవరెవరి దగ్గర ఎంతెంత భూములు వున్నాయనే సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలి. ఎందుకంటే భూములు తీసుకుంటామంటే దళితులను, గిరిజనులను భూస్వాములు కొడుతున్నారు కాబట్టి ప్రభుత్వమే పేదల వైపున వుండి, ఆ భూములను ఒక నిర్దిష్ట కాల పరిమితిలోగా ప్రభుత్వానికి హాండోవర్ చేసేస్తే మీమీద కేసులు పెట్టము అని ప్రభుత్వం తరపున ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా మిగులు భూములను పేదలకు అప్పజెబుతారా ? అట్లాగే భూ పోరాటానికి సంబంధించి, పోరాటం చేసిన రైతు నాయకుల మీద, కమ్యూనిస్టు నాయకుల మీద కేసులు పెట్టారు. మరి ఆ కేసులను ఎత్తివేయాలని కూడా కోరుతున్నాను. అదే విధంగా భూములకు చాలా మందికి పట్టాలు ఇచ్చారు. ఎంత మందికి పట్టాలు ఇచ్చారు, అందులో ఎంత మందికి వాస్తవంగా భూమిని అప్పగించారు ? పట్టాలు ఇవ్వని వారికి పట్టాలు ఇప్పించి, భూమిని స్వాధీనం చేస్తారా అనే వివరాలు తెలియజేయాల్సిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ అంశం చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. దాదాపు 34 సంవత్సరాల క్రితం ఈ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ వచ్చింది. సుమారుగా 14 లక్షల ఎకరాల మిగులు భూమి వుంటుందని ఒక అంచనాకు రావడం జరిగింది. ప్రభుత్వం మాత్రం 8,43,182 ఎకరాలను మాత్రమే గుర్తించడం జరిగిందని అంటున్నారు. బినామీ పేర్లతో అనేక ఎకరాల భూమి అనేక మంది పెద్ద మనుషుల చేతులలో వుంది. మా రిక్వస్ట్ ఏమిటంటే, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పరిశీలన చేస్తే, 14 లక్షల ఎకరాలకు పైగా భూమి వుంటుందని ఒక అంచనా.

పెద్దలు, గౌరవనీయులు సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రభుత్వం 8,43,182 ఎకరాలను గుర్తిస్తే, అందులో 6,51,822 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఇంకా సుమారుగా 1.91 లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవలసిన అవసరం వుంది. అదీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే. మా లెక్కల ప్రకారం ఇంకా ఎక్కువగా వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు, కడప జిల్లాలో వారి సొంత భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేయడాన్ని మా పార్టీ హర్షిస్తోంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

చట్టాలలో వున్న లోపాలను ఆసరాగా చేసుకుని, గౌరవనీయులైన మంత్రివర్యులు, మాజీ మంత్రివర్యులు, అనేక మంది శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులు చట్టాన్ని అతిక్రమించి కొన్ని వేల ఎకరాల భూమిని తమ స్వాధీనంలో వుంచుకున్నట్లుగా వుంది. దీని మీద కాల పరిమితి లేదని అంటున్నారు. చట్టం వచ్చి ఇప్పటికి 34 సంవత్సరాలైంది. ఇది ఒక నిరంతర ప్రక్రియ కాబట్టి ఒక కాల పరిమితి లేకుండా భూములను స్వాధీనం చేసుకు పేద రైతాంగానికి పంపిణీ చేస్తుందని మంత్రి గారు చెబుతున్నారు. కాని అట్లా కాకుండా ఒక కాల పరిమితిని ప్రకటించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని తమరి ద్వారా రెవిన్యూ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.9.30

శ్రీ ధర్మాన ప్రసాదరావు: చాలా విస్తృతమైన జవాబును సభ్యులు కోరారు. గౌరవ సభ్యులందరూ గడచిన రెండున్నర సంవత్సరాల నుండి చూస్తున్నారు. అంతకు ముందు పది సంవత్సరాలుగా చూసినట్లయితే అప్పుడున్న ప్రభుత్వం పేదలకు భూములు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టలేదు. ఆ చట్టాలను ఎన్‌ఫోర్స్ చేసే దిశలో పని చేయ లేదు. గడచిన రెండున్నర సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం బీదలకు సంబంధించి భూమి వ్యవహారాల్లో పంపిణీ చేసే విషయంలో పెద్ద ఎత్తున దీనిని టేకప్ చేయడం జరిగింది. గడచిన రెండున్నర సంవత్సరాలుగా షుమారు 4 లక్షల ఎకరాల భూమిని మూడు దఫాలుగా పంపిణీ చేసిన విషయం అందరికి విదితమే. ఉన్న 9/77 యాక్ట్ పెద్ద ఎత్తున ఎన్‌ఫోర్స్ చేసి ఈ రోజు ధనవంతుల నుండి భూమిని సేకరించి బీదలకు భూమిని తీసుకుని ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఈ నేపధ్యంలోనే ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిన విషయం నిన్ననే మనం చూశాము. దానిని ఆదర్శంగా తీసుకోవలసినదిపోయి రాజకీయాలు చేసే తపన చేస్తున్నారు. ప్రజలు బయట నవ్వుతున్నారు. నిజాయితీగా వ్యవహరించిన ఒక ముఖ్యమంత్రి తాలుకు విధానాన్ని తప్పు పట్టడానికి ప్రయత్నం చేస్తూ పెద్దల కొమ్ముకాసే ప్రయత్నం చాలా సిగ్గుచేటయిన విషయం. ఈ కందిరిగాం వివాదంలా రాష్ట్రంలో ఇటువంటి సంస్థలు అనేకం ఉన్నాయి. ఈ ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ క్రింద కందిరిగాం విషయంలో ప్రభుత్వం క్లియర్‌గా స్టాండ్ తీసుకుంటుంది. బీదల పక్షంలో జడ్జిమెంట్ వచ్చింది. ఆర్.డి.ఓ, దీనిని అమలుచేసే స్థితిలో హైకోర్ట్ నుండి ఒక ఆర్డర్ తెచ్చుకోవడం

జరిగింది. దానిని ప్రభుత్వం అన్ని విధాలా వెకేట్ చేయించి బీదల పక్షంలో నిలబడి భూమి పంపిణీ చేసే కార్యక్రమం చేస్తుంది. 1.28 లక్షల ఎకరాల భూమి ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వానికి ఇంకా పంపిణీ చేయవలసినది ఉంది. వివిధ కోర్టులలో ఆర్.డి.ఓ., స్థాయిలో , హైకోర్ట్, సుప్రీం కోర్ట్ స్థాయిల్లో వివిధ దశలలో సదరు కేసులున్నాయి. ఈ కేసులు పరిష్కారం కావడానికిగాను ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తోంది. 1952 తరువాత ఏర్పడిన ప్రభుత్వాలు చూసినట్లయితే, బీదల పక్షాన భూమికి సంబంధించిన చట్టం తెచ్చినది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగింది. అటువంటి ఒక చట్టం ఈ దేశంలోకానీ, రాష్ట్రంలోకాని ఇతర పార్టీ ప్రభుత్వాలు ఏర్పడినా కూడా బీదలను రక్షించే చట్టాలను తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ ప్రయత్నం చేసింది. ఈ చట్టాలను తెచ్చింది. ఈ చట్టాలను రక్షించే బాధ్యత మాది, ఈ లక్ష్యం మాది. ఈ ఐడియాలజీ మాది. దీనికి కట్టుబడి ఉన్నాము. చేసి తీరుతాం. చిన్న చిన్న అవాంతరాలు ఉన్నాయి. కోర్టులు ఉన్నాయి. కోర్ట్ కేసుల వల్ల పెద్దలు ప్రయోజనం పొందే అవకాశం ఉంది. వాటిని త్వరగా పరిష్కారం చేసే ప్రయత్నం ఉంది. వారు చెప్పినట్లుగా ఇతర అంశాల్లో ఏ ఏ ప్రాంతాల్లో భూమి ఉన్నా అది మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. కొన్ని సంఘటనల గురించి చెప్పారు. సంబంధిత అధికారులను ఆదేశించి బీదల పక్షంలో నిలబడే విధంగా ముందుకు పోతామని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.ఎం. రామకృష్ణ: ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ని కొంత మంది ఆసరాగా తీసుకొని సదరు రికార్డ్స్‌ని జిల్లా, కలెక్టర్, రెవెన్యూ అధికారుల వద్ద లేకుండా చేస్తున్నారు. మా చింతలపూడి నియోజకవర్గంలో మెట్ట భూమి కల్టివేషన్‌కి పనికి రాదని ల్యాండ్ సీలింగ్‌లో చూపించలేదు. ఈ రోజు అక్కడ ఎకరం రు.1.50 లక్షలు చేసి అమ్మకాలు జరపబోతున్నారు. అక్కడ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ వర్తిస్తుందా, లేదా? కల్టివేషన్‌కి పనికి రాని భూమిఅని సదరు సర్వే నెంబరు 125 ఎకరాలను ప్రక్కన పెట్టారు. ఈ రోజు ఆ భూస్వాములు అమ్మకాలు చేస్తున్నారు. దానిని ఏ విధంగా పరిగణనలోకి తీసుకుంటారో మంత్రిగారు సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Speaker Sir, I would like to ask the Hon'ble Minister through you about distribution of land. In the first phase, second phase and third phase, lakhs of acres were distributed. I have written letters to the District Collector, Revenue Department and the Hon'ble Minister for Revenue. I have got a reply. If I have to go into details, it will take a long time. Very briefly I would like to say now. In the first phase of distribution of land, not even one per cent of share was given to the Minorities. When I have raised this issue, the Hon'ble Minister gave an assurance that 10 per cent or 20 per cent as the case may be would be given to the Minorities in the second phase. In spite of the same, in the second phase also it was only 0.014 per cent. In many districts it was zero per cent. Even in the third phase in spite of the repeated requests the share of minorities is not even one per cent. It is a fact which cannot be denied.

When Inam Abolition Act, Agriculture Land Ceiling Act and Urban Land Ceiling Act have come into force, it was the land of the Muslims that was taken away and the Muslims gave generously away lakhs of acres of land. In spite of giving away by the Muslims, what is the share that the Muslims have been distributed.

I have raised another question also. There was a confusion in the Urban Land Ceiling Act. I would like to know from the Hon'ble Minister. Whether he is seriously thinking or has decided about lifting the Urban Land Ceiling Act or giving stay. If he is going to give stay, has it served the real purpose of the ULC Act. How much of land

could have been recovered? What was the amount recovered? How many people have been benefited?

Now, Hyderabad city has a Housing problem. All the lands are in dispute. Pattas are given in my Constituency, but the land was not identified. Whether the Government is seriously thinking? Just because of confusion, the Government says that the land belongs to Government and its inam lands. I would like to know from the Hon'ble Minister. Article 5 of 1975 Inam Abolition Act says that any land which has been declared as inam land should immediately be transferred on the Organisation's name. This provision has not been implemented.

You will be surprised if I point out. 1660 acres land of Darga Hussaini Sagari Rahamtulla Ali has been declared as Government land. The Minority Committee had called for the Collector. The Collector admitted that this land belongs to Wakf. Will the Government return this land? Indian School of Business is situated on Wakf land. Revenue Department claims that it is the Government land. We have a proof that this is a Wakf land. It is 250 acres of land. 5,000 acres of land belonging to Pahadi Sharif Darga is given to A.P. Industrial Infrastructure Development Corporation. Lidcap is also situated on Wakf land. I have got all the details. I would like the Revenue Minister to call for a Meeting of Revenue Department and Wakf Department to sort out the issues.

As already stated, in the first phase the number of beneficiaries belonging to Minorities are only 1568 and in the second phase 1053 and the total comes to around one per cent. I request the Hon'ble Minister to take initiative and extend the benefit to the Minorities.

శ్రీ పల్లా వెంకటరెడ్డిః రెవెన్యూ శాఖామాత్యులు చెప్పారు. 1972లో కీ.శే.పి.వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చట్టం తీసుకువచ్చింది. ఆ ముఖ్యమంత్రి దిగాలని అనేక మంది పెద్దలు కృషి చేసి సఫలికృతులయ్యారు. అప్పటి నుండి ఈ యాక్ట్ సమగ్రంగా ఇంప్లిమెంట్ జరగడంలేదనేదే మా ఆవేదన. గౌ.న మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే కోర్ట్‌లో ఈకేసులు 25 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉండడం న్యాయామాఅనేది ఆలోచించాలి. కాబట్టి అధికారులు కొంత ఒత్తిడి తీసుకువచ్చి కోర్ట్‌లోని కేసులను పరిష్కరించాలని ఆ లక్ష్యంతో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 4 లక్షల ఎకరాలు పంపిణీ చేశామన్నారు. కానీ ఇంకా కబ్జాలో ఉన్న భూమిని ఎప్పటికి తీసుకువస్తారు. భూముల కేసులు త్వరగా పరిష్కరించి సదరు భూములను పంపిణీ చేస్తే ప్రభుత్వం ప్రతిష్ట పెరుగుతుంది, మా పోరాటానికి ఫలితం వస్తుంది. కాబట్టి వెంటనే ఈ కోర్ట్‌లలో ఉన్న పెండింగ్ కేసులను పరిష్కారం చేసి సదరు భూములను పంపిణీ చేయాలి. బినామీ పేర్లతో ఉన్న భూమినంతా కూడా సేకరించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.40

ఈ భూసంస్కరణల ద్వారా భూమి లేని పేద వారికి భూమి పంపిణీ చేయబడాలి. పోయిన ప్రభుత్వంలో ఒక్క గుంట భూమి కూడా పంపిణీ కాబడలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, మూడు ధపాలుగా భూ పంపిణి చేస్తున్నది. ఈ భూమికి సంబంధించిన కేసులు సుప్రీం కోర్టు, హై కోర్టుల్లో పెండిగ్ ఉన్నాయి. దీనికి కారణం, ప్రభుత్వానికి సంబంధించిన గవర్నమెంట్ ప్లీడర్స్, ఎ.జి.పి.లు సక్రమంగా పనిచేయకపోవడం వల్లే అని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో మంత్రి గారు శ్రద్ధ వహించి, కోర్టులో పెండింగ్ ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు :- ల్యాండ్ సీలింగ్‌కి సంబంధించి 1953వ సంవత్సరంలో ఒక యాక్టు తెలంగాణాలో వచ్చింది. ల్యాండ్‌ని కౌలుదారు చట్టం క్రింద రైతులకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం యజమానుల నుండి హ్యాండోవర్ చేసుకొన్న భూమి అది వేరే వారి చేతుల్లోకి పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి ఇచ్చిన ఈ అసైన్‌మెంట్ ల్యాండ్ 90 శాతం వారి చేతుల్లోకి వెళ్లిపోయి, మంది చేతుల్లోకి వెళ్లిపోయింది. ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒక నిర్ణయం తీసుకొని, వారికి తెలియక కొన్ని భూములు ఏవైతే వారి దగ్గర ఉన్నాయో వాటిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. ముఖ్యమంత్రి గార్ని ఆదర్శంగా తీసుకొని, ఇక్కడ సభలో ఉన్న శాసనసభ్యులు, సభలో లేని శాసనసభ్యులు అందరం కూడా, వారి వారి దగ్గర ఉన్న ఈ భూములను స్వచ్ఛందంగా ఈ రోజు ప్రభుత్వానికి హ్యాండోవర్ చేస్తే మంచిది. నా దగ్గర కూడా కొంత అసైన్ ల్యాండు ఉంది. ముఖ్యమంత్రి గార్ని ఆదర్శంగా తీసుకొని, నేను కూడా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి హ్యాండోవర్ చేస్తున్నానని చెపుతున్నాను. ఈ కార్యక్రమంపై చర్చ జరిపితే తెలుగుదేశం వారి అసలు రంగు బయట పడుతుందని, చర్చకు రాకుండా చేస్తున్నారు. అది న్యాయం కాదు. నేను స్వచ్ఛందంగా నా దగ్గర ఉన్న కొద్దో గొప్పో భూమిని హ్యాండోవర్ చేస్తాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్ష, గంటా మురళి గారు మాట్లాడుతూ, ల్యాండ్ సీలింగ్ ప్రకారం సరెండర్ చేసినా, not fit for cultivation అని భూస్వాములు భూములను ఉంచుకొన్నారని చెప్పారు. దీని విషయంలో స్పెసిఫిక్ విలేజ్, సర్వే నెంబర్లను మా ప్రభుత్వ దృష్టికి తెస్తే, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తాను. ఆ భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేకపోయినా, ప్రభుత్వ ఆధీనంలో ఉండాలే కానీ, భూ స్వాముల ఆధీనంలో ఉండడానికి వీల్లేదు. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది దాన్ని రెక్టిఫై చేయడం జరుగుతుంది. అక్బర్ ఉద్దీన్ ఓవైసి గారు ఎస్టేట్ అబాలిషన్ యాక్టులో వచ్చిన ఎక్స్‌టెంట్ అంతా వేరే పర్పస్‌కి ఉపయోగిస్తున్నారని చెప్పారు. దీనికి సపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం చెపుతాను. ఈ మూడవ ఫేజ్‌లో పంపిణి చేసిన ల్యాండ్, ల్యాండ్ సీలింగ్ విషయంలో స్పెసిఫిక్‌గా కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చాము. ఎక్సెస్ ల్యాండ్ వచ్చినప్పుడు, ప్రభుత్వ భూమి పంపిణి చేసిన సందర్భంలో ఏ ఏ వర్గాలకు ఇవ్వాలని అన్న విషయంలో, ప్రభుత్వం నేరుగా భూ పంపిణీ చేసే కార్యక్రమం చేయదు. శాసనసభ నియోజక వర్గాల స్థాయిలో, ఆ సంబంధిత శాసనస సభ్యుల అధ్యక్షతన, అన్ని పార్టీల వారితో కలిపి ఒక కమిటి ఉంటుంది. ఆ కమిటి లబ్దిదారులను ఎంపిక చేసి వారికి ఇస్తుంది. మైనారిటీలకు కొంత భూమి ఇందులో ఇవ్వాలనడంలో నాకు అభ్యంతరం లేదు. కానీ క్రింది స్థాయిలో పంపిణీ చేసినటువంటి శాసనసభ స్థాయి కమిటి, అది అబ్జర్వ్ చేయాలని కోరడం జరిగింది. అయినప్పటికి ఇది తక్కువ పర్సంటేజీ వచ్చిందని అంగీకరిస్తున్నాను. మైనారిటీలు రూరల్ ఏరియాల్లో ఎక్కువగా లేరు. 55 సంవత్సరాల అనతరం, మన రాష్ట్రంలో అనేక పర్యాయాలు భూ పంపిణి చేసిన తరువాత అక్కడ అక్కడ వచ్చిన భూమి, చివరల్లో ఏ ప్రాంతాల్లోనో వచ్చిన భూమి ఉంది. కొన్ని సందర్భాలో ఆ పర్టిక్యులర్ రెవెన్యూ విలేజీలో మైనారిటీలు దొరకడం లేదు. అందువల్ల ఆ పర్సంటేజీ తక్కువ ఉండడానికి ఒక కారణమైంది. ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. నాలుగవసారి భూ పంపిణి చేసినప్పుడు, ఈ చర్యలు తీసుకోడానికి నేను ఇక్కడ నుండే కొన్ని డైరెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- వారిని పూర్తి చేయనీయండి.

(శ్రీ పి. శశిధర్ రెడ్డి, కొమిరెడ్డి రాములు, అక్బరుద్దీన ఓవైసీ లు అభ్యంతరాలు తెలిపారు.)

మిస్టర్ స్పీకర్ :- శశిధర్ రెడ్డిగారు మీరేమి చెపుతున్నారో అర్థం కావడం లేదు. నేను చెప్పేది వినండి. మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత మాట్లాడండి.

(Even then S/Sri K. Ramulu, Akbaruddin Owaisi and P. Shasidhar Reddy were on legs protesting vehemently)

MR. SPEAKER: Ramulu garu - will you please listen to me. What is this frenzy? Let the Hon'ble Minister complete first. Shashidhar Reddy garu - it is not proper. Please sit down. What is this? Somebody needs to advise you. After the reply is completed by the Hon'ble Minister, if you want to add something you will be given an opportunity. What did he say? He says that at the Constituency level there are Committees. He has pointed out that there is a Committee which is constituted headed by the local MLA. They are empowered to distribute land in consultation with the all Party Members. That is what he is trying to tell you. He has also pointed out that in certain areas there might be probability of Minorities not being there. All the sympathies he has expressed about the Minorities. Let him complete.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, భూ పంపిణీ చేసే కార్యక్రమం ఏ వ్యక్తులకు ఇవ్వాలన్న విషయాన్ని ప్రభుత్వం హైదరాబాద్ స్థాయిలో నిర్ణయం చేయదు. గత మూడు సందర్భాల్లో మీరు కూడా పంపిణీ చేశారు. వారు ఏ లబ్దిదారులను ఎంపిక చేస్తే వార్నే ప్రభుత్వం ఆమోదిస్తుంది. సభ్యులు చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్లు ప్రకటించింది. ప్రభుత్వం మార్గదర్శకాలు మాత్రమే ఇస్తుంది. సంబంధిత నియోజకవర్గాల శాసనసభ్యులు కమిటి అధ్యక్షులుగా ఉంటారు. అన్ని పార్టీల సభ్యులు దీంట్లో సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వం ఫలానా వారికి ఇవ్వవద్దని చెప్పడం లేదు. మేము ఆశించిన స్థాయిలో మైనారిటీలకు భూ పంపిణీ అందడం లేదని అంగీకరిస్తోంది. ప్రభుత్వం కూడా బాధ పడుతోంది. నాల్గవ సారి భూ పంపిణీ జరిగినప్పుడు, స్పెసిఫిక్‌గా కూడా ఈ సారి ఒక పర్సంటేజీ ఇవ్వమని చెప్పి ఆదేశాలు ఇచ్చే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మూడు ధఫాల్లో నాలుగు లక్షల ఎకరాలు పంపిణీ చేసి ఇవ్వగా, మరో దఫా చేయడానికి ఫారెస్టు, రెవెన్యూ వివాదంలో ఉన్న భూములను పరిష్కరించడానికి 18మంది డెప్యూటీ కలక్టర్స్ అధ్యక్షతన ఒక యూనిట్‌ని సాంక్షన్ చేసి, ఎప్పుడూ లేని విధంగా, ఈ రెవెన్యూ అటవి శాఖల వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. శాసనసభ్యుల కమిటీలకు మార్గదర్శకాలు ఇచ్చినప్పుడు నాల్గవ విడత భూ పంపిణీలో స్పెసిఫిక్‌గా ఇవ్వడం జరుగుతుంది. వెంకటరెడ్డి గారు 20 సంవత్సరాల నుండి కోర్టులో ఉందని చెప్పారు. దాన్ని ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రభుత్వం తరఫునుండి ప్రయత్నాలు చేస్తాము. అడ్వకేట్ జనరల్ గార్కి ఈ విషయాలను ఎక్స్‌పిడైట్ చేయమని చెపుతాము. దేశ వ్యాప్తంగా ఉన్న సమస్య ఇది. సివిల్ మ్యాటర్స్ దేశమంతటా ఇలాగే ఉంటున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ మినహాయింపు కాదు. అన్ని ప్రాంతాల్లో కూడా అట్లాగే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మేము చేయాల్సిన ప్రయత్నం చేస్తాము. తొందరగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

ఉ.9.50

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, first of all, I have a very strong objection to what the Hon'ble Minister has stated just now. Minorities are there both in urban areas as well as in rural areas. Nobody can deny this fact. Sir, this is a very

lovely book ( Sachar Commission Report). Right from the day of Independence to the Nation, we have been urging upon the Governments of the days to do justice to the muslim minorities as they have been depriving of their rightful rights. I have all the relevant documents regarding distribution of lands in each district by this Government. During the course of first, second and third phase the total distribution of land to the landless people in the State is about 2,19,060 acres.

MR.SPEAKER: Let me please enlighten you. The Minister has stated very categorically in his statement that the local MLAs are empowered to distribute the land to the landless poor people in consultation with the Committees constituted at the district level. It is very clear and there is ambiguity in it. Secondly, after you have raised the point, the Minister had also very clearly stated that keeping in view that the minorities might not have got their due share during first, second and third phase of land distribution, at least during the course of fourth phase of land distribution, the Government would issue specific instructions to the concerned authorities to ensure that the minorities would get their due share. If anything more you want to add you can.

SRI AKBARUDDIN OWAISI: It is not only the prerogative of the MLAs in the distribution of land, but the Government authorities viz. MROs, MDOs, RDOs and other officials are there in the said process. The MLAs alone cannot do it. It is very clear if you can go through the details of the distribution of land, that the entire muslim community is being neglected. Out of a total beneficiaries 2,19,060, only 2621 muslims were given this benefit. It is not even one percent. BCs 31%, STs 22% and SCs 32% were covered. In many districts like Ranga Reddy, it is zero, Srikakulam, it is zero, West Godavari, it is zero, in Kurnool it is just 5 persons, in Vijayanagaram, it is zero and in Visakhapatnam no muslim person was given the land. Does it mean that muslims are not living in these districts. No Sir. Deliberately they have been ignored. Secondly, it is very very important point that only in our State Legislative Assembly, a Committee on Welfare of Minorities was constituted and in no other State in the country such a Committee was constituted. We are very happy for that. This Committee is examining the properties pertained to Wakf Board. During the course of recently held meeting of the said Committee, the District Collector of Ranga Reddy had very clearly admitted and stated that a large chunk of Wakf land was allotted to various multi-national companies. Therefore, through you, Sir, I request this Government to kindly convene a meeting with the officials of the Wakf Board as well as with the officials of the Revenue Department.

MR.SPEAKER: It is a different matter. We are debating only the Question Hour.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, please just let me complete. The Government is telling that during fourth phase of distribution of land, muslims would be given their due share. At the same time, I would like to know from the Hon'ble Minister for Revenue that whether the loss which was caused to the muslims during the course of the first, second and third phase of distribution of land, would be compensated during fourth phase.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నేను మొదటే చెప్పాను. ముందరే ఈ విషయం క్లారిఫై చేశాను. వ్యవసాయ భూములను పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి మార్గదర్శకాలను అనుసరించి నియోజక వర్గాల స్థాయిలో శాసన సభ్యుల కమిటీ శాసన సభ్యులు చెప్పిన లబ్ధిదారులకు భూమి పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతుంది. గడచిన 3 ఫేజులలోనూ అదే పద్ధతిని అనుసరించడం జరిగింది. శాసన సభ్యులు కమిటీలకు అధ్యక్షత వహించారు. వారు సూచించిన ప్రకారం లబ్ధిదారులకు భూములు ఇచ్చే కార్యక్రమం జరిగింది. రెండవ విషయం, వేరే అవసరాల

కోసం ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో దానికి వేరే వేరే పాలసీలు ఉన్నాయి . ఆ ప్రకారం అది జరుగుతుంది. ఇకపోతే 4 వ ఫేజ్‌లో స్పెసిఫిక్ కోటా ఇవ్వాలనేటువంటి అంశాన్ని పరిశీలిస్తామని నేను మాట ఇచ్చాను. సంబంధిత అధికారులతో కూర్చుని అవసరమైన మార్గదర్శకాలను రూపొందించుకోవడం, రూపొందించిన మార్గదర్శకాల ఆధారంగా స్థానాలను, సంఖ్యను గుర్తించడం జరుగుతుందని సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: What is the percentage that you are going to fix?

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు ఏమి చెప్పారు? నాలుగవ ఫేజ్‌లో భూమిని పంపిణీ చేసేప్పుడు ఈ అంశాలను పరిశీలించి అప్పుడు భూములు పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. The Minister is very clear. Let us not drag on the matter. The points raised by you have been acknowledged by the Minister and to that effect, he has also assured to do justice.

SRI AKBARUDDIN OWAISI: There is a G.O.

MR.SPEAKER: All these matters will be examined by the Government when they issue instructions to the concerned officials. The Minister has already made it very clear. You should appreciate it.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I want to make protest.

MR.SPEAKER: Yes, what is your protest?

جناب اکبر الدین اویسی۔ میں حکومت سے 2 سال سے نمائندگی کررہاہوں کہ مسلمانوں کوزمینات نہیں دی گئیں۔ First Phase میں جو زمین تقسیم کی گئی اسمیں مسلمانوں کو زمین نہیں دی گئی۔ دوسرے اور تیسرے Phase میں بھی حکومت مسلمانوں کو زمین اُن کی آبادی کے تناسب کے لحاظ سے دینے سے گریز کررہی ہے اوراس مسئلہ پر سنجیدہ نہیں ہے۔ حکومت مسلمانوں کو زمینات نہیں دے رہی ہے' مسلمانوں کے ساتھ نا انصافی ہورہی ہے۔ اس سلسلہ میں ہمیں حکومت کی جانب سے کوئی موثرجواب نہیں آرہاہے۔ اسکے خلاف مجلس اتحاد المسلمین احتجاج کرتے ہوئے ایوان سے واک آوٹ کرتی ہے۔

(At this stage, the Members of the AIMIM Party staged a walk-out.)

శ్రీ పల్లా వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన జవాబులో 3 దఫాలుగా శాసన సభ్యులే భూమిని పంపిణీ చేశారని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే కొత్తగా భూమి పంపిణీ చేయలేదు. గతంలో ఆక్రమించిన భూములు ప్రభుత్వానికి ఇచ్చిన భూములకు పట్టాలు చేయడం జరిగింది. అధ్యక్షా, రెండవ విషయం, మేము ఆక్రమిత ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఆ విధంగా చేసినా మా మునుగోడు నియోజక వర్గంలో కొర్రేటికల్లు గ్రామంలో ప్రభుత్వ భూమి 100 ఎకరాలు ఉంది. ఆ భూమిని వెంటనే సర్వే చేయించి అన్యాక్రాంతం కాకుండా మరొక అసైండ్ పట్టాలను చేయవలసిందిగా సంవత్సరం క్రితం రిక్వెస్ట్ చేశాము. ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. మంత్రి గారు జవాబులో శాసన సభ్యులకు పంపిణీ అధికారం ఇచ్చాము, వారు చేయడం లేదు అన్నారు. ఇది వాస్తవం కాదు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, 4 వ విడత భూ పంపిణీ చేసేప్పుడు వారు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాము. ఇంతవరకూ భూ పంపిణీ చేసినప్పుడు 50 శాతం భూమి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి, ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల్ని అనుసరించి భూమిని ఇవ్వడం జరిగింది.
ఉ.10.00

అలాగనే 4వ విడత భూపంపిణి చేసినప్పుడు మైనారిటీస్ కోసం కొంత శాతాన్ని కేటాయించాలని ఇక్కడ అస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. ఈ అస్యూరెన్సు ఇచ్చే ముందు ఆ శాతాన్ని ప్రకటించాలని కోరినారు. దీనిని అమలు చేయడానికి ఉండే అవరోధాలను అధికారులతో పరిశీలించాల్సిన అవసరం వున్నది. ఒక్కొక జిల్లాలో ఒక్కొక రకమైన పర్శంటేజి మైనారిటీస్‌కు వున్నది. అందుచేత సాధ్యాసాద్యాలను చూసి ఒక పర్శంటేజిని ఇచ్చే దానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను. ఇతరత్రా శాసన సభ్యులు నా దృష్టికి తీసుకొని వచ్చిన విషయాలు శాసన సభ నియోజకవర్గంలో కూడా అసైండ్ ల్యాండ్స్ మానటరీచేసి కార్యక్రమం . శాసన సభ్యుని అధ్యక్షతన అధికారులు సరైనటువంటి సమాచారాన్ని ఇవ్వవలసిన అవసరం వున్నది. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఒక శాసన సభ్యుడు ఒక అధికారిని కోరినప్పుడు వారు సరిగా రెస్పాండ్ కాకపోతే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోమని ఆదేశించడం జరుగుతుంది. వెంకటరెడ్డిగారు ఇచ్చిన సమాచారాన్ని తీసుకొని సంబందిత జిల్లా కలక్టరును ఆదేశించడం జరుగుతుంది అని మనవిచేస్తున్నాను.

## నల్గొండ జిల్లాలో డి-ఫ్లోరిడేషన్ ప్రాజెక్టు పనులు

ప్రశ్న నెం . 34 (6294)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.,

అ) నల్గొండ జిల్లాలో డి-ఫ్లొరైడేషను ప్రాజెక్టు పనులు చురుకుగా జరగడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) జిల్లాలో డి-ఫ్లొరైడేషను ప్రాజెక్టు కోసం కేటాయించిన హడ్కో నిధుల నుండి ఎంత మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది;

ఇ) ఈ ప్రాజెక్టు పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడం జరుగుతుంది?

**గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ డి.శ్రీనివాస్):**

అ) లేదండీ, పనులు చురుకుగా జరుగుతున్నాయి. సివిలు పనులన్నింటిని పూర్తిచేయడమయింది. మెకానికల్, ఎలక్ట్రికల్ పనులను 2007, జనవరి నాటికి పూర్తి చేయడమవుతుంది.

ఆ) ఇప్పటివరకు రూ. 40. 13 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఇ) ప్రాజెక్టు పనులను 2007, జనవరి నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ఈ 8 ప్రాజెక్టుల క్రింద దరిదాపుల 1500 కిలో మీటర్ల పైపులైన్ వేయవలసి వుండగా ఎంత పైపులైన్ వేశారు. 2. ఫ్లోరైడ్ ప్రాజెక్ట్సికి హడ్కో ఎంత నిధులు కేటాయించి ఇప్పటికి ఎంత ఖర్చు అయినాయి. 3. ఈ ఫ్లోరైడ్ ప్రాజెక్టులో ఉన్న గ్రామాల్లో అమలు కానటువంటి విషయం వాస్తవమా? అక్కడ ఉన్నటూవంటి పేద ప్రజలు మంచినీటిని కొనుగోలు చేస్తు న్న మాట వాస్తవమా? ఆ నీటిని

కొనుగోలు చేయలేనినటువంటి వాళ్లు  అనారోగ్యం బారిన పడుతున్న మాట వాస్తవమా? కాదా?మీ ద్వారా అడుగుతున్నాను. ఈ ప్రాజెక్ట్సు పూర్తి అయిపోయిన తరువాత కూడా  ఇంతవరకు ఓపెన్ చేయలేకపోవడానికి కారణాలు ఏమిటి? వాటిని ఇంకా విద్యుత్ కనక్షన్ ఎందువల్ల ఇవ్వలేదు. దానివల్ల  ఎందుకు ఆలశ్యం వుందని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, హడ్కో క్రింద 99 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.  ఆల్‌రెడీ 40.26 కోట్లరూపాయలు ఖర్చు చేయడం  కూడా  జరిగింది.  ఇదే కాకుండా నాబార్డు ద్వారాఎఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా 221.49 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేయడం జరిగింది.  ఓవర్‌ఆల్‌గా ఈ 8 ప్రాజెక్టుల క్రింద 572 హ్యాబిటేషన్సుకు నీరు ఇవ్వవలసిన అవసరం వుంది.  99 కోట్ల రూపాయలు హడ్కో క్రింద ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విషయం ఇది.  5,64,802 పాపులేషన్ దాంట్లో  1073 హ్యాబిటేషన్ ఆల్‌రెడీ పూర్తి అయినాయి. తక్కినవి అన్ని  కూడా ఆల్ మోస్టు ఆల్ చివర దశలో ఉన్నాయి. సివిల్ వర్క్సు పూర్తి అయినాయి. మోటార్సు ఎక్విప్ చేయడానికి విద్యుత్ కనక్షన్సు ఇచ్చే దానికి కొంచెము టైమ్ పడుతుంది కనుక జనవరి చివరికల్లా  సంబందిత 8 ప్రాజెక్టులు పూర్తి అవుతాయని అనే సమాచారం నా దగ్గర వున్నది.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా,  నేను 1500 కిలోమీటర్లు అని చెప్పాను, ఎన్ని వందల కిలోమీటర్లు ఇప్పటివరకు పూర్తి అయినాయి. పెరిగిన అంచనాల వ్యయం ఎంత వున్నది.  పేద వాళ్లు మంచినీరు కొనడం వాస్తవం  కాదా?  పూర్తి అయిపోయినా కూడా ఈ రోజువరకు ఎందుకు  ఆ కార్యక్రమాన్ని ఓపెన్ చేయడంలేదు.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, పైపులైన్ సమాచారం నేను ఓవర్‌ఆల్‌గా వర్క్సు విషయం చెప్పాను.  జనవరి చివరికల్లా  హడ్కో స్కీమ్ పూర్తి అవుతుందనే మాట చెప్పాను. ఓవర్‌ఆల్‌గా చెప్పాలంటే ఈ రోజు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నల్గొండ జిల్లాకు ఇస్తున్న ప్రయారిటి అంతా ఇంతా కాదు చాలా పెద్ద ఎత్తున ప్రయారిటి ఇస్తున్నాము. ఇది యావత్తు ప్రపంచానికి, దేశానికి తెలిసిన విషయం . Nalgonda is the fourth flouride district in the State.   ఇంకా 2 సంవత్సరాలు పూర్తి అయ్యేసరికి మొత్తం అన్ని ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలన్నిటిని కూడా మేము ఫ్లోర్డబుల్ వాటర్ సప్లయి చేసే విధంగా చర్యలు తీసుకోబోతున్నాము. వాస్తవంగా అంత క్రానికల్ ఎఫెక్టెడ్ కూడా జిల్లాల్లో ఇంకా కొన్ని గ్రామాలు వుండే వుంటాయి చురుకుగా పనులు జరుగుతున్నాయి.  ఇంకా ఫర్దర్ ఎంత డబ్బు అయినా ప్రభుత్వం ఇవ్వడానికి సిద్దంగా వున్నది.  హడ్కో స్కీమ్‌లో ఫస్టు ఫేజ్ ముఖ్యమంత్రిగారు స్టార్టు చేశారు.  ఎలక్ట్రికల్ వర్క్సు అన్ని కూడా జనవరి చివరికల్లా పూర్తి అయిపోతాయి.  ఇది ఒక్కటే కాకుండా నాబార్డు వర్క్సు ఉన్నాయి. డిఫరెంటు ప్రాజెక్ట్సు క్రింద సెక్టరల్ రిఫార్మ్స్ వర్క్సు ఉన్నాయి ఎఆర్‌డబ్ల్యుఎస్ వర్క్సు ఉన్నాయి, చాలా స్కీమ్స్ జరుగుతున్నాయి. వీటి అన్నిటిని కూడా ఏ గ్రామం  కూడా ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ విలేజెస్ ఫోర్డబుల్ వాటర్ లేకుండా ఉండాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కనుక రానున్న రెండు సంవత్సరాల లోపల దానిని మేము సాధిస్తామని విశ్వాసం నాకు  పూర్తిగా వున్నది. యాజ్ ఆన్ 1.4.04, 690  హ్యాబిటేషన్సు ఎఫెక్టెడ్ ఉండగా ఇంతవరకు దాంట్లో  672 జరిగాయి, 18 హ్యాబిటేషన్సు మటుకు మిగిలిపోయాయి . ఈ 18 హ్యాబిటేషన్సు రాబోయే ఫైనాన్సు ఇయర్‌లో టేకప్ చేసి పూర్తి చేస్తాము.

## పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో అంతరిస్తున్న అరుదైన జంతు, వృక్ష జాతులు

ప్రశ్న నెం . 35 (6214)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు)– గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని జాబితాలో చేర్చిన కనీసం 40 జంతువులను, అదే సంఖ్యలోని మొక్కలను అపాయాన్ని ఎదుర్కొంటున్నవిగా పర్యావరణ మంత్రిత్వశాఖ రెడ్‌లిస్ట్‌లో చేర్చిన మాట నిజమేనా?

ఆ) పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల మగజింక, హైనా, పులి, చుంచెలుక, దుప్పులు వంటి జంతువులు, సోహాగ, అడవి ఆముదం, శెర్పిన్‌లైనా రూట్ వంటి మొక్కలు అంతరించి పోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అపాయాన్ని ఎదుర్కొంటున్న వన్యప్రాణులను అరుదైన మొక్కలను సంరక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ ఎస్.విజయరామరాజు):**

అ) అవునండీ, అంతర్జాతీయ ప్రకృతి, సహజవనరుల సంరక్షణ సంస్థ (ఐ యు సి ఎన్) అపాయాన్ని ఎదుర్కొంటున్నట్లుగా రెడ్‌లిస్ట్‌లో చేర్చిన, జాబితాలోని కొన్ని జంతువులు, మొక్కలు, ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పాపికొండ వన్యప్రాణుల అభయారణ్యం సరిహద్దులలో లభ్యంగా వున్నాయి.

ఆ) లేదండీ. ఈ జాతులు అటవీ ప్రాంతంలో క నబడతాయి అయితే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పాపికొండ వన్యప్రాణుల అభయారణ్యం సరిహద్దులలో ముంపుకు గురికానున్న ప్రత్యేకించి నివాసితుల ప్రాంతంలో అవి కనబడవు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, పోలవరానికి సంబంధించిన ఇస్యూలో ప్రభుత్వం చాలా ఉత్సాహంగా వున్నది, సంతోషం . కాని మొక్కలను రక్షించడానికి జంతువులను కాపాడటంలో నిర్వాసితులకు సంబంధించిన విషయమే అస్థవ్యస్థంగా వున్నది. దానిని సరైన పద్ధతిలో శ్రద్ధ వహించాలి. దానికి సంబంధించి ప్రజలు ఆందోళన

చేయడం కాని పోరాటం చేసి సాధించుకుంటారు. కాని మొక్కలకు, జంతువులకు సంబంధించి రక్షణ కల్పించుకొనే పరిస్థితిలేదు. మనం ముంచుతే మునుగుతాయి, చంపితే చచ్చిపోతాయి. అట్లాకాకుండా వాటిని రక్షించడం కోసం ఏమేమి చర్చలు తీసుకుంటారు అనే ప్రశ్నకు ఉత్పన్నం కాదు అన్నారు.
ఉ.10.10

ముందు వాటిని రక్షించటానికి ఏదైనా ప్లాన్‌చేయాలి. ఒక టైమ్ పెట్టుకుని ఆ టైమ్ ప్రకారం వాటిని షిఫ్ట్‌చేయటంగాని, రక్షించటంగాని చేయాలి. వాటిని రక్షించే చర్యలు తీసుకోకుండా ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టటం బాధాకరం. ఆ చర్యలు తీసుకుంటున్నారో, లేదో చెప్పాలి. అటువంటి చర్యలు తీసుకోకుంటే ప్రాజెక్ట్ నిర్మాణం అడ్డుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితి రాకుండా చూడాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు: నా సమాధానాన్ని గౌరవసభ్యులు సరిగ్గా అర్థంచేసుకున్నట్లు కనపడటంలేదు. రెడ్‌లిస్ట్‌లో కొన్ని స్పీసీస్‌ను చేర్చారంటే నేను కరెక్ట్ అని చెప్పాను. అవి ఒక్క పాపికొండలు అభయారణ్యంలోనే లేవు. మన రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇవి ఉన్నాయి. పాపికొండలు అభయారణ్యాలు 691 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటే అందులో 157 హెక్టార్లు మాత్రమే ముంపుకు గురవుతుంది. మీరు చెప్పిన జంతువులు, పులులు, దుప్పులు, బ్లాక్‌బర్డ్స్ రాష్ట్రంలో వేరే ప్రాంతాల్లో కూడా ఉన్నాయి. బ్లాక్‌బర్డ్స్ వేలకొలది సంఖ్యలో కర్నూలు జిల్లాలో ఉండటంవలన వాటి బెడద ఎక్కువగా ఉన్నది కాబట్టి వాటి నివారణ కొరకు చర్యలు తీసుకోమంటే రూ.2 కోట్లు ఖర్చుపెట్టి వాటిని వేరేచోటుకు తరలిస్తున్నాము. జీలుగ, అడవి ఆముదంవంటి జాతులు మన రాష్ట్రంలో అన్నిచోట్లా ఉన్నాయి. Endemic plants రెడ్ శాండిల్స్ కడప జిల్లాలో తప్ప ప్రపంచంలో మరెక్కడా దొరకదు. దానిని మంచిగంధం అంటారు. అటువంటి శాండిల్స్ మన భారతదేశంలో కూడా కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఉంటాయి. ప్రపంచంలో మరెక్కడా లేవు. పోలవరంలో ఉన్న రకాలు మన రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలన్నింటిలో కూడా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: ఈ స్పెసిఫిక్ ఏరియాలో అటువంటి రకాలు ఉన్నాయి కాబట్టి, ఈ ఏరియాలో ఒక భాగం సబ్‌మర్జ్ అవుతుంది కాబట్టి ఇబ్బందవుతుందని అంటున్నారు. ఇబ్బంది అవుతుంది కాబట్టి వేరేచోటుకు షిఫ్ట్ చేస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎస్. విజయరామరాజు: పాపికొండలు 691 స్క్వేర్ కిలోమీటర్లలో ఉన్నది. దీనిని 1,030 స్క్వేర్ మీటర్స్‌కు ఇంకా విస్తరిస్తున్నాము. ముంపుకు గురవుతున్న ప్రాంతము 157 హెక్టార్స్ మాత్రమే, స్క్వేర్ కిలోమీటర్లు కాదు. 691 స్క్వేర్ కిలోమీటర్లను హెక్టార్లలో చెప్పాలంటే 60,910 హెక్టార్స్ అవుతుంది. ఇప్పుడు దానిని ఫర్‌దర్‌గా 1030 స్క్వేర్ మీటర్స్‌కు ఎక్స్‌టెండ్ చేస్తున్నాము. ఇటువంటి ప్రమాదం ఎక్కడా ఉండదని ఈ సభకు హామీ ఇస్తున్నాను.

## ఉస్మానియా ఆసుపత్రిలో శవాల అక్రమ విక్రయం

ప్రశ్న నెం. 36 (6337)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపులు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ విభాగం అధికారులు నిర్దిష్ట ప్రమాణాలను పాటించకుండా మృతదేహాలను విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ విభాగం అధికారులు 2006, ఏప్రిల్ నెలలో ఎస్.ఆర్.ఎమ్. వైద్య కళాశాల ఆసుపత్రి, పరిశోధనా కేంద్రానికి అక్రమంగా 5 మృతదేహాలను విక్రయించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపులు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ) లేదండీ.

ఆ) లేదండీ. క్వశ్చన్ ఏమంటే " ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ విభాగం అధికారులు 2006, ఏప్రిల్ నెలలో ఎస్.ఆర్.ఎమ్. వైద్య కళాశాల ఆసుపత్రి, పరిశోధనా కేంద్రానికి అక్రమంగా 5 మృతదేహాలను విక్రయించిన విషయం కూడా వాస్తవమేనా " అని అడిగారు. అక్రమంగా ఇవ్వలేదు, on payment ఇవ్వటం జరిగింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: మంత్రిగారు మాట్లాడుతూ ఎస్.ఆర్.ఎమ్. మెడికల్ కాలేజ్‌కు ఇచ్చిన మాట వాస్తవమని చెప్పారు. వారు 5 మృతదేహాలకు మాత్రమే పేమెంట్ చేశారు, కాని 7 మృతదేహాలను అందచేశారని ప్రెస్‌లో వచ్చింది. దానిపై మేము అడిగిన దానికి సరైన సమాధానం రాలేదు. ఇది ఒక్కరోజు మాత్రమే జరిగిన కార్యక్రమం కాదు. మార్చురీ చాలా అధ్వాన్నంగా ఉన్నది. మంత్రిగారు ఒక్కసారి విజిట్‌చేస్తే మంచిది. ఉస్మానియా, గాంధీలలోని మార్చురీలలో అన్ని ఎక్విప్‌మెంట్స్ పెట్టినా మెయింటెనెన్స్ సరిగా జరగటంలేదు. మానవతాదృక్పథంతో ఆలోచించాలి. మంత్రిగారికి ఇందులో చాలా ఎక్స్‌పీరియన్స్ ఉన్నది. దయచేసి హాస్పటల్స్ మార్చురీలను చాలా పకడ్బందీగా చేసే కార్యక్రమంతోపాటు మృతదేహాలను అమ్మే కార్యక్రమం కూడా నిబంధనలకు విరుద్ధంగా జరగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎవరో మనల్ని వచ్చి క్వశ్చన్ చేస్తారని కాదు, మనమే మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. మంత్రిగారు ఈ విషయంలో గట్టిగా ప్రయత్నిస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రధానమైన వైద్యశాలలైన ఉస్మానియా, గాంధీలలోని పాత మార్చురీలు చూడటానికి చాలా అసహ్యంగా ఉండేవి. శవాలను తీసుకువచ్చి గుట్టలు గుట్టలుగా పడేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని ఉస్మానియాకు సంబంధించి ఒక క్రొత్త మార్చురీని నిర్మాణం చేశాము. అయితే రికార్డ్స్ మెయింటైన్ చేయటంలో, బాడీస్‌ను డిస్పోజ్‌చేసే సందర్భంలో కొన్ని అవకతవకలు జరిగాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి దానిపై సూపరింటెండెంట్‌తో ఎంక్వైరీ చేయించటం జరిగింది. డాక్టర్ రవీంద్రారెడ్డి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు హెడ్‌గా ఉండేవారు. ఆయన కాలంలోనే ఈ బాడీస్ విషయంలో

ఇట్లా జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. అతను రికార్డ్స్ హేండోవర్ చేయకుండా వెళ్లిపోయారు. మనవద్ద ఉన్న సమాచారం ప్రకారం మనకు 300 నుండి 350 వరకు డెడ్‌బాడీస్ వస్తాయి. వీటికి రకరకాల కారణాలు ఉంటాయి. రోడ్డు యాక్సిడెంట్స్‌వల్ల కొందరు, నేచురల్ డెత్‌వల్ల కొందరు, బెగ్గర్స్‌వంటి వారు చనిపోతే పోలీసులు తీసుకువచ్చి ఆ బాడీస్‌ను హేండోవర్ చేయటం జరుగుతోంది. వీటిని క్లాసిఫైచేసి మొట్టమొదట బోధనాసుపత్రుల్లో విద్యార్థుల అవసరం కోసం అన్‌క్లెయిమ్డ్ బాడీస్‌ను ఇవ్వటం జరుగుతోంది. దానికి కూడా ఒక ప్రొసీజర్ ఉన్నది. క్లెయిమ్డ్ బాడీస్‌ను హాస్పటల్‌లోనే ప్రిజర్వ్ చేయటం జరుగుతుంది. బంధువులు వచ్చి తీసుకెళతారు కాబట్టి ప్రిజర్వ్ చేస్తాము. అన్‌క్లెయిమ్డ్, అన్‌ఐడెంటిఫైడ్ డెడ్‌బాడీస్‌కు ప్రత్యేకమైన ప్రొసీజర్ ఉన్నది. టీచింగ్ హాస్పటల్స్‌కు కావలసిన డెడ్‌బాడీస్‌ను ఫ్రీగా అన్‌క్లెయిమ్డ్ వాటిని ఇస్తాము. అన్‌క్లెయిమ్డ్, అన్‌ఐడెంటిఫైడ్ డెడ్‌బాడీస్‌ను ఎంబామింగ్‌చేసి మార్చురీలో అట్టిపెట్టి ఉస్మానియాకు కావాలంటే ఫస్ట్ ప్రయారిటీ, తరువాత మన గవర్నమెంట్ కాలేజెస్ వేటికైనా కావాలంటే ఇస్తాము. కొన్ని సందర్భాలలో సర్‌ప్లస్ ఉంటాయి. అటువంటి సందర్భాలలో పోలీసువారికి ఇంటిమేట్‌చేసి రూ.15,000 డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకుని ప్రైవేట్ మెడికల్ కాలేజెస్‌కు ఇస్తున్నాము. చాలావరకు మన రాష్ట్రంలో ఉన్న కళాశాలలకే ఇస్తున్నాము. ఒక్క సందర్భంలో మాత్రం కాంచీపురంలో ఉన్నటువంటి ఎస్.ఆర్.ఎమ్. మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు ఇచ్చాము. ఈ కాలేజ్ నంద్యాలలో ఉన్నదని అన్నారు. నేను వెరిఫై చేశాను. ఇది నంద్యాలలో లేదు, కాంచీపురంలో ఉన్నది. రికార్డుల ప్రకారం వారినుండి రెండు విడతలలో రూ.1,50,000 తీసుకుని 10 డెడ్‌బాడీస్‌ను ఇవ్వటం జరిగింది. రెండవసారి ఇచ్చినప్పుడు మీరు చెప్పినట్లుగా ఆరోపణలు వచ్చాయి. విచారణ చేస్తున్నాము. డాక్టర్ రవీంద్రారెడ్డిని ట్రాన్స్‌ఫర్ చేశాము. ప్రాపర్ రికార్డ్స్ మెయింటైన్ చేయాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. గాంధీలో కూడా ఒక నూతనమైన మార్చురీ కట్టాము. ఎన్ని కట్టినప్పటికీ రికార్డ్స్ మెయింటెనెన్స్‌పై శ్రద్ధ తీసుకోవాలి. వారి సూచనల మేరకు మరొక్కసారి గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తుంది.

MR. SPEAKR: Today i.e., 14th December, 2006 is the Birthday of Dr. D. Venkateswara Rao garu. On behalf of the House, I wish him all the best.

**Question No.6523**

MR. SPEAKR: Question No. 37(6523) is postponed at the request of the Member.

Now, Question No.6320, Minister for Finance.

ఉ.10.20

## కాంట్రాక్టు వ్యవసాయం క్రింద వ్యవసాయ రుణాలు

**ప్రశ్న నెం. 38(6320)**

సర్వశ్రీ డి.ఎల్.రవీంద్రా రెడ్డి (మైదుకూరు), అహ్మదుల్లా మహమ్మద్ సయ్యద్(కడప)–గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. భారతీయ స్టేట్ బ్యాంకు కాంట్రాక్ట్ ఫార్మింగ్ పథకం క్రింద రాష్ట్రంలో రైతులకు నేరుగా రుణాలను ఇవ్వడానికి బదులుగా వ్యవసాయ రుణాలను ఇవ్వడం కోసం మధ్యవర్తులను ప్రోత్సహిస్తున్నదన్న మాట వాస్తవమేనా?

ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి?

**ఆర్థిక, ప్రణాళిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అధ్యక్షా, మెయిన్‌గా ఏమిటంటే స్టేట్ బ్యాంక్ కాని మరొక నేషనలైజ్డ్ బ్యాంకు కాని వారి ఆపరేషన్స్, కాండక్టింగ్ ఆఫ్ బిజినెస్‌కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు. కాని మనకున్న పరిచయాలతో కొంత సమాచారాన్ని రాబట్టటానికి ప్రయత్నం చేశాం. అయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఈ బ్యాంకుల విషయంలో ఇంటర్‌ఫియర్ కావటానికి కాని, వారు ఇంప్రాపర్‌గా వ్యవహారం చేస్తే కరెక్ట్ చేయటానికి కాని, చర్య తీసుకోవటానికి కాని లేదా గైడ్‌లైన్స్ ఇవ్వటానికి కాని అధికారం ఉంది. గౌరవనీయులైన సభ్యులు ఏదైనా స్పెసిఫిక్‌గా జరిగిన ఇన్సిడెంట్స్ వుంటే ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడ్రెస్ చేసి ఈ పొరపాటు జరుగుతోంది, రైతులకు అల్టిమేట్‌గా మధ్యవర్తులను ఎవరినైనా, ఏ పేరుతోనైనా పెడితే, ఈ బరువు అంతా కూడా రైతుల మీద పడుతుంది. రైతులనుఆదుకోవలసిన విధానం మనం అమలు చేస్తూ వుంటే రైతులపై అధిక భారం మోపే విధానం బ్యాంకుల్లో వుంటే మనం దానిని ఆమోదించలేం. కాని బ్యాంకుల్లో డైరెక్ట్‌గా మనం ఇంటర్‌ఫియర్ అయి వారికి గైడ్‌లైన్స్ ఇచ్చే అధికారం లేదు కాబట్టి గౌరవ సభ్యులు రవీంద్రా రెడ్డి గారు ఏదైనా చెబితే ఆ సమాచారాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో బ్యాంకుల వ్యవహారాలు చూసే శాఖ వారికి తెలియపరుస్తాం.

డా. డి.ఎల్.రవీంద్రా రెడ్డిః అధ్యక్షా, కేంద్రంలో కాని, రాష్ట్రంలో కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు విరివిగా రుణాలు ఇస్తున్నారు. 2003-04లో తొమ్మిది వేల కోట్లు వ్యవసాయదారులకు రుణాలుగా ఇస్తే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేల కోట్లు రుణాలుగా ఇచ్చింది. అయితే బ్యాంకుల మీద రాష్ట్ర ప్రభుత్వానికి పర్యవేక్షణ లేకపోవటం వలన నా దృష్టిలో బ్యాంకులు కొన్ని తప్పులు చేస్తున్నాయి. ఉదాహరణకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, మైదుకూరు బ్రాంచ్ వారు మహీంద్రా అండ్ మహీంద్ర వారిని మధ్య దళారులుగా పెట్టుకొని రుణాలిస్తున్నది. రైతులు మహీంద్ర వారికి కమీషన్ ఇవ్వాలి. బ్యాంకు కూడా వారికి కమీషన్ ఇస్తున్నది. దాని ద్వారా దాదాపు 15 శాతం కమీషన్ క్రింద పోతున్నది. నేను కోరేదేమిటంటే ఒకవేళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి మధ్య దళారులు కావలసివస్తే మైదుకూరు ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ అని సిండికేట్ బ్యాంక్ సర్వీస్ సొసైటి ఒకటి ఉంది. అయితే ఆ సొసైటీ ఈ రోజున సరిగా ఫంక్షన్ చేయటం లేదు. కనుక సిండికేట్ బ్యాంక్ ఆ సొసైటీ నుంచి విత్‌డ్రా చేసుకున్నది. ఆర్థిక శాఖా మాత్యులకు నా రిక్వెస్ట్ ఏమిటంటే ఒక వేళ స్టేట్ బ్యాంక్ వారికి ఖచ్చితంగా వాళ్ల ఆపరేషన్స్ ఎక్కువగా వున్నాయి, రాష్ట్రంలో రైతులకు ఎక్కువగా రుణాలిస్తున్నాం కాబట్టి మేము రైతులకు లోన్స్ ఇవ్వడానికి, పురుగు మందులు కాని, ఎరువులు కాని మధ్యదళారుల ద్వారానే తప్పనిసరిగాఇవ్వాలనే ఆలోచన ఉంటే, మిడిల్ మ్యాన్ అవసరముందని అనుకుంటే why does'nt the Government recommend to the Government of India at least? Let the State Bank of India appoint FSCS, Mydukur as middleman to deliver fertilizers or loans.

అందుకనే మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు ఒకసారి స్టేట్‌బ్యాంక్ అధికారులనుపిలిపించి ఇట్లా మధ్యదళారులను మీరు ఎందుకు ప్రోత్సహిస్తున్నారు, మధ్య దళారులు లేకుండా మీరురైతులకు రుణాలిచ్చే కార్యక్రమాలు చేయండి అని చెబితే ఒకవేళ వారు వారి వాల్యూమ్స్ ఆఫ్ ఆపరేషన్స్ ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వారికేమైనా ఇబ్బందులుంటే.... దయచేసి నేను మంత్రి గారిని కోరేది ఒకటే. ఎఫ్ ఎస్ సి ఎస్ మైదుకూరు ఉంది

కాబట్టి దానికి మంచి ప్రాపర్టీస్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఉన్నాయి కాబట్టి దాని ద్వారా ఈ రుణాలు కాని, పురుగు మందులు కాని, ఎరువులు కాని రైతులకు ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్యః తప్పనిసరిగా మంచి సూచన. వారి దగ్గర ఇంకా డీటెయిల్స్ వుంటే ఇన్ రైటింగ్ తీసుకొని నేను ఇక్కడున్న స్టేట్ బ్యాంక్ ఛీఫ్ జనరల్ మేనేజర్ గారితో నేరుగా మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్39(6708) సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయబడింది.

## షాద్‌నగర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ గ్రామాలు

ప్రశ్న నెం. **40 (6432)**

శ్రీ పి.శంకర్ రావు (షాద్‌నగర్) – గౌరవనీయులైన హోం, గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఇందిరమ్మ గ్రామాల క్రింద రాష్ట్రంలో గుర్తించిన గ్రామాల సంఖ్య ఎంత?

ఆ. మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యంగా షాద్‌నగర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ గ్రామాల క్రింద గుర్తించిన గ్రామాల సంఖ్య ఎంత?

ఇ. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ కార్యక్రమం క్రింద మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత?

ఈ. ఇటుక, ఇసుక, సిమెంటు, కూలీలు మున్నగు వాటి వ్యయం గణనీయంగా పెరిగిన మాట వాస్తవమేనా?

ఉ. వివిధ నిర్మాణ సామాగ్రీల ధరలు బాగా పెరిగినందున ఈ గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి లబ్ధిదారులెవరూ ఆసక్తి చూపడం లేదనే విషయం వాస్తవమేనా?

ఊ అయితే, గృహాల యూనిట్ వ్యయాన్ని పెంచే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

**హోం, గృహనిర్మాణ శాఖామాత్యులు (శ్రీ కె. జానారెడ్డి)**

అ. ఇందిరమ్మ గ్రామాల క్రింద రాష్ట్రంలో 8026 గ్రామ పంచాయతీలను గుర్తించడమయింది.

ఆ. మహబూబ్‌నగర్ జిల్లాలో 493 గ్రామపంచాయితీలను గుర్తించడమయింది. షాద్‌నగర్ నియోజకవర్గంలో 37 గ్రామ పంచాయతీలను గుర్తించడమయింది.

ఇ. షాద్‌నగర్ నియోజకవర్గం క్రింద 37 గ్రామపంచాయతీలలో 3836 గృహాలను మంజూరు చేయడమయ్యింది. షాద్‌నగర్ నియోజకవర్గంలో పంచాయతీ వారీగా మంజూరైన గృహాల సంఖ్యను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ. కొన్ని ప్రాంతాలలో కొన్ని నిర్మాణ సామాగ్రీల ధరలు పెరిగిన విషయం వాస్తవమే అయితే గృహాల నిర్మాణానికి మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకు సిమెంటును సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఉ. లేదండీ.

ఊ. లేదండీ.

డా. పి.శంకర్ రావుః అధ్యక్షా, మంత్రివర్యులు కాస్ట్ ఆఫ్ ది సిమెంట్ అండ్ అదర్ కమాడిటీస్ ఎన్‌హ్యాన్స్ అయ్యాయని డి ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు ఒప్పుకున్నారు. లాస్టియర్ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల క్రింద రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఇళ్లు శాంక్షన్ అయ్యాయి. ఈ వన్ ఇయర్‌లో ఎన్ని ఇళ్లు కంప్లీట్ అయ్యాయి. మిగతా ఇళ్లు కంప్లీట్ కాకపోవటానికి కారణాలేమిటి? ముఖ్యంగా సిమెంట్ ప్రభుత్వమే సరఫరా చేస్తున్నప్పటికీ లేబర్ కాస్ట్, శాండ్ కాస్ట్, స్టోన్స్ కాస్ట్, బ్రిక్స్ కాస్ట్ మొదలైనవి రెండు నుండి మూడు వందల రెట్లు ఇన్‌క్రీజ్ అయ్యాయి. ప్రభుత్వం ప్రెస్టీజియస్‌గా తీసుకున్న ప్రోగ్రాం ఇది.ఇందిరమ్మ పేరు మీద ఈ ప్రభుత్వం వచ్చింది. ఎంతో ప్రెస్టీజియస్‌గా తీసుకొని ముఖ్యమంత్రి గారు ఈ ప్రోగ్రాంను కంప్లీట్ చేయాలి.ప్రతి బీద వాడికి ఒక ఇల్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఎంతో ప్రెస్టీజియస్‌గా ఇందిరమ్మ పేరు మీదగౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ప్రోగ్రామ్ తీసుకున్నారు.కమాడిటీస్ కాస్ట్స్ ఇంక్రీజ్ కావడం వల్ల అనుకున్న టార్గెట్స్ రీచ్ కావడం లేదన్నది వాస్తవం.ఈ విషయాన్ని ఈ రోజు ఈ హౌస్‌లో ఉన్న ప్రతి ఒకరూ ఒప్పుకుంటారు. కాబట్టి నేను గౌరవ మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే ఈ పథకం క్రింద అనుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అలా టార్గెట్ రీచ్ కాకపోవడానికి కారణం కమాడిటీస్ కాస్ట్ ఇంక్రీజ్ కావడమే. అందువల్ల కనీసం యూనిట్ కాస్ట్‌ను ఇప్పుడున్న దానికంటే రు. 40 వేల వరకు పెంచితే కాని ఈ టార్గెట్ కంప్లీట్ కాదని నేను మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. వారు ఎంతో ప్రెస్టీజియస్‌గా తీసుకున్న దారిద్ర్యరేఖకు దిగువన వున్న ప్రతి బీద వారికి ఒక ఇల్లు కట్టి ఇవ్వాలని భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది కాబట్టి అనుకున్న లక్ష్యాలను సాధించకపోతే basic purpose defeat అయ్యే పరిస్థితి వస్తుంది.
దానివల్ల బడుగు, బలహీన వర్గాల వారికి చాలా నష్టం జరుగుతుంది. కనుక తప్పకుండా ఎంత కాస్ట్ అయినా సరే కట్టి ఇవ్వమనండి లేదా యూనిట్ కాస్ట్ ప్రై స్ అయినా ఎన్‌హ్యాన్స్ చేయాలని నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, మొత్తం 17 లక్షల 77 వేల ఇళ్లు రూరల్ ఏరియాల్ శాంక్షన్ చేశాము. అందులో సమారు ఏడు లక్షల64వేల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. అదేవిధంగా అర్బన్ ఏరియాలో 25 వేల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. సుమారు 8 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. మిగతావన్నీ త్వరత్వరగా మొదలుపెట్టే ప్రయత్నంలో ఉన్నాము. వ్యవసాయ పనులు జరిగే సీజన్ కాబట్టి జూలై నుంచి అక్టోబర్ వరకు ఈ పనులు మొదలు పెట్టడంలో కొంత ఆలస్యమైంది.
ఉ.10.30

యూనిట్ కాస్ట్ విషయం గౌరవసభ్యులకు తెలుసు . యూనిట్ కాస్ట్ రూ. 25వేలు ఉంది. ధరలు పెరిగిన రీత్యా, లబ్ధిదారుల బాధలను దృష్టిలో పెట్టుకుని 16 జిల్లాలలో రూ. 3200 లు అదనంగా ఇచ్చి ఎన్‌జిఆ ర్‌పై క్రింద వారికి మొత్తం రూ. 28200 లు ఇస్తున్న విషయం గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ప్రస్తుత పరి స్థితుల్లో అంతకంటె ఎక్కువ పెంచే వీలు ప్రభుత్వానికి లేదు.

డా. పి . శంకర్రావు : అధ్యక్షా, కావాలంటే ఇళ్ల సంఖ్యను తగ్గించి కాస్ట్‌ను పెంచండి. స్లాబుతో, పెంకులతో కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలి, ఈ అవకాశం కనీసం ఎస్‌సి లకైనా ఇవ్వాలి. లేదంటే ప్రభుత్వం ద్వారానే కట్టించి ఇవ్వమనండి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత, అంటే మార్చి తర్వాత మళ్లీ తిరిగి ఈ కాస్ట్ విషయం ఆలోచించడానికి వీలుంటుంది. మధ్యలో వీలు కాదు. కాంక్రీటు రూఫ్ లేదా వేరే రూఫ్ అనే అంశానికి సంబంధించి అనేక సభ్యుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ విషయాన్ని పునఃపరిశీలన చేయాలా లేదాఅన్నదాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీంతో ఒకసారి దుర్వినియోగం జరిగే పరిస్థితి వుంది. ఒక్కొక్కసారి వివిధ రకాలుగా కొన్ని ప్రాంతాలలో స్పెసిఫిక్‌గా వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రత్యేకంగా పర్మిషన్స్ ఇస్తాం, ఆ ప్రత్యేక పరిస్థితులు తెలియజేస్తే ప్రత్యేక పర్మిషన్లు ఇవ్వడానికి అవకాశముంది. దీనిపై విస్తృతంగా సమావేశం ఏర్పాటు చేసి, సమగ్రంగా చర్చించి, మార్చి తర్వాత ఈ విషయానికి సంబంధించి ఆలోచన చేస్తాం .

MR. SPEAKER : All the Papers are deemed to have been laid down on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**1. The 17th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2003-2004 :**

" A copy of the 17th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2003-2004, in compliance with Section 619(3) of the Companies Act, 1956, along with reasons for delay".

**2. The 23rd, 24th and 25th Annual Reports of the Andhra Pradesh Meat Development Corporation Limited for the years 1999-2000; 2000-2001 and 2001-2002 :**

" A copy in each of the 23rd, 24th and 25th Annual Reports of the Andhra Pradesh Meat Development Corporation Limited for the years 1999-2000; 2000-2001 and 2001-2002, in compliance with Section 619-A of the Companies Act, 1956, along with reasons for delay. "

**3. The 31st Annual Report of the Sponge Iron India Limited for the year 2005-2006 :**

" A copy of the 31st Annual Report of the Sponge Iron India Limited for the year 2005-2006, in compliance with Section 619(2) of the Companies Act, 1956. "

**4. The Notification issued in G.O.Ms.No. 1537, Revenue (Land Revenue) Department, dt. 19th October, 2006 :**

" A copy of the Notification issued in G.O.Ms.No. 1537, Revenue (Land Revenue) Department, dt. 19th October, 2006, as required under Section 14(2) of the Andhra Pradesh Agricultural Land (Conversion for Non Agricultural purposes) Act, 2006 (A.P.Act.No. 3 of 2006). "

**5. The 29th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2002-2003 :**

" A copy of the 29th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2002-2003, in compliance with Section 619-A of the Companies Act, 1956. "

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2006, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : Now, we will take up Government Bills.

SRI K.ROSAIAH ( On behalf of the Chief Minister) : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of disqualifications (Amendment) Bill, 2006."

MR. SPEAKER : Motion moved.
Now, the question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of disqualifications (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2006, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, సమాజ భాగస్వామ్య సవరణ బిల్లు, 2006 ను పరిశీలన కోసం తమ అనుమతితో గౌరవ సభ ముందు ఉంచుతున్నాను.

MR. SPEAKER : Motion moved.
Now, the question is:

" That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2006. "

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తుల (కాపాడు, రక్షించు, పునర్ గ్రహించు) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI K.ROSAIAH ( On behalf of the Minister for Revenue) : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Government Property (Preservation, Protection and Resumption) Bill, 2006."

MR. SPEAKER : Motion moved.
Now, the question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Government Property (Preservation, Protection and Resumption) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 4. 2006, రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI K.ROSAIAH ( On behalf of the Minister for Revenue) : Sir, with you permission, I beg to move :

" That leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 2006."

MR. SPEAKER : Motion moved.
Now, the question is:

" That leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## ప్రకటన

## 610 జీ.ఓ.పై సభాసంఘం నియామకము గురించి

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, మొన్న 610 జీఓపై చర్చ వెంటనే కావాలని చాలా తీవ్రమైన వాద ప్రతివాదనలు జరిగాయి. తమ ఛాంబర్‌లో అందరమూ కూర్చుని, గిర్‌గ్లానీ రిపోర్టులో ఏఏ కమిటీలు ఏర్పాటు చేయాలని వారు సిఫారసు చేశారో అదే పేరుతో యధావిధిగా చేస్తామనే మాట ఇచ్చి సోమవారం చర్చించుకుందామని అనుకున్నాం . ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఉంది కాబట్టి సోమవారం వరకు కూడా ఆగకుండా మొన్న సాయంత్రం ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఉన్నతాధికారుల సమావేశం ఏర్పాటు చేసుకుని, చర్చించి రెండు జీఓలు జారీ చేశారు. గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టులో చెప్పిన సిఫారసులు మూడున్నాయి. మొదటిది – హౌస్ కమిటీని నియమించమని అందులో చెప్పారు, హౌస్ కమిటీని నియమించమని ప్రభుత్వం నుంచి ఇప్పటికే తమరికి ఉత్తరం వ్రాశాం . రెండు – మినిష్టర్స్‌తో ఒక సబ్ కమిటీని ఎపాయింట్ చేయమని చెప్పారు. Government accordingly constituted a group of Ministers Vide G.O.778 dt. 13-12-2006 to oversee the implementation of G.O.Ms. 610 keeping in view the recommendations of the One Man Commission. The group of Ministers are as follows:

1. Sri D.Srinivas, Minister for Rural Development, Rural Water Supply and Employment Generation, B.C.Welfare & Urban Land Ceiling ---- Chairman,
2. Sri K. Jana Reddy - Minister for Home ---- Member,
3. Sri D. Redya Naik Dharmsoth, Minister for Social Welfare and Tribal Welfare ---- Member
4. Sri Dharmana Prasada Rao, Minister for Revenue, Relief and Rehabilitation, Youth Services ---- Member
5. Sri Koneru Ranga Rao, Minister for Municipal Administration Urban Development and Sericulture ---- Member
6. Sri J.C.Divakar Reddy, Minister for Panchayat Raj and Endowments. ---- Member

మూడు – అధికారులతో కూడిన కమిటీని కూడా ఏర్పాటు చేయమని రిపోర్టులో గవర్నమెంటుకు సిఫారసు చేయడం జరిగింది. ఆమాటను వెంటనే గౌరవించాలనే ఉద్దేశ్యంతో Implementation & and Monitoring Authority ని-ఈ క్రింది వారితో నియమించడం జరిగింది. దీనికి సంబంధించి G.O.Ms.No.779, dated 13.12.2006 ను జారీ చేయడం జరిగింది.

1. Chief Secretary to the Government ---- Chairman,
2. Spl. Chief Secretary to the Government, Finance Department ---- Member.

3. Secretary to the Government, Law Department ----Member
4. Prl.Secretary, Secretary of the Administration department concerned ----Member
5. Secretary to Government Services ---- Member Convenor

ఈ రెండు కమిటీలను నిన్నటి తేదీతో జారీ చేసిన జీ.ఓ. ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కాపీలను మీకు పంపిస్తాను. అధ్యక్షా, తమరిని కూడా మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. మేము ఇంతకు ముందే రిక్వెస్ట్ చేసినట్లుగా హౌస్ కమిటీని కానిస్టిట్యూట్ చేయడానికి చర్యలు తీసుకోమని కోరుతున్నాం .

మిస్టర్ స్పీకర్ : హౌస్ కమిటి కూడా త్వరలో కానిస్టిట్యూట్ అవుతుంది. Now, tea break for ten minutes.

**( The House then adjourned at 10.39 A.M. for tea break for ten minutes. )**

***********

(The House met at 11.08 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## లఘుచర్చ

## కడపజిల్లా వేంపల్లి మండలంలోని భూములను స్వాధీన పరచటం గురించి

MR. SPEAKER: As decided in the morning with regard to the issue raised we will have short discussion. It is 11.10 A.M now. We have about 2 ½ hours' time. I request all of you to speak keeping the time factor in view and try to ensure that the debate is completed itself.

(Interruptions)

With regard to allocation of time going by 11.10 A.M we have roughly 2 ½ hours. The Congress Party will get 15 minutes, TDP will get 20 minutes, TRS Party will get 10 minutes and the all the rest will get 5 minutes each. Who is speaking from TDP?

(Interruptions)

The Note is being circulated.
ఉ.11.10

మిస్టర్ స్పీకర్: ఈ రోజు ఇమ్మీడియేట్‌లీ చర్చ స్టార్ట్ చెయ్యాలని మీరు అడిగారు. చర్చ ఇప్పుడు స్టార్ట్ అవుతుంది. దానికి సంబంధించిన వివరాలు నోట్‌లో .......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అవునండీ! నిన్న నోట్ అవసరం లేదని చెప్పారు కదా! జనార్ధనరెడ్డి గారు! You didn't want the note yesterday. Now, the note is given and the Debate has started. Who will initiate discussion from TDP ?

(యం.ఐ.యం పార్టీకి చెందిన శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి చే అంతరాయం)

Telugu and Urdu copies will be given. Copies in English were circulated. Who is speaking from TDP? Janardhan Reddy Garu, are you speaking from TDP? Then, please begin.

డా.ఎన్.జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): సార్ 12.12.06 నాడు ముఖ్యమంత్రి గారు మీడియా ద్వారా మాట్లాడుతూ 618 ఎకరాలని క్లియర్‌గా చెప్పారు. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో 310.57 ఎకరాలు మాత్రమే ఉంది.

MR. SPEAKER: This is the statement made by the Government. దానిపై మీరు ఏమి చెప్పాలో చెప్పండి. They will reply.

డా.ఎన్.జనార్ధన రెడ్డి: సార్ 618 ఎకరాలని నేషనల్, ఇంటర్నేషనల్ మీడియా ద్వారా వచ్చింది. ఇప్పుడు 310.57 ఎకరాలు మాత్రమే అని ఉంది ఇక్కడ. దానిపై ముఖ్యమంత్రి గారిని వివరణ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు ! నిన్న, మొన్న you wanted a discussion immediately అని చెప్పారు. ఇప్పుడు డిస్కషన్ వచ్చింది. The Government has given a note. You please state as to what you have to say. At the end, Minister will reply to it. Whatever you have to state, మీకు అవకాశం వచ్చింది కాబట్టి మీరు మాట్లాడుతూ వివరణ ఇవ్వండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, ప్రభుత్వం తరపు నుండి స్టేట్‌మెంట్ టేబుల్ చేయడం జరిగింది. చర్చ కావాలని వారు కోరారు. చర్చకు మీరు అనుమతిచ్చారు. చెప్పమనండి! వారికి ఏ విషయాలు తెలుసో ఆ విషయాలు చెప్పమనండి. ప్రభుత్వం జవాబు చెబుతుంది. అవసరమైతే వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గారు ఏమైనా చెప్పాలనిపిస్తే వారు కూడా చెబుతారు.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మాకు ఒక అనుమానం ఉంది. ముఖ్యమంత్రి గారు 618 ఎకరాలని మొన్న స్పష్టంగా చెప్పారు. ఇక్కడ 310 అని వచ్చింది. ఎక్కడ సరండర్ చేశారు ? సరండర్ అయితే ఏ రూల్ కోట్ చేశారు?

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, అక్కడున్న మొత్తం ఎక్స్‌టెంట్ 618 ఎకరాలు. ఆ 618 ఎకరాలలో 310 ఎకరాలు సరండర్ చేసినట్లు చెప్పాను. 618 ఎకరాలు మొత్తం ఎక్స్‌టెంట్. ఆ రోజు పేపర్స్‌లో వచ్చిన దానిని చూసి నాకు కూడా తెలియక చెప్పాను. మొత్తం ఎక్స్‌టెంట్ 618 ఎకరాలు సరండర్ చేసింది 310 ఎకరాలు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారు! మీరు చర్చలో పార్టిసిపేట్ అవ్వాలనుకుంటే మీరు స్టార్ట్ చెయ్యండి. You want to have a discussion అని చెప్పారు. Please continue the discussion.

(INTERRUPTIONS CONTINUED)

What is that you want? మీరు చర్చ కావాలంటే చర్చకు అలవ్ చేస్తాను.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారికి కావలసినటువంటి వ్యవధి తీసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. రెండవది ఏమిటంటే, అసలు నిన్న మొదలైనప్పటి నుండి వెంటనే, రైట్ నౌ, ఇమ్మీడియేట్‌లీ అనంటే బహుశ: వారి దగ్గర సమాచారం ఉందనుకున్నాము. కాని, ఏమి లేకుండా హౌస్‌లోకి వచ్చారు.

అధ్యక్షా, పెద్దలు నర్సింహారెడ్డి గారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిచ్చారు, డిస్కషన్ కావాలని ఇచ్చారు. ఇప్పుడేమో మేమెందుకు డిస్కషన్ అడిగామని అంటున్నారు.

నర్సింహారెడ్డి గారు! మీ అడ్జర్న్‌మెంట్‌మోషన్ తియ్యండి ఏముందో? అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఏమి చెప్పారు, ఇప్పుడేమి మాట్లాడుతున్నారు? సార్, చిన్నప్పుడు గోళి కాయలు ఆడేటప్పుడు తొండి ఆట అనేవారు, అలా ఉంది. ఇది ఎట్లా అండి? ఈ విధంగా శాసనసభను గోళి కాయల క్రింద మారుస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు ఇమ్మీడియేట్‌గా చర్చ కావాలన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గవర్నమెంట్ తరపున ఇచ్చిన నోట్‌లో, మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దాంట్లో చాలా వేరియేషన్ కనపడింది. వాస్తవాలు చెప్పవలసిన అవసరం ఉంది. 12.12.06 నాడు ముఖ్యమంత్రి గారు పది గంటలకు మాట్లాడారు. ఈ భూములు కొనే కార్యక్రమం 1977లో మొదలయ్యిందనుకుంట. దాదాపు 700 ఎకరాలు మా కుటుంబసభ్యుల పేరున ఉన్నాయి, కొంత కంపెనీ పేరుతో ఉంది, కొన్ని ఇండివీడ్యువల్ పేరుతో ఉన్నాయి, ఇవన్నీ ఈ మధ్య కాలంలో డీటెయిల్డ్‌గా అనలైజ్ చేయించామని చెప్పారు. ఇక్కడ చూస్తే 310 ఎకరాలు చూపించారు. 700 ఎకరాలలో మూడు వందల ఎకరాలు పోతే సుమారు 390 ఎకరాలు ఉంది. ఆ ల్యాండ్ ఫారెస్ట్ ల్యాండా, గవర్నమెంట్ ల్యాండా అక్కడ ఎంత ల్యాండ్ ఉంది, వారు ఎంత సరెండర్ చేశారు అదే మాదిరిగా అసైన్డ్ ల్యాండ్ ఏ ల్యాండ్, ఆ డీటెయిల్స్ లేవు. రోశయ్య గారు చాలా గట్టిగా అరుస్తున్నారు. రోశయ్య గారు మీరు పెద్ద మనిషిగా ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్, గవర్నమెంట్ ఇచ్చిన సమాధానానికి పొంతన ఉందా అని అడుగుతున్నాను. ఈ ల్యాండ్ ఏ ల్యాండ్? అసైన్డ్ ల్యాండా? ఇది ఎక్కడ నుండి వచ్చింది,ఆ ల్యాండ్ సరండర్ చేశారా అనే వివరాలు చెప్పకుండా మీరు మాట్లాడండి అని అంటున్నారు. మేము మాట్లాడుతాము, మా దగ్గర ఆధారాలున్నాయి. ఏ స్టేట్‌మెంట్ ఇచ్చారు, ఏ భూములు ఇచ్చారు, ఏ ల్యాండ్ సరండర్ చేశారో ముఖ్యమంత్రిని చెప్పమనండి తరువాత మేము మాట్లాడుతాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చాలా కరెక్ట్‌గా చెప్పారు. ఇది ఉద్దేశ్యంలో పెట్టుకొని మొట్టమొదటి రోజు ప్రెస్ మీట్ పెట్టినప్పుడు ఇప్పటికిప్పుడే చర్చ జరగాలంటే అలా కాదండి వివరాలు సేకరించి ఇస్తాము అంటే నో అన్నారు. వారిని గుర్తుతెచ్చుకోమనండి, రికార్డ్ చూడమనండి. ఇమ్మీడియేట్‌గా జరగాలి అని అన్నారు.

బాబు గారు! మరొకరు ఎవరో మాట్లాడడం కాదు. మీ నోటి వెంటే, మీరక్కడ కూర్చొని రైట్ నౌ, ఇమ్మీడియేట్‌లీ అని మీరు అన్నారు.

అధ్యక్షా, మా దగ్గర ఉన్నటువంటి సమాచారం మేము ఇచ్చాము. వారి దగ్గర ఉన్నటువంటి సమాచారాన్ని వారిని బయట పెట్టమనండి. దీంట్లో క్లాసిఫికేషన్ కావాలంటే వారికి తెలియనిది కాదు. ఇంకా టైం పడుతుంది. ఆ టైం తీసుకోవాలి. ఆలస్యం చెయ్యకూడదనే అనుకున్నాము. మంగళవారం నాడు చర్చ పెట్టుకుందామని తమరు సూచించారు. వారి ఆదుర్ద చూసి శుక్రవారమే పెట్టుకుందామని నేను అన్నాను. శుక్రవారం దాకా కూడా ఆగకుండా చాలా తొందరగా ఉండి గవర్నమెంట్ కావాలని ఆలస్యం చేస్తుందనే భావనలో ఉండడం సరైన భావన కాదు. సమాచారం ఇచ్చాము. కమాన్ వారి దగ్గర ఉన్నటువంటి సమాచారం ఇవ్వమనండి లేదా వారు ఏమి మాట్లాడతారో మాట్లాడమనండి. కావలసిన సమయంలో ప్రతి మాటకు ప్రభుత్వం తగు సమయంలో వివరణ ఇస్తుంది. విచారణ చెయ్యవలసిన అంశం ఏమైనా ఉంటే .....

సార్ వారికి తెలుసు, నాకు తెలుసు, తమకు తెలుసు. నాకు కూడా పొలం ఉంది. ఏ డిమార్కేషన్ నెంబరో నేను స్ట్రెయిట్ అవే చెప్పగలనా? నాకు అరెకరమో, ఎకరమో ఉంది. ఆ ఎకరానికో, అరెకరానికో డిమార్కేషన్ నెంబర్ నేను చెప్పగలనా, ఎవరైనా చెప్పగలరా? కనుక మేము రీజనబుల్‌గా టైం కావాలని అడిగితే టైం ఇవ్వకుండా వెంటనే చర్చించాలని పట్టుబట్టడం న్యాయం కాదు. వారు మాట్లాడేది మాట్లాడమనండి. అసలు ఈ కాగితం వారికి హెల్ప్‌ఫుల్‌గా ఉండడానికి కొంతైనా సమాచారం ఇచ్చాము. అసలు కాగితంతో పనేముంది? కాగితం ఇవ్వకుండా చర్చించవచ్చు కదా! వారికి హెల్ప్‌ఫుల్‌గా ఉంటుందనే ఇచ్చాము, ఇది కూడా ఆధారం చేసుకొని మాట్లాడండి.
ఉ.11-20

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఇప్పుడు రోశయ్యగారు మాట్లాడినప్పుడు ఏ ల్యాండ్, ఇంకా ఎక్కువ టైం కావాలి, అందుకే మేం ఫ్రైడేకు అడిగామన్నారు. ఈ రోజు పేపర్లో వచ్చిన విషయం రాష్ట్రానికి అంతా తెలుసు. అందరు ఎమ్మార్వోలను యాక్టివేట్ చేసి అపోజిషన్ పార్టీలవారు ఏమి చేస్తున్నారో అది తెలుసుకుంటున్నారు తప్ప మీరు ఏ సమాచారమూ కలెక్ట్ చేయలేదు. అటువంటి పరిస్థితుల్లో మీరు ఉన్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌లో 700 ఎకరాలని ఇచ్చారు. ముఖ్యమంత్రిగారికి ఎటువంటి భూమి అనేది బాగా తెలుసు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు సరెండర్ చేస్తున్నానని చాలా స్పష్టంగా చెప్పిన తరువాత ఈ నోట్‌లో ఇచ్చిన దానిలో ఇది ఎటువంటి ల్యాండు, ఎక్కడ ఇచ్చారు. మొత్తం 700 ఎకరాలు ఏమైంది. ఇది అసైన్డ్ ల్యాండ్‌నా, లేకపోతే ఇంకొక ల్యాండ్‌నా, ఎండోమెంట్ ల్యాండ్‌నా, ఫారెస్ట్ ల్యాండ్‌నా ఏదీ చెప్పడంలేదు. మేం అందుకని ముఖ్యమంత్రిగారికి అన్నీ తెలుసు కాబట్టి ఆయనను వివరణ ఇవ్వమన్నాం . ఆయన పేపర్లో కూడా వివరణ ఇచ్చారు. ఆ వివరణనే ఇక్కడ ఇవ్వమనండి. ఆయన వివరణ ఇచ్చిన తరువాత ఆయా భూములు ఎక్కడెక్కడ చూపించారో, అవి ఏ చట్టం కింద ఉన్నాయో చెప్పమనండి. వారు చెప్పిన తరువాత మేం మాట్లాడతాం . రోశయ్య గారూ, ఇంకా కూడా ఎదురుదాడి చేయడం మాని వాస్తవాలు చెప్పండి. బుకాయించడం మంచిది కాదు.

శ్రీ కె.రోశయ్యః With due respect to our Honlble Opposition Leader I am submitting ఇది ఎదురుదాడి కాదు. మీరు లేవనెత్తిన అంశానికి జవాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నాం కానీ ఇలా అనడం

న్యాయం కాదు. మీరు ఆ మాట వాడవద్దు. ఎదురుదాడి ప్రశ్నే లేదు. మీరు అడిగిన దానికి సమాధానం చెప్పకపోతే చెప్పలేదని అంటారు. వెంటనే చెప్పాలంటే నాలుగు రోజులు ఆగమంటే కుదరదంటారు. సరే ఏమైనా కానివ్వండని ఉన్నటువంటి సమాచారం ఇస్తే కాదంటారు. ఒక వేళ ఇప్పుడే మాకు సమాచారమిచ్చారు, టైం కావాలంటే ఒకే. మీరు సజెస్ట్ చేసినట్లు ఫ్రైడే కావాలంటే పెట్టుకోండి. మాకు అభ్యంతరం లేదు. మీరు చదవడానికి సమయం కావాలి , ఏమైనా ఇంకా ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేసుకోవాలని మీరు అనుకుంటే ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. మామూలుగా మీరు శుక్రవారం అంటే శుక్రవారమైన రేపు పెట్టండి. మాకు అభ్యంతరమేమీ లేదు.

Mr.Speaker: Do you...........

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: Sir, One request to the Chair, not to any one. మేం రిక్వెస్ట్ చేస్తున్నాం . అంటే మనకు రెండురోజుల క్రితం ముఖ్యమంత్రిగారు 618 ఎకరాలుందని చెప్పారు కనుక మాకు ఇచ్చిన నోట్‌లో 310 ఎకరాలు ఉన్నది. కనుక furtherగా మనం డిబేట్‌లోకి వెళ్లే ముందు టోటల్‌గా ఎక్స్‌ప్లైన్ చేసి సభను enlighten చేస్తే, ఈ ఈ పరిస్థితుల్లో ఇక్కడిక్కడ ఉన్నాయని చెబితే దానిపైన డిబేట్ చేయవచ్చు. లేదని స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చారనుకోండి, లేదా అక్కరలేదు మీరు మాట్లాడండి అంటే మేము ప్రారంభిస్తాం . తరువాత చర్చకు సులభంగా ఉంటుందని మేం కోరుతున్నాను. వారు ఒక వేళ క్లారిఫికేషన్ ఇచ్చారనుకోండి, దానిమీద డిబేట్ చేయవచ్చు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః స్ట్రాటెజికల్‌గా, ఇన్‌టెన్షనల్‌గా, డెలిబరేట్‌గా తప్పుడు సమాచారమిచ్చే అలవాటు నాకు లేదు. మా ఇంటా వంటా లేదు. నాకెప్పుడూ అటువంటి అలవాటు లేదు. ఆ విధంగా ఎవరు అదే పనిగా ఇస్తామని చెప్పారో ఈ సభకు తెలుసు. రికార్డులలో ఉంది. ఆ రోజు నేను పొరపాటున 310 అనడానికి బదులుగా 610 అన్నాను. సభకు ఇచ్చినది authenticated information. అక్కడున్న మొత్తం విస్తీర్ణం 610 ఎకరాలని ఆ రోజు చాలా క్లియర్‌గా చెప్పాను. ఇంకా దాదాపు 100, 140 ఎకరాలు మా కుటుంబానికి సంబంధించిన భూమి ఇంకా అక్కడ ఉంది . అక్కడ ఉన్న మొత్తం విస్తీర్ణం దాదాపు 618 ఎకరాలు. మా కుటుంబానికి, మా బంధువులకు సంబంధించి genuineగా ఏవిధంగానూ అనగా 1905 చట్టానికి సంబంధించిన రీసెటిల్‌మెంట్ రిజిస్టర్ ప్రకారం చూసినా కూడా అన్ని విధాల అర్హత ఉండి ఉంచుకోదగ్గ భూమి ఇంకా 100, 140 ఎకరాల వరకు ఉంది. సరెండర్ చేసిన భూమి పొరపాటుగా 610 ఎకరాలు అన్నాను. అది 610 ఎకరాలు కాదు 310 ఎకరాలు. Totally surrounded by forest. అడవి మధ్యలో ఒక్క సెంటు కూడా అడవికి చెందిన భూమి ఆక్రమణ కాకుండా 618 ఎకరాలుంది. ఈ 618 ఎకరాలలో దాదాపు 318 ఎకరాలు సరెండర్ చేసిన భూమి అయితే మరొక 120, 140 ఎకరాలు మా కుటుంబానికి సంబంధించిన ఉన్న భూమి, అక్కడ ఉన్న మొత్తం భూమి 618 ఎకరాల 8 సెంట్లు. అందులో పట్టా ల్యాండ్ 123 ఎకరాలు. నేను సరెండర్ చేసినంది 310 ఎకరాలైతే ఇంకా వేరే వారికి సంబంధించిన అసైన్డ్ ల్యాండ్, న్యాయంగా అనుభవించుచున్నవారి ఆధీనంలో మరొక 50 ఎకరాలున్నది. ఇది కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ వేస్ట్ ల్యాండ్ 69.33 ఎకరాలుంది. ఇది కాక ఇంకా అక్కడే దేవాలయ భూమి ఆరు ఎకరాల 94 సెంట్లు ఉంది. రాస్తా పోరంబోకు ఏడెకరాల ఎనబై సెంట్లు ఉంది. ట్యాంకుకు సంబంధించిన ల్యాండ్ 45.52 ఎకరాలు ఉంది. మొత్తం కలిపి 614.07 సెంట్లు. ఈ భూమి చుట్టూ మొత్తం అడవి ఉంది.

Mr.Speaker: Now...... మీకు అవకాశం ఇచ్చినపుడు మీరు మాట్లాడండి. you want.... what is this........ చర్చ మొదలైన తర్వాత మంత్రిగారు వివరణ ఇస్తారు. ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేశారు.

(అంతరాయం)

మీకు నోటు ఇవ్వబడింది. Chief Minister has... ఇప్పుడు డిస్కషన్ మొదలవుతుంది. డిస్కషన్ మొదలైన తరువాత మీరు టేకప్ చేయవచ్చు. ఈ విషయాన్ని చర్చించడానికి మీరు సీరియస్‌గా ఉండాలి. చర్చ కొనసాగించాలంటే మీరు ఈ విధంగా చేయడం పద్ధతి కాదు. మీరు మీ సీట్లలో కూర్చోండి.

**ఉ 11.30**

మిస్టర్ స్పీకర్:- I request everyone. మీరు అంతా దయచేసి అర్థం చేసుకోవాలి. మీరు నిన్నా, ఈ రోజు రెండు రోజులూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఇచ్చిన తరువాత దీనిపైన చర్చ పెడతాను అన్నాను. చెప్పిన తరువాత గవర్నమెంట్ ముందుకు వచ్చి Friday అన్నారు. మీరు లేదు ఈ రోజే కావాలన్నారు. గవర్నమెంట్ అంగీరించారు. అంగీకరించి Government have given a note on this. మీరు ఈ నోట్ పైన చర్చించండి. or if you want some more time to go through the note, then we will take it up Friday. So, all this is there. ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేశారు. దీని పైన మళ్లీ గవర్నమెంట్ కూడా చెప్పింది. Nothing more on this.

(అంతరాయం)

దానిలో ఏమీ లేదు. It is upto you to start discussion. ఇంకా ఏమైనా ఉంటే మీరు చెప్పండి.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారో మీకు అర్థం అయిందా? మాకైతే ఏమీ అర్థం కావడం లేదు.

(అంతరాయం)

MR. SPEAKER: ఔనండీ. You kindly go through the note. మీరు చదవండి. నోట్. డిస్కషన్ కావాలన్నారు. చర్చ కావాలన్నారు. నోట్ కూడా అవసరం లేదు అన్నారు నిన్న. It has been promised. మీరు చర్చించండి. If you are serious on the discussion, then we will continue.

(అంతరాయం)

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి టి.ఆర్.ఎస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం. రెండు పార్టీల మధ్య వాగ్వివాదం)

మిస్టర్ స్పీకర్:- నర్సింహా రెడ్డి గారు, హరీష్‌రావు గారు మీరు కూర్చోండి. Please take your seats.

(అంతరాయం)

ఏమిటండీ ఇప్పుడు ఇది? మీకు చర్చ కావాలా? ఒక్క నిముషం మాట్లాడడం కావాలా? లైన్‌గా వస్తున్నారు ఇట్లా? మెయిన్ అపోజిషన్ మాట్లాడతారు. ఆ తరువాత మీరు మాట్లాడండి. మీరు మాట్లాడినప్పుడు If you have any objection, then raise the same during the time of meeting.

(అంతరాయం)

అందరూ కూర్చోండి. Please resume your seats.

(అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats. దివాకర రావు గారు కూర్చోండి.. చర్చ స్టార్ట్ కాబోతున్నది.

(అంతరాయం)

I request all the Members to kindly resume their seats. ఇమీడియట్‌గా చర్చ టేకప్ చేస్తున్నాము.

(అంతరాయం)

హ రీష్ రావు గారూ ప్లీజ్ resume your seat. You are the second speaker. హరీష్ రావు గారూ తెలుగు దేశం పార్టీ తరువాత మీరే మాట్లాడతారు. Then you can raise all the points.

(అంతరాయం)

డా. జి. విజయరామా రావు:- ఒక్క నిముషం క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- టి.డి. పి చర్చ స్టార్ చేస్తుంది. ఆ తరువాత టి.ఆర్.ఎస్.. ఆ తరువాత మిగతా పార్టీలు మాట్లాడతాయి. Please cooperate.

(అంతరాయం)

డా.. జి. విజయరామారావు:- చర్చకు ముందు క్లారిఫికేషన్స్‌కు మీరు వారికి అవకాశం ఇచ్చారు. మరి మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్:- ఔనండీ. వాళ్లనే స్టార్ట్ చేయమని చెప్పాను నేను. వారి అవకాశం ఇది. వారు మాట్లాడిన తరువాత మీరే టి. ఆర్.ఎస్ ఉంటారు. ఆ తరువాత మిగతా వారు ఉంటారు. If you have anything to add on that, you can do it then.

(అంతరాయం)

డా. జి. విజయరామా రావు:- వేరే వారికి అవకాశం ఇచ్చారు. మాకు ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్:- సెకండ్ పార్టీ మీరే. Please, who will initiate now. మీరు ఎవరు డిస్కస్ చేస్తున్నారు.

(అంతరాయం)

What is this Vijayarama Rao garu?

డా. జి. విజయరామారావు:– మీరు మాకు మైకు ఇచ్చి మళ్లీ తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఔనండీ. ఇప్పుడు the record has been set straight. మినిస్టర్ గారు క్లారిఫై చేశారు.

(అంతరాయం)

విజయరామా రావు గారు మీకు నేను ఏమి చెబుతున్నాను.? After Telugu Desam Party, next speaker మీరే ఉంటారు. మళ్లీ ఇట్లా వస్తుంది. ఇది నార్మల్ ప్రాక్టీస్. Whatever you want to say you can say during the time of discussion. Then you will be given an opportunity to speak. First, let them start the discussion.

(అంతరాయం)

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్):– మాకు మైకు ఇచ్చి మళ్లీ తీసేసుకున్నారు.

MR. SPEAKER: Please make your point Vijayarama Rao garu.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచీ నో నో అన్న కేకలు)

మల్‌రెడ్డి రంగారెడ్డి గారూ కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి: You name them.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఏమిటండీ? మీరు అంతా ఇప్పుడు చర్చ కావాలి అన్నారు. చర్చ ఎలౌ అయిన తరువాత ఇప్పుడు ఇది ఏమిటి? ఇది బాగుండదు. You want it today. The Government have agreed for that. Further, ఏమి కావాలి?

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:– వారిని ఎలా ఎలౌ చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి. First, resume your seats. ఒక్క నిముషం మీరు కూర్చోండి.

(Interruptions)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, మీరు టిడిపి ని మాట్లాడమని 25 నిముషాలు అయింది. ఇంకా ఎంతసేపు వెయిట్ చేస్తారు? వారి దగ్గర పాయింట్స్ లేవు మాట్లాడేదానికి అంటే మేము ఏమీ చేయలేము. వారు డిస్కషన్ కావాలంటే....Let them have the discussion. 25 నిముషాలు అయింది వారు ఇంకా ఎందుకు మాట్లాడడం లేదు?

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- స్పీకర్ సర్. చిన్న క్లారిఫికేషన్. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమాధానం చెప్పాలి. దొంగతనం చేసిన వాళ్లే దొంగ దొంగ అని అరిచే విధంగా మాట్లాడడం పద్ధతి కాదు.

(Interruptions from Treasury Benches)

ఏమంటే ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారు సభలో అబద్ధం ఆడడం అన్నది మా ఇంటా వంటా లేదు, మేము చాలా నిజాయతీగా ఉంటాము అన్నారు. చర్చ జరగడానికి ముందు ముఖ్యమంత్రి గారిని చిన్న క్లారిఫికేషన్ ఏమడుగుతున్నామంటే వారు ఎమ్.ఎల్.గా నామినేషన్ వేసినప్పుడు ఈ భూమి వివరాలు ఎక్కడ చూపించారు?

MR. SPEAKER : Kindly confine to the subject.

శ్రీ టి. హరీష్ రావు:- ముఖ్యమంత్రి గారు ఎమ్.ఎల్.ఏగా పోటీ చేసినప్పుడు వారు ఎందుకు ----

(అంతరాయం)

MR.SPEAKER: When you would be allowed to participate in the discussion, then itself you can take up all these things. Whatever you want to say, you can say it then. You can say at the time of discussion. You will be given an opportunity to speak. హరీష్ రావు గారూ నేను ఏమి చెప్పాను? ఇప్పుడు దాని మీద క్లారిఫికేషన్ ఏమిటి? మీకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు చెబుతారు. ఇప్పుడు సభలో చర్చ జరిగేటప్పుడు మీరు సభా రూల్సు కూడా కొంచెం అవగాహన చేసుకోవాలి. షార్ట్ డిస్కషన్ ఎలా చేసినప్పుడు షార్ట్ డిస్కషన్ మాట్లాడిన తరువాత దానిలో మీకు రిప్లయ్ వస్తుంది. నా దగ్గర సమాచారం ఉంది, ఇప్పుడే ఇవ్వాలి అంటే అట్లా జరగదు. ఇక్కడ కొన్ని సంప్రదాయాలు ఉంటాయి. Yes, somebody Telugu Desam Party has to initiate the debate. మీరు మాట్లాడే సమయంలో whatever you want say, you can say it then.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల):- అధ్యక్షా .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మాకు మీరు రూల్సు గురించి చెప్పారు. మేము అడిగింది - ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్‌లో నేను లీగల్‌గా ఎగ్జామిన్ చేశాను. ఒకటికి రెండు సార్లు చేశాను. లీగల్‌గా ఎక్జామిన్ చేసిన మీదట ఇవన్నీ చట్టవిరుద్ధంగా ఉన్నాయనే ఉద్దేశ్యంతో ఇవన్ని సరెండర్ చేశామని 700 ఎకరాలు అనే చెప్పారు. ఇప్పుడు 310 ఎకరాలు అని ఇచ్చారు. ఇప్పుడే ముఖ్యమంత్రి గారు నాకు అబద్ధాలు చెప్పడం చేతకాదు, అసత్యాలు చెప్పలేదు అన్నీ వాస్తవాలే అన్నారు. 614 ఎకరాలు అంటే అది మీ ఎస్టేట్‌లో ఉందా? ఇప్పుడు కూడా చెప్పారు 614 అని. ఆ డీటెయిల్స్ ఏమిటి?

ఉ.11.40

ఆ డిటెయిల్స్ ఏమిటి? దేని మీద చర్చ చేస్తున్నాము. ఏ యిన్‌ఫర్మేషన్ యిస్తే ఆ యిన్‌ఫర్మేషన్ కాదు. ఫ్లోర్ లీడర్స్ అందరం ఆలోచిస్తున్నాము. హోల్డింగ్ గురించి చెప్పలేదు. ఎవరి పేరుతో వుందో, టోటల్ ఎస్టేట్ ఎంతో చెప్పలేదు. 310 ఎకరాలు అని చెప్పి సమగ్రంగా సమాచారం యివ్వకుండా తప్పించుకొనిపోవాలని చూడడం కరెక్ట్ కాదు. ప్రభుత్వం సరియగు సమాచారం యిచ్చిందా లేదా అనేది సభాపతిగా మీరు

ఆలోచించాలి. బయట యిన్ఫర్మేషన్ యిక్కడ యివ్వకపోతే, కాంట్రాడిక్టరీగా వుంటే అడిగే అధికారం మీకు వుందా, లేదా? అదే విషయం సభ్యులు అడిగారు. రూల్స్ తెలియవు అని మీరు మాట్లాడడం కరెక్ట్ కాదు.

MR. SPEAKER: It is not the way. It is wrong and I made it clar. కావలసిన యిన్ఫర్మేషన్‌తో ఫ్రైడే చర్చ పెడతామని చెప్పాను. బిఏసిలో యిన్ఫర్మేషన్ లేకపోయినా we will start the debate అని చెప్పారు. వీరు మాట్లాడుతూ కౌంటర్ పాయింట్స్ రెయిజ్ చేశారు. After the end the Minister will reply. ఇంకా యిబ్బంది ఏమి వుంది?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మొట్టమొదటి నుండి, ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం సమాచారం యివ్వండి, దాని మీద డిస్కషన్ చేస్తాము అని ఏ స్టేజ్‌లో కూడా చెప్పలేదు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు వారు సరండర్ చేసిన భూముల వివరాలు యిచ్చారు. ఇప్పుడే ప్రతిపక్షనాయకులు ఒక మాట అన్నారు. టివి ఛానల్స్‌లో 610 ఎకరాలు అని చెప్పినట్లుగా వారు పేర్కొన్నారు. వారు దానికి సవరణ చెప్పారు. అనేకమైన రూల్స్ వున్నాయి చట్టసభల్లో. బయట పత్రికల్లో వచ్చింది బేసిస్ కాదు. అధికార పూర్వకంగా యిక్కడ యిచ్చారు. అసలు యిది మీకు ఎందుకు అంటున్నా. ఇది మీకు అక్కరలేదండీ. *★★ చూడకండి. మీ దగ్గరున్న సమాచారం చెప్పండి. ఇది ఎందుకు మీకు? ఇది ఎప్పుడు అంటే మీరు పెట్టిన సమాచారానికి అదనంగా కావాలంటే దీన్ని ఉపయోగించుకోండి. మొదటి మాటే మాట్లాడకుండా కాగితం, కాగితం అంటారు. మీరు ఎప్పుడైనా కాగితం వివరాలు అడిగారా? గవర్నమెంట్ ఆఫర్ చేసింది మీకు హెల్ప్‌ఫుల్‌గా వుండడానికి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: వారు ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ కె. రోశయ్య: నువ్వు మర్యాద నేర్చుకో. అధ్యక్షా, మీరు మర్యాద నేర్పాలి. ఎన్నిసార్లు మీరు 'ఛీ' కొట్టినా మర్యాద నేర్చుకోని పెద్దమనిషి, మర్యాద అనేది తెలియని పెద్దమనిషి . మీరు కరెక్ట్ చేయాలి. ఇలాంటి వారు ఈ శాసనసభలో కూర్చోవడానికి కూడా అర్హత లేని వారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

( డాక్టర్ యన్. జనార్దన రెడ్డి నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: వారు అడిగిన దానికి ఆయన క్లారిఫై చేశారు. ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటి? రాజేశ్వరరావు గారూ, మాట్లాడండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా,

( డాక్టర్ యన్. జనార్దన రెడ్డి నుండి యింటరప్షన్స్ )

* Expunged as ordered by the Chair

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఎట్లా బెదిరిస్తున్నాడో కూర్చొని. ( ఆయన తన కుడి చేతి చూపుడు వేలుని చూపిస్తూ) ఇట్లా , ఇట్లా అంటున్నాడు చేతిని. ★★

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఇది ఏమిటి? ఇది పద్ధతేనా?

**MR. SPEAKER: All these matters will not go on record. The allegations and counter allegations will not go on record.** మినిస్టర్ గారూ, కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సీట్లను ఒదిలి ముందుకు వచ్చారు )

( శ్రీ యన్. దివాకరరావు నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ . All these gestures are not good. I am advising both the sides not to do that. Kindly do not instigate others. Rajeswara Rao Garu kindly continue your speech.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు )

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, ఇంత ఉద్విగ్న వాతావరణంలో , ఆవేశకావేషాలు చోటు చేసుకున్న సందర్భంలో, దురదృష్టవశాత్తు శాసనసభలో, శాసనసభా నాయకుడు, సాక్షాత్తు ముఖ్యమంత్రికి సంబంధించినటువంటి ఆస్థుల విషయం, చట్టవ్యతిరేకంగా కలిగియున్నారని వచ్చిన అభియోగం పైన వివరణతో చర్చించవలసిన అవసరం రావడం, బహుశా శాసనసభ చరిత్రలోనే, 50 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలోనే అపూర్వమైనది. ఈ పరిస్థితుల్లో శాసనసభలో చర్చనీయాంశంగా రావడం, చర్చలో పాల్గొనడం, సంతృప్తితో కూడిన పరిష్కారం రాని పరిస్థితులు కనబడుతూ వుండడం నిజంగా మన రాష్ట్రం యొక్కదురదృ ష్టం తప్ప ఏవిధంగాను సమర్థించుకోవడానికి వీలులేదు. అధ్యక్షా , నాకు తెలుసు. నాకంటే ఎక్కువ యువ రక్తం కలవారు నన్ను మాట్లాడకుండా చేయడానికి , అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేయవచ్చు. కానీ ఈ ప్రయత్నాల మధ్య మీ లాంటి యువకుల ఆధ్వర్యంలో , ముఖ్యమంత్రిగారికి అధికార బాధ్యతల మధ్య నా మాటలు వినిపించుకునే సహనం వారికి భగవంతుడు ప్రసాదించాలని కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఒక ఆధారం సంపాదించి మనం ఏదో ఒక విధంగా ఈ చర్చలకు సత్ఫలితాలు సాధించాలని కోరుకుంటూ మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇదివరకే చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు 700 ఎకరాల పై చిలుకు అని చెప్పి, 618 ఎకరాలు అని వివరణ యిచ్చిన తరువాత ఈనాడు శాసనసభలో కేవలం ఎసైన్‌మెంట్ ల్యాండ్ మాత్రమే 610 ఎకరాలు అని చెప్పడం వాస్తవాలకు పరస్పర విరుద్ధంగా వున్న పరిస్థితులు కనబడుతున్నాయి. పరస్పర విరుద్ధమైన విషయాలు ఈనాడు మనం చర్చిస్తే తేలవు. గౌరవ శాసనసభా వ్యవహారాల మాత్యులు చెప్పినట్లు ఇప్పటి పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడే అర్జెంట్‌గా చర్చకు వచ్చేటట్లుగా అన్ని వివరాలు కూలంకషంగా సాధించడానికి అవకాశం వుండకపోవచ్చు.

( ' మీరే అడిగారు ' అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

ఔను, మేమే అడిగాము. అడుగుతూ వున్నాము కూడా. అసలు ముఖ్యమంత్రిగారు తమ వద్ద చట్ట వ్యతిరేకంగా 618 ఎకరాల భూమి వుందని చెప్పగానే అందరికంటే ముందు విస్మయంతో, ఆశ్చర్యంతో కుంగిపోయిన వారిలో నేను కూడా ఒకడిని.

( ' ఆహా, ఓహో' అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

నేను ఆశ్చర్యపడ్డాను. మీకు ఆశ్చర్యం కలగకపోవచ్చు. ఏది ఏమయినప్పటికీ ఈనాడు ముఖ్యమంత్రిగారు చెప్పిన అంకెలు చూసినప్పుడు శాసనసభా వ్యవహారాల మాత్యులు చెప్పినట్లుగా క్రమంగా యింకా కొన్ని అంకెలు బయటకు వచ్చినా, కొన్ని చర్చించే అవకాశం వున్నప్పుడు చర్చిద్దాము. ఈ నాడు భూసంస్కరణల చట్టాలను గురించి నేను అందరికీ మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యానంతరం60 సంవత్సరాలు గడిచినా ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కూడా భూమి అనేది ప్రధానమైన ఉత్పత్తి సాధనం . 100 కోట్ల పైన వున్న జనాభాలో 45 కోట్ల నుండి 50 కోట్ల మంది సాక్షాత్తు రైతులైతే మరొక 20 కోట్ల నుండి 30 కోట్ల మంది అనుబంధ వ్యవసాయంలో వున్నారు. అంటే దేశ జనాభాలో 78 శాతం నుండి 80 శాతం వరకు దాదాపు వ్యవసాయం మీదనే ఆధారపడుతున్నారు. వారందరికీ భూమి మాత్రమే ఉత్పత్తి సాధనం . భూమి విలువ , భూమి యొక్క ప్రాధాన్యత మీ అందరికీ, మా అందరికీ కొత్తగా చెప్పనక్కరలేదు. భూమి లేని నిరుపేదలు, ఒక్కొక్క ఎకరం భూమిని సంపాదించడానికి ఎన్నెన్ని కష్టాలు పడ్డారో, ఎన్ని సంవత్సరాల తమ సంపాదనను కూడగట్టుకొని ఏవిధంగా ఎకరం, రెండు ఎకరాలు సంపాదించుకున్నారో, ఏవిధంగా తమ ఆస్థులు పెంచుకుంటూ , భూమిమీద ఆధారపడి బ్రతుకుతూ ఎన్ని కష్టాలు పడ్డారో మీకు కొత్తగా చెప్పనక్కరలేదు.

ఉ.11.50

అలాంటప్పుడు మన దేశంలో పెద్ద పెద్ద భూస్వాములు, స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ ప్రాంతంలో, హైదరాబాద్ సంస్థానంలో జమీందార్లు, జాగీరుదార్లు అదే విధంగా, ఆంధ్ర ప్రాంతంలో ముకసాదార్లు, జమీందార్లు, ఇనాందార్లు వందలు కాదు, వేలు కాదు, లక్షల ఎకరాల్ని ప్రక్కన పెట్టుకుని సామాన్య కష్ట జీవులకు, రైతులకు ఏ మాత్రం హక్కు లేకుండా వాళ్ల పొట్ట కొట్టి, వాళ్లను కేవలం వ్యవసాయ కూలీలుగా మార్చి, వారిని వెట్టి చాకిరీ చేసే కార్మికులుగా ఉపయోగించుకుని ఈ దేశంలో పేదరికాన్ని పెంచారు, దేశంలో మానవ హక్కులకు భంగం కల్గించారు. అదంతా చరిత్ర. నేను ఇప్పుడు దాని గురించి చెప్పనక్కర్లేదు. గుర్తు మాత్రమే చేస్తున్నాను. అయితే వాటికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ, స్వాతంత్ర్య పోరాటంలోనూ మన నాయకులు మహాత్మా గాంధీ మొదలుకొని, నెహ్రూగారు గాని, ఇక్కడ హైదరాబాద్ సంస్థానంలో గాని స్వాతంత్ర్యంతోపాటు, భూసమస్య కూడా పరిష్కారం కావాలని జమీందార్లు, జాగీరుదార్ల విధానం రద్దు కావాలని అనేకానేక త్యాగాలు చేశాము. అనేక పోరాటాలు చేశాము. అలాంటి మహోత్తమైనటువంటి, మహత్తరమైనటువంటి పోరాటాల్లో పాల్గొని అనేక కష్టాలు, నష్టాలు అనుభవించి, కటకటాలపాలైనప్పుడు ఈ శ్లేషంలో దేశంలో స్వాతంత్ర్యం సాధించడమే కాదు, భూసంస్కరణలు అమలు చేసుకున్న ఘనత ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలకు దక్కుతుంది. ఈ పక్షంలో ఉంటున్న పార్టీలే కాదు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా చాలా

మంది స్పష్టంగా ఈ పోరాటాల్లో పాల్గొని అనేక త్యాగాలు చేసి భూసంస్కరణలు సాధించుకున్నాము. లక్షలాది ఎకరాల భూమిని ఈ భూసంస్కరణల ద్వారా దున్నే వాడికే భూమి అనే నినాదం ఇచ్చి ఆంధ్రప్రదేశ్‌లోనే 40,50 లక్షల కౌలు రైతులందరికీ పట్టాలు ఇప్పించడమే కాకుండా, ఈనాటికీ కూడా పట్టాలు రాని కౌలు రైతుల కోసం పోరాడుతున్నాము. ఇది ప్రధానమైనటువంటి ఉత్పత్తి సాధనము. పదకొండవ పంచవర్ష ప్రణాళిక కొరకు నిన్న, మొన్న ముఖ్యమంత్రిగారితో సహా అందరితో చర్చించినపుడు ఇప్పటికీ కూడా భూమి ప్రధానమైన ఉత్పత్తి సాధనమని సంస్కరణలు చేపట్టాలని, సంస్కరణల ద్వారానే బలహీన, బడుగు, దళిత వర్గాల వారందరినీ సాధికారులను చేసి, వాళ్ల ఆస్థులు వాళ్లకు ఇచ్చి, ఉపకరణాలు అందచేసి, పెట్టుబడులు కూడా చౌకగా ఇచ్చి, వ్యవసాయంలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకుని వచ్చి, వ్యవసాయమే ప్రధానమైన సాధికారిక మార్గమని, అందరికీ స్వయం స్వావలంబన మార్గమని చెప్పడానికి ప్రయత్నించామే, దాని గురించి ఈనాడు నేను ప్రత్యేకించి గుర్తు చేస్తున్నాను. అటువంటి భూమి ఇవ్వాళ ఎక్కడ ఉన్నా, ఎవరి చేతిలో ఉన్నా, దానిని సాధ్యమైనంతవరకు వెలికి తీసి, చట్టానికి వ్యతిరేకంగా, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఎవరైనా దాచుకుంటే, తెలిసి దాచుకున్నా, తెలియక దాచుకున్నా, వెలికి తీసి, దున్నే వాడికే ఇచ్చే కర్తవ్యం మనందరి మీద ఉంది. దాని గురించి ఒకసారి గుర్తు మాత్రమే చేస్తున్నాను.

అధ్యక్షా, ఈవేళ నేను ఇంతకు ముందే చెప్పినట్లు, 618 కాదు, 310 ఎకరాలు కావచ్చు. ఇంకా వివరాలు వస్తే చర్చిస్తాము. కాని అగ్రికల్చరల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ 1973లో చేశామే, ఆ చట్టాన్ని అమలు పరచడంలో చాలా చాలా అన్యాయాలు జరిగాయి. అనేక ప్రభుత్వాలు వచ్చాయి. వాటన్నింటి గురించి చెప్పదలచుకోలేదు. ఏది ఏమైనప్పటికీ, నా బోటి వాళ్లు ముఖ్యంగా లెఫ్టిస్టు పార్టీ వాళ్లు చాలా ఆందోళనలు చేస్తున్నారు. చేశారు. చాలా మందిని పైకి తీసుకుని వచ్చాము. ఏది ఏమైనప్పటికీ అగ్రికల్చరల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కింద ఒక్క ఎకరం భూమైనా గాని సరెండర్ చేయకుండా ప్రభుత్వానికి తెలపకుండా వ్యక్తులు తమ యొక్క వ్యక్తిగత అధికారాన్ని గాని, డబ్బు బలం ద్వారా అయినా గాని, లంచగొండి అధికారుల్ని పట్టుకుని అయినా కాని భూముల్ని స్వాధీనం చేసుకుంటే, భూసంస్కరణల నుండి తప్పించుకుంటే మహా నేరమని చెప్పి, అగ్రికల్చరల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాల జైలు శిక్ష, రెండు వేల రూ.ల జరిమానా, లేక రండూ కలిపి అని చట్టంలో నమోదు చేసుకున్నాము. కేవలం చట్టబద్ధంగా నేరమే కాదు, సామాజిక పరంగా, సామాజిక అభివృద్ధిని కాంక్షించే రాజకీయ నాయకులుగా మనం ఆ నేరం చేస్తే క్షంతవ్యం కాని మహా నేరమని కూడా మనవి చేస్తున్నాను.

అదే విధంగా అసైన్‌మెంట్ యాక్ట్ ఉంది. డి.కే.టి. అంటారు. ప్రభుత్వం దగ్గర లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రిగారు, విమర్శలు ఏమైనప్పటికీ, ఒక పర్యాయం, రెండు పర్యాయాలు, మూడు పర్యాయలు ఈ భూములన్నింటిని బయటకు తీసుకుని వస్తామని, మిగులు భూముల్ని కూడా ప్రభుత్వం పంచిపెడుతుందని అన్నారు. ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవు. అయితే అందులో గ్రహపాట్లు, పొరపాట్లు ఉంటే, వాటి గురించి మాత్రమే చెపుతున్నాము. మీ ఆలోచన సక్రమమైనదే. భవిష్యత్తులో ఆ ప్రయత్నం చేయవలసిందే. అటువంటి సందర్భంలో ప్రభుత్వ భూములకు భూమి లేని నిరుపేదలకు మీరు పట్టాలు ఇస్తే, వాళ్లు కొన్నాళ్లు సేద్యం చేసుకుంటే, ఆ భూముల్ని కూడా కొనుగోలు చేసే కర్తవ్యం లేక కార్యక్రమం ఎవరు చేశారు అని కాదు, వందల వేల మంది స్వార్థపరులు చేశారు, భూస్వాములు చేశారు. కొంత మంది భూస్వాములయితే తమ జీతగాళ్ల పేరిట ప్రభుత్వ భూముల్నే పట్టా చేయించి తామే దున్నుకుంటున్నారు, తామే చేసుకుంటున్నారు. అలాంటి

పరిస్థితుల్లో  ఇటీవల మన రాష్ట్రంలో మన నాయకులు స్వయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి మీదే వచ్చిన ఈ అభియోగంలో ప్రభుత్వ భూములు, అసైన్డ్  భూములు, డికేటి భూములు దాదాపు 310 ఎకరాల్ని ప్రభుత్వానికి ఇచ్చేస్తున్నామంటున్నారు. అదొకటి. రెండవది, సీలింగ్ యాక్టే కాదు, డికేటి యాక్టే కాదు, ల్యాండ్స్ కాదు, ఫారెస్టు ల్యాండ్స్ కూడా స్వాధీనం చేస్తున్నారు. స్వాధీనం అంటే దురాక్రమణ చేసుకున్నారు. ఎలా దురాక్రమణ చేసుకుంటారో, ఎలా స్వాధీనం చేసుకుంటారో, అటువంటి కార్యక్రమం అంతా చాలా మంది భూస్వాములకు తెలుసు. ఆ యుక్తులు, కుయుక్తులు చేస్తూ వచ్చారు. ఆ యుక్తుల్లో ఫారెస్టు భూములు కూడా ఆక్రమించుకున్నారని అభియోగాలు  ఈ సందర్భంగా రావడం అత్యంత ఆశ్చర్యకరం. అంతేకాకుండా దేవా లయ భూముల్ని కూడా చాలామంది ఆక్రమించుకున్నారు. దానిమీది అసెంబ్లీలో చాలా చర్చలు జరిగా యి........

(బెల్ )

చర్చలు జరిగేటప్పుడు ప్రస్తావనకు వస్తున్న ప్రధాన భూసమస్య దేవాలయాలకు సంబంధించినది. సీలింగు భూముల గురించి, అసైన్డ్ భూముల గురించి చాలా తక్కువగా చర్చకు వచ్చాయి. దేవాలయాల భూముల గురించే ప్రధానంగా చర్చకు వచ్చాయి  అయితే పరిష్కారం చూపించలేకపోయామనుకోండి. ఏదో చర్చలు జరుగుతూ వస్తున్నాయి. కాబట్టి ఈ విధంగా మూడు, నాలుగు చట్టాలు ద్వారా పేద ప్రజలు, కష్ట జీవులు ఎవరైతే బతకాలని దున్నే వాళ్లకే భూములు ఇచ్చామో, వారికి ఈనాడు అటువంటి ఆస్కారం లేకుండా చేయడం అన్యాయం. పొరపాటు జరిగిందని అంటున్నాము. పొరపాటు జరిగితే, నేను ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. శాసనసభ్యులుగా మీరు గతంలో అనేకసార్లు పనిచేశారు. మీరు మొదటిసారి శాసనసభ్యులైనప్పటికే, నేను 10,15 సంవత్సరాలు శాసనసభ్యుడిగా అనుభవం గడించాను. చాలా సంతోషపడ్డాము. ఇలాంటి యువతరం రాజ్యాలు చేస్తున్నారు, రాచరికం చేస్తున్నారు అని సంతోష పడ్డాము. కాని ఈనాడు మా కుటుంబానికి ఇన్ని ఆస్థులు ఉన్నాయని, ఎన్నో చట్టాల్ని ఉల్లఘించి, ఇంత ఆస్థిని కూడబెట్టారనే అభియోగాలు వస్తున్న సందర్భంగా ఒకసారి పరిశీలించినపుడు, అర్థమయింది నాకు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను స్వయంగా సాక్ష్యాత్తు ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ విమర్శలు మీరు తట్టుకోగల్గుతారా? మీరు ఎమ్.ఎల్.ఏ.గా, ఎం.పి.గా, రాష్ట్ర మంత్రిగా, ప్రతిపక్షనాయకులుగా, ముఖ్యమంత్రిగా ఎన్ని ఉపన్యాసాలు చేశారు? ఎంతమందికి హితవు పలికారు? అందరికీ హితవు చెప్పేటటువంటి, అందరికీ శకునం చెప్పే బల్లి తానే కుడితిలో పడ్డట్లు, ఎందుకు పడ్డారు? తెలియదా మీకు? తెలియదు అనడానికి వీల్లేదు. తెలియలేదని ఎవరైనా గుండె మీద చేయి వేసుకుని చెప్పమనండి. ముఖ్యమంత్రిగా వారు ఎంతో అనుభవం గడించారు. ముఖ్యమంత్రిగా ఎన్నో చర్చల్లో పాల్గొని, ఎంతో మందికి సరైన మార్గాలు చూపించిన మీకు  తెలియకుండా జరిగింది అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ క్షంతవ్యం కాదు. అంతేకాదు, వారి నాయనగారు ఈ భూముల్ని కంపెనీ పేరు  మీద పెట్టుకుంటే కాపాడుకోవచ్చునని ఎవరో చెప్పితే, వారు నమ్మారని, మీరు  దానిని చూస్తూ కూర్చొన్నారని, దానిని ఈవేళ మమ్మల్ని నమ్మమని చెపుతున్నారు. నేను చేతులు జోడించి చెపుతున్నాను, ముఖ్యమంత్రిగారూ.

మ.12.00

ఇది ఎవరూ నమ్మడానికి, నమ్మించడానికి ఆస్కారం లేని విషయం. ఏ మాత్రం నమ్మడానికి వీలు లేదు. ఇది తెలిసి, కావాలని తెలిసి, రక్షింపబడటానికి వీలు లేని పరిస్థితులు వచ్చేక తప్పు కప్పిపుచ్చుకోడానికి ఆస్కారం లేని పరిస్థితులలోకి వచ్చేక మీరు ఇంకా అనేక రాజకీయ కారణాలతో  ఇతరులను నిందించే ముందు, ఇతరుల ముందు చర్చించే ముందు, ఇతరుల మీద అభియోగాలు మోపే ముందు  మీ మీద అభియోగాల నుంచి

తప్పించుకుందామని ఆ పని చేస్తే చేయ్యవచ్చును గాక. కాని నేను మనవి చేసేది, చట్టరీత్యా, నిబంధనల రీత్యా నేను మనవి చేసినవి 4 చట్టాలున్నాయి. వాటి వెలుతురులో స్పష్టంగా మీరు నేరస్థులు. నిందితులు. చట్టంలో స్పష్టంగా 2 ఏళ్లు శిక్ష విధించారు. స్పష్టంగా రూ.2 వేలు జుల్మానా విధించారు. 4 చట్టాలున్నాయి. తెలియకుండా చేస్తే, నాకు తెలియదు అంటే, ignorance of law is no excuse. అంటే చట్టం నాకు తెలియదు అని చెప్పడం ఏ మాత్రం క్షమించడానికి వీలులేదు. మీకు తెలిసే చేశారు. కావాలని కప్పిపుచ్చుకుంటున్నారు. కాని అది సాధ్యపడని పరిస్థితులలో విధి లేక, గతి లేక ఒక స్పష్టమైన నిర్ణయంతో ఆ విధంగా మీరు బయటకు వచ్చారు, సంతోషమే గాని, చట్టాన్నుంచి తప్పించుకోడానికి లేదు.

మీరు చెబుతూ వుంటారు కదా. మేము వింటూ వుంటాము. మీ లాంటి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారి కాలంలో చర్చించినపుడు చట్టం తన పని తాను చేసుకుంటుందని చెప్పి, బస్సుల జాతీయాకరణ కేసులో హైకోర్టు జడ్జిమెంటులో ముఖ్యమంత్రి గారికి ఏదో కొంత స్వార్థం ఉన్నట్లు అర్థం అవుతోందని, గోచరిస్తోందని అన్న మాత్రానికే వారు రాజీనామా పెట్టి, ఇంటి వద్ద కూర్చున్నారు. నేను ఒక రిప్రజెంటేషనుతో వారింటికి వెడితే, సంజీవరెడ్డి గారు, '' చూశావా, ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బెల్లం చుట్టూ ఈగలు ముసిరినట్లు ముసిరారు, ఈ రోజు నా ఇంటి ముందు ఎవరూ లేరు '' అన్నారు. అవును. ఈ అధికారం అనేది దారుణమైనది. ఘోరమైనది. ఆ విధంగా ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. కేవలం అనుమానం మీదనే ముఖ్యమంత్రి గారు అప్పుడు రాజీనామా చేశారు. నేను మనవి చేస్తున్నాను, ఈ వేళ ముఖ్యమంత్రి గారు .. ..

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి. Please complete.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, నాకు తెలుసు నాకు ఎక్కువ సమయం లేదని. ఎక్కువగా చెప్పడానికి వివరాలు కూడ లేవు. చర్చించే సమయం వస్తే వారే చర్చిస్తారు. ఈ ఘన కార్యాన్ని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తే, ' మా ముఖ్యమంత్రి గారు మరొక భూదాన యజ్ఞం చేసిన వినోభాభావే ' అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నట్లు పత్రికలలో చూశాను. కమ్యూనిస్టులు సాయుధ దళాలను పెట్టి భూస్వాములు భూములు ఆక్రమించిన భూములను పంపకం చేస్తూవుంటే, గాంధీ గారి సిద్ధాంతాలను అనుసరించి, ఇంటింటికి వెళ్లి భూస్వాముల వద్ద నుంచి వందలు, వేల ఎకరాల భూములను సంపాదించి, కమ్యూనిస్టులకు ప్రత్యామ్నాయంగా దేశంలో కాంగ్రెసు పార్టీ ఒరిజినల్ సిద్ధాంతాల ప్రకారం సమ సమాజం కోసం ప్రయత్నం చేయడానికి కంకణం కట్టుకునే పెద్ద ప్రయత్నం చేసిన మహాఋషి, రాజఋషి . చట్టాలను ధిక్కరించి, తల వంచుకోవలసిన మనం ఈ వేళ వినోభాభావేతో పోల్చుకోవడమా? వినోభాభావేతో పోల్చుకోడానికి ఏ మాత్రం ఆస్కారం లేదు.

మీరు అనేక ఘన కార్యాలు చేయగలుగుతారు. చేయండి. సాహసంతో పని చేయండి. తప్పులు చేస్తారు మానవులు. కాని ఆ తప్పులను అర్థం చేసుకుని గుణపాఠం నేర్చుకుని సమాజంలో రాష్ట్రానికి అంకితభావంతో సేవ చేస్తూ ముందుకుపోతే చేసిన తప్పులను అందరూ మరిచిపోతారు. కీర్తిస్తారు. వారు తప్పకుండా మీ వెంట ఉంటారు. కాని ఈ వేళ తప్పించుకోడానికి, సమర్థించుకోడానికి వ్యక్తిగతంగా గాని, పార్టీ రీత్యా గాని ఏమాత్రం చేసినా అది క్షమించడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎవిడెన్సు యాక్టులో స్పష్టంగా ఉంది. ఎవరిపైన అయినా నేరారోపణ వస్తే, ఆరోపణ రుజువు అయ్యే వరకు శిక్ష వేసే అవకాశం లేదు. ఈ వేళ ముఖ్యమంత్రి గారి మీద ఆరోపణే కాదు. వారే స్వయంగా అడ్మిట్ చేశారు. అది 600 ఎకరాలో, 618 ఎకరాలో, 310 ఎకరాలో ఎంతైనా కావచ్చును. అంకెలతో శిక్షకు సంబంధం లేదు. ఒక్క ఎకరం దురాక్రమణ చేసినా శిక్ష శిక్షే. అందుకే ఈ వేళ దీనికి శిక్ష అనుభవించడం నైతిక బాధ్యత. నైతికంగా చాలా మంది పొరబాట్లు చేస్తారు. ఈవేళ మనం రాజ్యాంగ పరిధిలో ఉన్నాం.

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, మీరు స్పీకరుగా ఉన్నారు. వారు ముఖ్యమంత్రిగా, సభా నాయకులుగా ఉన్నారు. మరొకరు అధ్యక్షులుగా ఉన్నారు. ఈ వేళ రాజ్యాంగబద్ధమైన అధికారంలో ఉన్న వాళ్లు, రాజ్యాంగబద్ధంగా ఉన్నవాళ్లు ఏ పరిస్థితులలోనూ కూడా ఏ చిన్న పొరబాటు చేసినా ....

( గౌ. సభ్యులు శ్రీ కొమిరెడ్డి రాములు నుంచి అంతరాయం)

ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, మీరు అడ్మిట్ చేశారు కాబట్టి చట్ట ప్రకారం మీరు నేరస్థులే. ఆ నేరానికి శిక్ష విధించవలసి ఉంటుందని శాస్త్రంలో ఉంది. విధిస్తారా విధించరా అనేది కాదు. ఇది వరకు దేశంలో నేరగాళ్లు రాజకీయాలలోకి వస్తున్నారు, రాజకీయాలు నేరమయమైపోతున్నాయని చెబుతున్నపుడు, ఈ నేరానికి స్వయంగా శిక్ష విధించుకోండి. మీ పార్టీ బలోపేతంగా ఉంది. మీరే ఎన్నిక కావచ్చును. కాని సూత్రబద్ధంగా, న్యాయబద్ధంగా, నీతి శాస్త్ర బద్ధంగా on the grounds of propriety and morality, I demand you to resign forthwith and go to the people.

డా. జి. విజయరామారావు : స్పీకర్ సార్, పెద్దలు రాజేశ్వర రావు గారు మాట్లాడుతూ, భూమి అనేది ఉత్పత్తి సాధనం అన్నారు. ఆ సాధనం ద్వారా జాతీయాదాయం సమకూరాలి. భూమి ఎవరి వద్ద ఉండాలి? ఎవరైతే ఉత్పత్తి చేసి, ఈ జాతీయాదాయంలో భాగస్వాములు అవుతారో, ఎవరైతే భూమి నుంచి తిండి గింజలు పండించి సమాజానికి తిండి పెట్టగలిగిన వ్యక్తులు అవుతారో, ఎవరు నిరంతంగా నిర్విరామంగా కష్టపడి పంట పండించగలిగిన వ్యక్తులో వారి చేతులలో భూమి ఉండాలి సార్. దురదృష్టవశాత్తు మన దేశంలో మొదటి నుంచి, అనేక పార్టీలు అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి సామాజిక రాజకీయ రంగాలలో వారి అస్తిత్వాన్ని కొనసాగించడానికి, ఈ భూమిని నిరుపేదలకు పంచే పార్టీ మాదేనని, దున్నేవాడికి ఇప్పించగలిగిన పార్టీ మాదేనని, భూమిలేని నిరుపేదలకు మేమే బంధువులమని, అవతలి పార్టీ వారు కాదని, నిరంతరంగా నిర్విరామంగా 50 సంవత్సరాల నుంచి ఈ దేశంలో భూమిలేని నిరుపేదలను, వ్యవసాయ కూలీలను దోపిడీ చేస్తున్న రాజకీయ పార్టీలు గాని, ధనిక వర్గాలు గాని, పారిశ్రామికవేత్తలు గాని ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా భూమి కలిగి ఉంటే వాళ్లందరూ కూడా రాజ్యాంగబద్ధంగా చట్టానికి అనుకూలంగా ప్రాసిక్యూట్ చేయబడాలి. వారికి చట్టపరంగా శిక్ష పడాలి.

ఈ సందర్భంగా ఈ అంశాన్ని చర్చకు వచ్చే విధంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి గారికి, చర్చకు వచ్చేలా ప్రయత్నించిన అన్ని పక్షాలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఈ దేశంలో 1971-72 ప్రాంతంలో సీలింగు చట్టం, భూ పరిమితి చట్టం ఈ శాసన సభలో, అక్కడ పార్లమెంటులో చట్టాలు చేసిన తర్వాత వాటిని సమీక్షించి, చట్టాలు సక్రమంగా ఇంప్లిమెంటు అయ్యాయా లేదా? ప్రజాప్రాతినిధ్యం పేరు

మీద అందరూ చట్టానికి తూట్లు పొడిచారు. వాటిని నిర్వీర్యం చేశారు. అధికారంలో ఉన్న యంత్రాంగం, సమాజంలోని ధనికవర్గాలు, సంపన్న వర్గాలు అందరూ కలిసి ఈ సీలింగు చట్టాలను నిర్వీర్యం చేస్తూ వుంటే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రేక్షకులుగా చేసి, ఎన్నికలలో ఓట్లు దండుకునే విధంగా నిమగ్నమయ్యాయి.

మ . 12 . 10

ఈ రోజు చర్చ సందర్భంగా నిర్ణయాత్మకమైన భవిష్యత్తులో ఇలాంటి భూమిని ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా కూడగట్టుకునే అవకాశాలు సమీక్షించుకునే ఆలోచన ఈ గౌరవ శాసనసభకు ఇప్పుడైనా రావాలని ఆలోచించాలి . ఈ చర్చ తరువాత రాష్ట్రం మొత్తం మీద రాష్ట్రంలో రాజశేఖర రెడ్డిగారు, గౌరవ ముఖ్యమంత్రి గారే కాకుండా, ఈ పక్కన కొంతమంది, ఆ పక్కన కొంతమంది ఉన్నారు . మాకు సమాచారం అందుతున్నది ఏమిటంటే, రెండురోజుల నుండి ఎప్పుడైతే ఈ అంశం శాసనసభలో లేవనెత్తబడిందో, ప్రతిపక్షంలో ఉన్న అనేక సభ్యులపట్ల వారిపైన ఇల్లీగల్‌గా భూములున్నాయనే దానిపై పేపర్లో, వారి వైరివర్గాలు, భూ ఆక్రమణ అంశం లేవనెత్తబడిన వ్యక్తులు ఇంతకుముందు ఎంతమంది వున్నారు, వారికి సంబంధించిన వివరాలు ఆఘమేఘాలమీద రాత్రికి రాత్రి, సంబంధిత రెవిన్యూ అధికారులు, మండల అధికారులు, యంత్రాంగం వెంటపడి ఫోన్లుచేసి సమాచారం తెప్పిస్తున్నారని మాకు తెలిసింది . ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రిగారికి నేను మనవి చేసుకుంటున్నాను . మీకు వచ్చిన సమాచారం నిన్న మొన్న కానివ్వండి, లేదా రేపు ఎల్లుండి లేక తరువాతయినా, ఈ శాసనసభలో ఏ వ్యక్తి అయినా, చట్టానికి వ్యతిరేకంగా సీలింగ్ భూములను నిర్వీర్యపరుస్తూ, సిలింగ్ చట్టాలని అపహాస్యం చేసే విధంగా సీలింగ్ చట్టానికి వ్యతిరేకంగా ఎవరు భూములు సమాకుర్చుకున్నా చట్టానికి అనుకూలంగా ప్రభుత్వం దగ్గర ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే శిక్షించేవిధంగా సమాచారంతో బయటకు వస్తే ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను . ఒట్టి ఆరోపణలతో అవతలి వ్యక్తిమీద పత్రికలలో, బహిరంగ సభలలో ఆధారం లేకుండా ఆరోపణలు చేయడం కాదు . అధికార యంత్రాంగం మీ దగ్గర వుంది . సమాచారం సేకరించండి . ప్రతిపక్షంలో గానీ, స్వపక్షంలో గానీ , మిత్రపక్షంలో గానీ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి, చట్టానికి వ్యతిరేకంగా భూసేకరణ చేస్తే , నా వ్యక్తిగతమైన అభ్యర్థన ఏమిటంటే, రేపు, ఎల్లుండి తరువాత అలాంటివ్యక్తులు ప్రభుత్వదృష్టికి వస్తే సభముందు సమాచారం పెట్టి తద్వారా వారందరిని శిక్షించేందుకు ఈ శాసనసభ ముందుకు రావాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను .

ప్రధానమైన అంశం లోకి వస్తే ముఖ్యమంత్రిగారు స్వయంగా వారివద్ద ఉన్న మిగులుభూములు, ఎసైన్డ్ భూములు, కుటుంబానికి సంబంధించిన భూములు రెండురోజుల క్రితం మీడియా వర్గాల ముందు బహిర్గతం చేశారు . ఈ సందర్భంగా అనేక రాజకీయపార్టీలు, సామాజిక సంస్థలు, మేధావి వర్గాలు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు . ఎందుకంటే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు గౌరవనీయులు, మొన్నటి శాసనసభ ఎన్నికలు కాగానే ముఖ్యమంత్రి కాలేదు . నాకు తెలిసి 1978 లో మొట్టమొదట ఈ శాసనసభకు ఎన్నిక అయినట్లు నాకు తెలిసిన సమాచారం . సబ్జక్టు టు ది కరక్షన్ తరువాత నిరంతరంగా , నిర్విరామంగా ఈ శాసనసభ లేదా లోకసభకు ఎన్నికయిన ప్రజా ప్రతినిధి . ఆ ప్రాంత ప్రజల మన్ననలను పొందినవ్యకి . శాసనసభ్యునిగా, లోకసభ సభ్యునిగా కొనసాగిన సందర్భంగా ఎసైన్ చట్టం తెలియదు అంట్ ఎట్లా నమ్మశక్యం సార్ ? . ఎసైన్ భూమి ఎవరు చేస్తారు ? ఎసైన్‌మెంట్ చేయడానికి శాసనసభ నియోజకవర్గంలో

కమిటీ ఉంటుంది . దానికి ఛైర్మన్‌గా ఆ ప్రాంతం శాసనసభ్యుడే ఉంటారు . ఆర్‌డివో కన్వీనరు, , ఎంఆర్‌వో సభ్యులు . సంబంధిత అధికారులతో కలిసి ఎస్సైన్‌మెంట్ చేస్తారనేది ఈ సభకు తెలియజేయాల్సిన అవసరం ఉంది . గౌరవనీయులు రాజశేఖర రెడ్డిగారు శాసనసభ్యునిగా, లోకసభ సభ్యునిగా ఎన్నిక కాకముందే , ఎస్సైన్డ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించకముందే ఈ ఎసైన్ భూములు వారికి గానీ, వారి కుటుంబసభ్యులకు గానీ, గతంలో వున్న ఎంఎల్‌ఏలు, వీరు భూమిలేని నిరుపేదలని, దారిద్ర్యరేఖకు దిగువన వున్న కుటుంబం అయినందున వారికిగాని, వారి బంధువర్గానికి గానీ ఆనాటి ఎసైన్ భూములు ఎసైన్ చేసిందా ? వ్యక్తపరచాల్సిన బాధ్యత వారిపైన ఉంది . మనమందరం మన వోటరు మహాశయులకు బాధ్యులం . వారు వ్యక్తిగతంగా సామూహికంగా మన దగ్గర అధికారికంగా సమాచారం అడగడం కొరకు గానీ మనలను నిలదీయడానికి గానీ అశక్తులు . వారి వద్ద అధికారికంగా ఏమీ లేదు . ఎన్నికలలో పోటీచేసే సందర్భంగా ఈ దేశంలో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ఎన్నికల కమీషన్ ముందు అభ్యర్థిగా ఇక్కడ వున్న 294 మంది శాసనసభ్యులు వారికి ఉన్న ఆస్థిపాస్థులు ఆ రోజు శాసనసభ్యునిగా పోటీచేస్తున్న సందర్భంగా మీకున్న స్థిర, చర ఆస్థివివరాలు అడిగారు . నేను అనుకుంటున్నాను, ఈ శాసనసభలో ఇచ్చిన స్టేట్‌మెంట్ లో చూపించిన సర్వే నెంబరు, దానికి అనుకూలంగా చూపించిన భూ పరిమితి గౌరవనీయులైన రాజశేఖర రెడ్డిగారు వ్యక్తిగా వారికి ఉన్నట్లుగా గానీ, లేదా వారి కుటుంబసభ్యులు స్పౌజ్, కుమారులు, వారి బిడ్డలకు ఇంత ఉందని ఎలక్షన్ కమీషన్ ముందు, రిటర్నింగ్ అధికారి ముందు ఫైల్ చేశారని భావిస్తున్నాము . ఆ రోజు ఫైల్‌చేసిన ఎఫిడవిట్ ఇది . అభ్యర్థిగా రాజశేఖర రెడ్డిగారు శెట్టిగుంట, కోడూరు మండలాల్లో సర్వే నెం . 2583 లేక 85 ఇందులో స్పష్టంగా లేదు, తమకు కాపీ పంపుతాను . ఇందులో 25 ఎకరాలు అని నివేదించారు . ఇది అగ్రికల్చర్ ల్యాండ్ . పులివెందులలో నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ క్రింద సర్వే నెం . 4/3 క్రింద 4 .65 ఎకరాల చూపించారు . శెట్టిగుంట గ్రామం, కోడూరు మండలంలో స్పౌజ్ పేరుమీద సర్వే నెం . 27/3 లో 20 ఎకరాలు చూపించారు . ఎన్నికల కమీషన్ ముందు, రిటర్నింగ్ ఆఫీసర్‌కు నివేదించిన వివరాలు , సర్వే నెంబర్లు ఒక్కటి కూడా ఈ రోజు శాసనసభకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కనిపించడంలేదు . సరెండర్ చేయగలిగితే సర్వే నెంబర్లు ఇందులో ఉండాలి . ఇందులో ఆ వివరాలు పూర్తిగా లేవు . రిటర్నింగ్ ఆఫీసర్ ఈ రోజు సరెండర్‌చేసిన డాక్యుమెంట్స్, స్టేట్‌మెంట్‌లో చూపించిన కుటుంబసభ్యుల వివరాలు , వారిపేరున ఉన్న భూముల వివరాలు కూడా ఆనాడు రిటర్నింగ్ ఆఫీసర్ ముందుగానీ , ఎలక్షన్ కమీషన్‌కు గానీ చూపించినట్లు వివరాలు లేవు . ఇది మీకు పంపుతున్నాను .

( కాపీని గౌరవ శాసనసభాపతికి పంపారు )

నేను డాక్యుమెంటేషన్ ప్రూఫ్‌తో మాట్లాడుతున్నాను . ముఖ్యమంత్రిగా, ఒక ప్రజా ప్రాతినిధ్యం పొందగలిగిన వ్యక్తిగా తప్పుడు సమాచారం రిటర్నింగ్ అధికారికి, ఎన్నికల కమీషన్‌కు ఇచ్చిన వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య తెలంగాణా రాష్ట్ర సమితి నడుపుతున్న ఉద్యమానికి అనుకూలంగా సోనియాగాంధీగారు తెలంగాణా ఇస్తానని చెబుతున్నా, రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఎట్లా తప్పు సమాచారం ఇచ్చారో, సోనియాగాంధీగారికి కూడా తెలంగాణా మాట ఉద్యమం లేదు . తెలంగాణా ఎవరూ అడగడం లేదు . నేను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమం తో తెలంగాణా ప్రజలందరూ రాజశేఖర రెడ్డిగారి భజన చేస్తున్నారు, తెలంగాణావాదం ఎక్కడా లేదు అని అక్కడ కూడా తప్పుడు సమాచారం ఇచ్చి, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు అడ్డుపడిన వ్యక్తి .

మ.12.20

రాష్ట్రంలో సాగుతున్నది చట్టబద్ధమైన పాలనేనా ? రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన జరగడం లేదు. అటువిక పాలనా పద్ధతులూ, అనేక చట్ట ఉల్లంఘనా నిర్ణయాలు ప్రభుత్వ పక్షాన మొదటి నుంచీ కూడా చేపట్టబడ్డాయి. భూ పరిమితి చట్టానికి మించి భూమి కలిగి వున్నట్లుగా ముఖ్యమంత్రిగారే స్వయంగా తన తప్పును ఒప్పుకున్న సందర్భంలో చట్ట పరిధిలో వారు ప్రాసిక్యూట్ చేయబడాలి. చట్ట పరిధిలో వారికి శిక్ష పడవలసిన అవసరం కూడా వుంది. చట్టాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి, రెండున్నర సంవత్సరాల కాలంగా రాష్ట్ర ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు తీసుకున్నటువంటి మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి రేపటి నుంచి ఏ మాత్రమూ అటువంటి అవకాశం వుండకూడదు.

చట్టాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక, సామాజిక హక్కును కోల్పోయారు కాబట్టి అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగ కూడదు. వారు తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి చట్టాన్ని గౌరవించాలని, చట్టాల పట్ల, రాజ్యాంగం పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి మాత్రమే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుండవలసిన అవసరం వుంది కాబట్టి రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, మన రాష్ట్రంలో పేదలకు చెందవలసిన ప్రభుత్వ భూములు వివిధ భూస్వాములు కాని, కామందులు కాని, లేక కంపెనీలు కాని అనధికారికంగా కలిగి వుండడం, ఈ ప్రభుత్వ భూములు పేదలకు చెందవలసినవి అన్యాక్రాంతం కావడాన్ని గమనించి పేదలకు చెందవలసిన భూమిని ఏ రకంగా ప్రభుత్వం తిరిగి పొంది పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతోను, ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని, భూసంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టడం కాని, బ్యాంకులను జాతీయకరణ చేయడం కాని, రాజభరణాలను రద్దుచేసి భారత పౌరులందరూ సమానమేననే భావనను కలిగించిన విప్లవాత్మకమైన నాయకురాలైన శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఆశయాలకు అనుగుణంగా, మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు కేవలం చట్టాలను రూపొందించడమే కాదు, ఆ చట్టాలను అమలు చేయడంలో అవాంతరాలు కలగకుండా వుండాలని కోరుకున్న మహా వ్యక్తి.

వాస్తవంగా ఆ భూములను 1980కి ముందు వారి తండ్రిగారు కొనుగోలు చేసిన భూములు, పట్టా భూములు అనే భావనతో లీగల్‌గా అథెంటికేటెడ్ డాక్యుమెంట్లను పరిశీలన చేసిన తరువాత, కొన్న భూములు. ఈ క్రమంలో డి.కె..టి. అసైన్డ్ భూములుగా గ్రహించడంతో తాను మొదట రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశ్యంతో, ఆచార్య వినోబా భావేగారు కాని, పుచ్చలపల్లి సుందరయ్య గారు కాని, తరిమి నాగి రెడ్డి గారు కాని, వారి ఆశయాలకు అనుగుణంగా, కేవలం ఆదర్శాలను వల్లించడమే కాదు, వాటిని అమలు చేయడంలోనూ ముందుండాలనే భావనకు అనుగుణంగా, తమ భూములను ముఖ్యమంత్రి గారు ప్రభుత్వానికి తిరిగి ఇచ్చెయ్యడం జరిగింది.

మొత్తం 614 ఎకరాలు అసైన్డ్ భూములు, డి.కె.టి. భూములు కాగా, పట్టా భూములుగా భావించి, కొనుగోలు చేసినవి. విజయరామారావు గారు డాక్టరు. రాజేశ్వర రావు గారు ఒక న్యాయవాది. అసైన్డ్ భూములు రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నమోదు చేయబడి వుంటాయి. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ కోసం, మార్పు కోసం, ఎవరు ప్రతిపాదించినా, వాటిని రిజిస్ట్రార్ అంగీకరించే పరిస్థితి వుండదు.

Section 5 of the Land Assignment Act deals with "Prohibition of Registration of assigned lands". It reads, "Notwithstanding anything contained in the Registration Act, 1908, on or after commencement of this Act no Registering Officer shall accept for registration any document relating to the transfer or creation of any interest in any assigned land included in the list of assigned land in the District which shall be printed by the District Collector and shall be published by the Publishing Officer except after clear prior permission of the District Collector concerned." The legal interpretation is very clear.

భూమి కొనుగోలు చేసినపుడు, ఆ పర్టిక్యులర్ ఆస్థికి సంబంధించిన ధృవపత్రాలను, అంటే ఆ పట్టా ల్యాండ్స్‌కు సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్‌ను పరిశీలింపజేసి, రిజిస్ట్రార్‌కు దాఖలు పరిస్తే, - even while executing document, the Executent has also to give a Declaration. ఆ భూమిని విక్రయించదలచుకున్నపుడు, ఆ పట్టాదారుడు, ఆ విక్రయ దస్తావేజులో ఒక డిక్లరేషన్ ఇవ్వాల్సి వుంటుంది. అంటే, కేవలం అమ్మదలచుకున్న భూమి యొక్క పట్టానే కాకుండా, అది ఏ విధమైన ప్రభుత్వ ఆస్థి కాదని ఒక డిక్లరేషన్ ఇవ్వాల్సి వుంటుంది. ఇవన్నీ పరిశీలింపజేసి, కొనుగోలు చేసి, పట్టాను పొందిన తరువాత, అవి డికెటి భూములని గ్రహించబడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు తాను ముఖ్యమంత్రి పదవిలో వున్నారు కాబట్టి తాను ముందర ఆదర్శంగా వుండాలని, ఆదర్శంగా నిలిస్తే, అందుకు ఆయనను అభినందించాల్సింది పోయి, ప్రజలలో ముఖ్యమంత్రి గారికి పెరుగుతున్న ఆదరణను, అభిమానాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతున్నారు.

ఇదే భూమిని మన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు కలిగి వున్నట్లయితే ఆయన లీగల్ ప్రొటెక్షన్ తీసుకుని, నేను కొనుగోలు చేసిన నాడు ఇది పట్టా భూమిగా భావించి కొనుగోలు చేసాను, లీగల్‌గా ఆథెంటికేటెడ్ డాక్యుమెంట్లను పరిశీలించి కొనుగోలు చేసాను, ఇందులో పొరబాటేమైనా వుంటే, రిజిస్టర్ చేసిన రిజిస్ట్రార్‌ది పొరబాటు, అమ్మిన వారిది పొరబాటు, ఈ మొత్తం 310 ఎకరాల భూమి నాకూ, నా కుటుంబానికీ సంబంధించిన భూమి అని లీగల్ ప్రొటెక్షన్ తీసుకునేవారు. దయచేసి పెద్దలు రాజేశ్వర రావు గారంటే మా జిల్లాలో చాలా గౌరవం వుండేది, ప్రత్యేకించి నాకు.

మ.12.30

ఎందుకంటే, వారు మా తండ్రి సమకాలికులు. స్వాతంత్ర్యం కోసం పోరాడి చేసిన వారు, భూదాన ఉద్యమంలో పాల్గొన్నవారు. పేదలకు భూమిని పంపిణీ చేయడం వారు జీవనాశయంగా భావించినవారు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకులుగా వారిని గౌరవించేవారము కానీ ఏనాడయితే *★★వారు కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకులు. వారు ఈ విధంగా మాట్లాడడం నిజంగా నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

( అంతరాయం )

రాజేశ్వరరావుగారంటే నాకు ఇప్పటికీ గౌరవం ఉంది. ఆరోపణ చేయాలని కాదు.

* Expunged as oredered by the Chair

మిస్టర్ స్పీకర్ః జీవన్‌రెడ్డిగారూ సబ్జక్ట్ మీద మాట్లాడండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః నేను సబ్జక్ట్ మీద మాట్లాడుతున్నాను. వారు ఆరోపణ చేస్తే సరిగ్గా ఉంటుంది. మేము వాస్తవాలు మాట్లాడితే కాదా? రాజకీయాలు చేయడం లేదు. వారి తమ్ముడు విద్యాసాగరరావుగారు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు ఈనాడు ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్‌లో అవినీతికి పాల్పడిన వ్యక్తిగా వారిని ఆరోపించారుకదా?

( అంతరాయం )

అక్కడ నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. గురివింద గింజ నీతి చెప్పినట్లు వారు మొత్తం అవినీతి ఆరోపణలు కలిగి ఉన్నారు. ఇక్కడేమో రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలనే భావనతో వీరు ఈనాడు ఇక్కడ అవకాశం కలిగి ఉన్నా చట్టప్రకారంగా 310 ఎకరాలు కొనుగోలు చేసిన నాటికి ఈ ఆస్థి విలువ ఎకరం రు.50,000 ఉంటే, మినిమం రు.10 లక్షలుంటుందని అంటున్నారు. 310 ఎకరాల విలువ ఒకటి, రెండు కోట్ల రూపాయలు కొనుగోలు చేసిన నాటికి ఉంటే ఈనాడు ప్రభుత్వానికి ఇచ్చిన రేటు కూడా దయచేసి గమనించాలి. ఈ 300 ఎకరాలలో వారు సాగు చేసింది ఏమిటి? హార్టీ కల్చర్ ఏదైతే ఉందో.....

( గౌ.వ తెలుగుదేశం పార్టీ వైపు నుండి తీవ్ర అభ్యంతరాలు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః తమరిని మేము కోరేదేమంటే, సభలో ఒక ముఖ్యమైన సబ్జక్ట్ వచ్చింది. మా ముందున్న సమాచారాన్ని తమ దృష్టికి తీసుకువచ్చాము. ఎవరు లేచి మాట్లాడినా వారి మీద బురద చల్లుతూ ఉంటే ఎలా? మేము అడిగిన దానికి జవాబు చెప్పమనండి. సభలో ఎవరూ మాట్లాడరాదు, అపోజిషన్ పార్టీలవారు అసలు నోరు మెదపరాదు, ఎవరూ నోరు మెదపరాదంటే ఇదెక్కడి న్యాయం? ఈరోజు సబ్జక్ట్ ఏమిటి? 310 ఎకరాలలో గవర్నమెంట్ ల్యాండ్ సరెండర్ చేశామంటున్నారు. ప్రభుత్వ ల్యాండ్ సరెండర్ ఎలా చేస్తారు? అది హోల్డ్ చేసిన వ్యక్తి గురించి చెప్పినందుకు ఆ పెద్దమనిషిని పట్టుకొని జీవన్‌రెడ్డిగారు అలా మాట్లాడడం భావ్యమా? తమరే చెప్పండి. ఇది ఏమిటి? అపోజిషన్ పార్టీవారు మాట్లాడరాదా?

శ్రీ టి. జీవన్‌రెడ్డిః గౌ.వ సభ్యులు దయచేసి నేను మాట్లాడేది అర్ధం చేసుకోవాలి. పెద్దలు రాజేశ్వరరావుగారంటే నాకు గౌరవం. ఆ గౌరవంతో మాట్లాడాను. దురదృష్టం ఏమంటే వారు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి పోయి పోయి ఈ స్వార్ధ రాజకీయ శక్తులలోకి పడిపోయారనే బాధతో మాట్లాడానుతప్ప వారి మీద గౌరవం లేక కాదు, వారి మీద గౌరవం ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జీవన్‌రెడ్డిగారు కానీ ఇటు వైపు వారు కానీ .. I have already made it clear. Any personal allegations, without giving a proper notice, will not be allowed to go on record. It will be applied to the entire House.

SR T.JEEVAN REDDY: I have not made any personal allegations against anybody. నేను ఏ విధమైన ఆరోపణ చేయలేదు. ఇప్పటికీ చెబుతున్నాను. నాకు వారంటే గౌరవం ఉంది. పోయి పోయి ఆ పెద్ద మనిషి ఎందుకు ముందు పెట్టాలి. చేసిన పాపం వారు చేసి ఈ రోజు ఆయన దీనిని ముందు పెట్టి★★ వారిని కొట్లాడు, కొడ్లాడు అంటే ఆయన ఏమి కొట్లాడతారు చెప్పమనండి. ఏదైనా చేస్తే సరిగ్గా చేయాలి.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకుని పెద్ద మనిషిని పట్టుకొని ఏమిటి అలా మాట్లాడడం అని అనసాగారు )

మ.12.40

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :- నేను చాలా స్పష్టంగా చెప్పాను. నోటీసు ఇవ్వకుండా ఎవరూ ఆరోపణలు చేయరాదు. నోటీసు ఇవ్వకుండా ఎవరు ఆరోపణలు చేసినా రికార్డుల్లోకి పోవు. దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. ఈ చర్చని పూర్తి చేసి మిగతా అంశాల్లోకి వెళ్లాల్సి ఉంది.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పోడియం నుండి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు.)

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, వాస్తవాలను భరించే శక్తి ఉండాలి. నేను ఎవర్ని కించపరచలేదు. పెద్దలు రాజేశ్వరరావు గారంటే నాకు గౌరవం ఉంది. ఆయనను కించపర్చాలన్న భావన ఎన్నడూ లేదు. నేను slip of tongue ఏదైనా మాట్లాడి ఉంటే I will withdraw అని అంటున్నాను. ప్రతిపక్షాల వారు వాస్తవాలను గ్రహించాలి. పెద్దలు వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు తీసుకొన్న మహత్తర నిర్ణయాన్ని వారు జీర్ణించుకోలేక అలా మాట్లాడుతున్నారు. 1980వ సంవత్సరానికి ముందు రాజశేఖరరెడ్డి గారి తండ్రి హయాంలో unknowingly believing to be patta land కొనుగోలు చేసిన భూములు......

(అంతరాయం)

I have already read out as to what Section 5 says. వీరు కొనుగోలు చేసిన దాన్ని ప్రభుత్వా నికి దాఖలు పరస్తే, ఈ రోజు వీరు విమర్శిస్తున్నారు. ఆనాడు వెంకయ్యనాయుడు జాతీయనాయకుడిగా, 1978వ సంవత్సరంలో శాసనసభ్యునిగా, లా పట్టభద్రునిగా, అడ్వకేట్‌గా ఉండి, ' ఏమీ ఆదాయం లేని నిరుపేదను నాకు అసైన్డ్ ల్యాండ్ కావాలని ధరఖాస్తు చేసుకొంటే ఆయనకు 5 ఎకరాల భూమిని 1978వ సంవత్సరంలో ప్రభుత్వం ఇస్తే' ఆనాటి నుండి 2004-05వ సంవత్సరం వరకు ఆయన ఆధీనంలో పెట్టుకొని అనుభవించారు. దీనిని మా పార్లమెంట్ సభ్యులు బయటపెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటే, తెలుగుదేశం నాయకులు స్పందిస్తూ, 'ఆయన తనకు తానే భూమిని ప్రభుత్వానికి సరెండర్ చేయడాన్ని గొప్పతనం' అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్పోక్స్ పర్సన్ శ్రీ శివప్రసాద్, ఆగస్ట్ 24వ తేదీని ఇచ్చిన పత్రికా ప్రకటనను పరిశీలిస్తే, ' వెంకయ్యనాయుడు గారు, ప్రభుత్వానికి తిరిగి భూమిని స్వాధీన పరిచినందుకు వారిపైన చర్య తీసుకోనక్కర లేదని' తమ పార్టీ అభిప్రాయపడినట్లు చెప్పారు. వెంకయ్య నాయుడు తిరిగి భూమి ఇచ్చినప్పటికీ తప్పు జరిగింది అన్న వాదదనపై శివప్రసాద్ స్పందిస్తూ, ' వెంకయ్యనాయుడు తాను తీసుకొన్న భూమిని ఇచ్చారు. దీనిపై వివాదం ఏముందని అన్నారు'. తమ పార్టీ అధినేత శ్రీ

చంద్రబాబునాయుడు గారు కూడా ఇదే అభిప్రాయం వ్యక్త పరిచారని వివరించారు. మరి నేడు వీరు ఏ విధంగా మాట్లాడుతున్నారో చూడండి.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, ఇంతకు ముందు జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు గారు ఈ మాటపై స్టికాన్‌పై ఉంటారా అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. 'దోపిడి చేసిన సొత్తును కొన్ని సంవత్సరాల తరువాత తిరిగి చెల్లించినంత మాత్రాన దాన్ని నేరంగానే ఎట్లా పరిగణిస్తామో, అదే విధంగా 25 సంవత్సరాల క్రితం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూములను పొందినటువంటి వెంకయ్య నాయుడు కూడా నేరం చేసినట్లే' అని ఆనాడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరి ఈ స్టేట్‌మెంట్‌కే ఆయన కట్టుబడి ఉంటారా చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, ఇద్దరి సభ్యుల ఆరోపణలు విన్నాను. జీవన్‌రెడ్డిగారు చెప్పింది, వెంకయ్యనాయుడు గారు తను ఏ ఆదాయం లేని వ్యక్తిగా, ప్రభుత్వానికి ధరఖాస్తు చేసి, వాస్తవాలను మరుగునపెట్టి అసైన్‌మెంట్ తీసుకొన్న ల్యాండ్ అది. కానీ ఇక్కడ కేసు అది కాదు. ఒక వ్యక్తి తాన పట్టా భూమిని అమ్మడం వల్ల, నేటి ముఖ్యమంత్రి గారి తండ్రి గారైన రాజారెడ్డిగారు డబ్బు పెట్టి, కొని, మోసపోయిన సందర్భంలో ఆ భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పిన సందర్భం ఇది. ఈ రెండింటిని కంపేర్ చేసి చెప్పడం సరైంది కాదని తెలియజేస్తున్నాను. మీకు అవకాశం వచ్చినప్పు మీరు చెప్పండి, సరైన సమాధానం ప్రభుత్వం చెపుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారు ఇప్పుడు సమర్థించింది చూస్తే, ఆ రోజు ముఖ్య మంత్రి గారు మాట్లాడిన విషయాన్ని ఇప్పుడు కిషన్ రెడ్డి గారు చెప్పారు. 'దోపిడీ సొత్తు అప్పగిస్తే నేరం చేయనట్లా' అని క్వశ్చన్ చేసి చెప్పారు. అది ఆయన పేద వాడిగా ప్రకటించుకొని 5 ఎకరాల అసైన్‌మెంట్ ల్యాండ్ తీసుకొన్నాడని రెవెన్యూ మంత్రి గారు అన్నారు. కానీ ముఖ్యమంత్రి గారు చేసిందేమంటే, పేద వారైన ఎస్.సి. లకు ఏవైతే ల్యాండ్స్ ఇచ్చారో ఆ అసైన్డ్ డి.కె.టి. పట్టాలు ఏవైతే చెల్లవో ఆ ల్యాండ్స్‌ని కొన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి గారు ల్యాండ్స్ కొని, నాలుగైదు చట్టాల్ని ఉల్లంఘించారు. చట్టాన్ని ఉల్లంఘించిన ముఖ్య మంత్రి గార్ని మంత్రి గారు సమర్థించే పరిస్థితి వచ్చింది. ఈ భూమి సరెండర్ చేశారని నేడు గొప్పగా నోట్ ఇచ్చారు. ఈ భూమి ఎవరిదని అడుగుతున్నాను. పేద వారి భూమిని ముఖ్యమంత్రి గారు తీసుకోవడం నేరం. ఎండోమెంట్ ల్యాండ్స్, ఫారెస్టు ల్యాండ్ అన్ని ప్రభుత్వ భూములను సరెండర్ చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను. మీరు అది చెప్పకుండా, సమర్థించుకొంటూ నీచాతినీచంగా మాట్లాడుతూన్నారు.

మ. 12.50

మిస్టర్ స్పీకర్ : జీవన రెడ్డి గారు అడిగారు. ఇది మినిష్టరు గారి రిప్లై కాదు. డిబేట్ కాదు. జీవన్ రెడ్డి గారు పార్టీ తరఫున మాట్లాడుతున్నారు. మంత్రి గారి రిప్లై అయిన తర్వాత మీరు మాట్లాడండి.

(INTERRUPTIONS)

This is only an intervention. Chandrababu Naidu Garu, you have made your point now. Leave it there. If need be, you can seek clarifications after the Minister's reply.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు గతంలో ముఖ్యమంత్రిగా చేశారు. వారు రెవిన్యూ మంత్రిగా కూడా పని చేశారు. వాస్తవాలను వారు ఈ విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారు. భూమిని కొనుగోలు చేసినప్పుడు అది ఎసైన్డ్ భూమిగా పరిగణించబడినట్లైతే, దానిని రిజిస్ట్రార్ అంగీకరించరు. సెక్షన్ 5ను నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఈ రోజు రాజశేఖర రెడ్డి గారు, వారి తండ్రి గారు రాజారెడ్డి గారు ఫర్ వాల్యుబుల్ కన్సిడరేషన్, వారి కష్టార్జితం వెచ్చించి , దాని లింక్ డాక్యుమెంట్సును కూడా పరిగణనలోకి తీసుకుని దానిని పట్టా భూమిగా పరిగణించి కొనుగోలు చేశారు. గౌరవ రెవిన్యూ మంత్రి గారు చెప్పినట్లు వాస్తవంగా మోసపోయిన వారు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర రెడ్డి గారి కుటుంబమేనని నేను అంటున్నాను. వారు కేవలం కొనుగోలు చేయడమే కాదు , కొనుగోలు చేసిన తర్వాత, he is the loser because 25 – 30 సంవత్సరాలు గడచిన తర్వాత, ఆరోజు కొనుగోలు చేసిన మొత్తానికంటే ఈ రోజు 10 రెట్లు ఎక్కువ వెచ్చించి, ఫలసాయాన్ని అనుభవించబోయే తరుణంలో దాదాపు 300 ఎకరాల భూమిని , ఎకరం భూమి ధర ఇప్పుడు రూ. 20 లక్షలు ఉంటుంది, ఆ విధంగా 300 ఇంటు రూ. 20 లక్షలు అంటే మొత్తం రూ. 60 కోట్ల విలువగల ఆస్తిని , ముఖ్యమంత్రి గారు ప్రభుత్వానికి సరెండరు చేస్తే వారు అభినందించాల్సింది పోయి , ఇప్పుడు చట్టాలు చట్టాలు అంటూ మాట్లాడుతూ పైకి తెస్తున్నారు. నేను సెక్షన్ 5 గురించి చెప్పాను.

I will read out Section 8 of the A.P. Land Assignment Act.

Section 8 gives protection of Action Taken.

1) No suit, prosecution or other legal proceeding shall lie against any person, officer or authority for anything which is in good faith done or intended to be done in pursuance of Act or any rules thereunder.

2) No suit or other legal proceedings shall lie against the Government for any damage caused or likely to be caused or for any injury suffered or likely to be suffered, by virtue of any provision of this Act, or for anything which is in good faith done or intended to be done in pursuance of this Act or any rules made thereunder.

The legal interpretation as also the case laws are very clear. A conjoint reading of all these provisions show that a list of assigned lands would be available with the Registering office. In case, if the Registering Officer registers an assigned land, any subsequent purchaser who purchases the land, basing on the said registered document can be construed as a person purchasing the property in good faith, since the document is registered. Therefore, if any person purchases an assigned land which has been already registered basing on the registered documents can claim protection under Section 8 that he has purchased the same in good faith and that no prosecution or legal proceedings shall be initiated against him. This is the legal positon.

(అంతరాయం )

ల్యాండు సీలింగు చట్టం గురించి నాకు చెబుతున్నారు. Believing it to be true, the lands purchased by Y.S.Rajasekahara Reddy and his forefathers are coming within the land ceiling, అన్న భావన వారు కలిగి ఉన్నారు. నిజంగా if this extent exceeds land ceiling, (తెలుగు దేశం పార్టీ నుద్దేశించి మాట్లాడుతూ ) మీరు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అందులో 9 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు కడప జిల్లా పట్ల వారు ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. నిజంగానే ఇందులో ల్యాండు సీలింగు యాక్టుకు మించిన భూమిని కలిగి ఉంటే

ఈ బాధ్యత రెవిన్యూ అధికారులది. The Revenue authorities will take into account the whole extent of the land ceilings of that particular family. వారు నోటీసు ఇవ్వాలి stating that you are holding so much of excess land. అప్పుడు , ఏదైతే భూ కమతం దారులు నిజంగా భూమి ఎక్సెస్ కలిగి ఉంటే దానిని దఖలు పరచడమూ మరోటి జరుగుతుంది. ఈ పరిస్థితులలో ల్యాండు సీలింగు యాక్టు డీవియేషన్ లేదు . Not only the pattedar holder has not submitted any ceiling account nor revenue authorities could initiate any action. ఇవి వాస్తవాలు. వారు వాస్తవాలను వక్రీకరించి చెబుతూ చట్ట బద్ధంగా చర్య తీసుకోవాలని అనడం సరైంది కాదు.

(అంతరాయం )

MR. SPEAKER : As a Member, he is expressing his views. The Government will come out with a reply. Then, you can seek clarifications.

DR. N. JANARDHANA REDDY : Sir, I am on a Point of Order.

MR. SPEAKER : Yes, Janardhana Reddy Garu. I have lot of sympathy for you. What is objectionable to you? Without quoting the rule also, I am allowing you.

డా ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులైన జీవన రెడ్డి గారు మాట్లాడుతూ , అవాస్తవాలను రెయిజ్ చేస్తున్నారు. సెక్షన్ 8 ప్రకారం నోటీసు ఇచ్చిన తర్వాతనే , వారు డిక్లరేషను ఇవ్వాలని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. It has been stated very clearly in the Declaration of holding and it is as follows.

**DECLARATION OF HOLDING**

Every person, whose holding on the notified date together with any land transferred by him on or after 24-1-1971 whether by way of sale, gift, usufructory, mortgage, exchange, settlement, surrender or in any other manner whatsoever and any land in respect of which a Trust has been created by him on or after 24-1-1971 exceeds the specified limits shall within 30 days from the notified date on or within such extended period as the Government may notify in this behalf, furnish a declaration in respect of his holding together with such land to the Tribunal within whose jurisdiction, the whole or a major part of his holding is situate containing such particulars including those relating to lands held by him in any part of India outside the State and in such form as may be prescribed.

(అంతరాయం )

MR. SPEAKER : You have made your point Janardhana Reddy Garu. ఒక నిమిషం . ఇది ప్రభుత్వం రిప్లై కాదు. జీవన్ రెడ్డి గారు వారి పార్టీ తరఫున మాట్లాడుతున్నారు.

DR.N. JANARDHANA REDDY : He is misleading the House.

MR. SPEAKER : Let the Minister reply. If need be, then you can seek clarification. He is only expressing his opinion and his party's opinion. That is enough.

శ్రీ టి. జీవన్ రెడ్డి : డాక్టరు జనార్దన రెడ్డి గారిని నేను మంచి డాక్టరే అనుకున్నాను. నేను ఎల్.ఎల్.బి. చేశాను. నేను వకీలును. నేను 10 సంవత్సరాలు వకాల్తా చేశాను. నాకు చట్టం తెలిసే మాట్లాడుతున్నాను. నిజంగా వారు చెప్పిన ప్రకారం ఏదైతే ఉందో , if the land holder feels that he is holding excess to the ceiling, then he has to give declaration. ఇక్కడ ఆ సమస్య ఉత్పన్నం కాదు. సమస్య ఉత్పన్నం కానప్పుడు ఇది పెట్టుకోవచ్చు. There is no feeling of holding of excess land by the land holder.

మ.1.00

అధ్యక్షా, ఈ పరిస్థితుల్లో నిజంగానే పటేదారు అధికంగా భూమి కల్గిఉన్నాడని రెవున్యూ అధికారులు భావిస్తే it is the responsibility of the Revenue authorities to give notice ఇది చట్టం, ఇది ప్రక్కకు పెట్టేసి ఆయనకు తోచిన పేరా చదివితే ఎట్లా నాయనా . Today you are saying D.K.T. Patta. ఇవాళ మీరు డికెడి పట్టా అని చెప్పి అంటున్నారు. ఇవాళ డికెడి పట్టా అని తెలియక కొన్నటువంటి వారు రాజశేఖరరెడ్డిగారు. చంద్రబాబునాయుడుగారు రాజకీయల్లో పూర్తి సమయం హెచ్చిస్తున్నారు కాబట్టి హెరిటేజి వుడ్సు స్వయంగా చూసుకోలేకపోతున్నారు అటువంటి భావనతోని సాంబశివరావు, రిటైర్డు ఐఎఎస్ అధికారిని ఎం .డి.గా నియామకం చేశారు. సాంబశివరావుగారితోటి డికెడి పట్టాకు చెందినటువంటి 5.67 సెంట్ల భూమి, శాంతిపురం, గుండుసెట్టిపల్లె సర్వే నెం .139 లో 2.28 సెంట్లు, సర్వే నెం .136లో 1.97 సెంట్లు, సర్వే నెం 138లో 1.42 సెంట్లు. This is a fact తెలిసి డికెడి పట్టా భూమి కొనుగోలు చేసినటువంటి వ్యక్తి . ఇవాళ తెలియక థర్డుపార్టీతోని పట్టాభూమి అని గ్రహించి వాళ్ల ఫాదర్ కొనుగోలు చేస్తే వారి మీద ఆరోపణల అయ్యా

(అంతరాయం)

ఇది ఒక్కటే కాదు చంద్రబాబు చరిత్ర చెప్పాలంటే బాలపల్లెలో వుంది సర్, బాలపల్లెలో 238 ఎకరాలు, ఇప్పటికే మంత్రిగారు చెప్పినారు, ఆ రోడ్డు వెంటనే పోతుంటే ఇది చంద్రబాబునాయడుగారి జామకాయల తో ట, సపోటపళ్లు తోట అని చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు కూడా సభా సాంప్రదాయాలను పాటించని వాళ్లను ఏమి అనడం లేదు. ముందుగా నోటీసు ఇవ్వాలి. నోటీసు ఇవ్వకుండా రైజ్‌చేశారు. ఇంతకుముందు రాజేశ్వరరావుగారు కూడా ఆదే చేశారు. ఎదురుదాడికి ప్రిపేర్ అయి వస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఇదే హౌస్‌లో చాలా సార్లు చెప్పాము. ఈ ప్రభుత్వం ఇప్పటికే 20 ఎంక్వైరీలు వేశారు. ఇప్పుడు వేస్తునే వున్నారు. 20 రోజుల మునుపు ఇంకో ఎంక్వైరీ వేశారు. ఈ రోజు విజయరామారావుగారు చెప్పినట్టు రాష్ట్రంలో ఉన్న ఎంఆర్ఒలు, డిఆర్ఒలు, జాయింట్ కలక్టర్సు, కలెక్టర్సుతో ఎవరెవరి పేరుతో ఏమి ఉన్నాయో సేకరించారు. నేను అడుగుతున్నాను ఇక్కడ ఎదురుదాడి చేసి తప్పించుకోవడం కాదు, మీరు ఏమి యాక్షన్ తీసుకోవాలో మీరు తీసుకోండి అనవసరంగా సబ్జెక్టు డివియోట్ ,చేసి ఎదురు దాడి చేయవద్దు, మీకు శక్తి వుంటే ఏమి యాక్షన్ తీసుకున్నా మేము అడ్డురావడం లేదు. మీరు అది చేయాలి తప్ప, ముఖ్యమంత్రిగారు చట్ట ఉల్లంఘన చేశారు. ముఖ్యమంత్రి శిక్షార్హుడు అది చెప్పకుండా మొత్తం తిప్పుకుంటూ వారు వస్తున్నారు. ఇది కరక్టు కాదు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. మళ్లీ ఒకసారి చెబుతున్నాము. నా మీదే కాదు అందరు మెంబర్సు మీద మీరు ఎలిగేషన్సు పెడుతున్నారు. విజయరామారావుగారి మీద అదే విధంగా సిపిఎం, తెలుగుదేశం అన్నారు. ఈ ముఖ్యమంత్రిగారికి అలవాటే ఆయన చేసిన తప్పులు తప్పించుకోవాలంటే ఎదురుదాడి

చేయడం తప్పు ఇంకొకటి కాదు అనుకున్నారు. అది మాని మీరు ఏమి చర్య తీసుకుంటారో మీరు మీకు పనిష్మెంటు ఏమి ఇచ్చుకుంటారో చట్టపరంగా చెప్పమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అద్యక్షా, ఇప్పుడు నాకు అర్థం కాలేదు, చంద్రబాబునాయుడుగారి భూములు కొనుగోలు వాస్తవం అన్నారా, అవాస్తవం అన్నారా అది చెప్పకపోయి ఇది చెప్పి ఇది చేసి మీరు కొనుగోలు చేశారా లేదా నేను క్లియర్‌గా చెబుతున్నాను. శాంతిపురం, గుండుసెట్టిపల్లె 5.67 సెంట్లు వారి సర్వే నెంబరు వారిగా మీరు హెరిటేజ్ పుడ్సు ఎం .డి., సాంబశివరావుగారిని పర్చేజర్‌గా నియమించిడికెటి భూములు కొనుగోలు చేశారు. Without answering this you are making allegations on us. మీరు దానికి జవాబు చెప్పక మా మీద ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవాలు చెప్పాలి కదా, ఇవాళ బాలయ్యపల్లె అంటున్నారు. ఇప్పుడే నేను చెప్పా జామకాయలు, సపోటపళ్ల ముచ్చట, అక్కడ జామ అంటే హెరిటేజ్ పుడ్సుకు ఎట్లా అయితే ప్రత్యేకత వున్నదో చంద్రబాబునాయుడుగారి తోటలోని జామకాయలకు, సపోట పళ్లకు ప్రత్యేకత ఉన్నది. అమ్ముకొనేటటువంటి వాళ్లు వారి పేరు చెప్పుకొనే అమ్ముకుంటున్నారు. ఇదే బాలయ్యపల్లిలో సర్వే నెం 127/7లో 2.47 సెంట్లు, సర్వే నెం .128లో 60 సెంట్లు, సర్వే నెం .130/4లో 57 సెంట్లు, బాలయ్యపల్లేలో మీ ఎస్టేట్‌లో ఫెన్సింగ్ చేసుకొని ట్రైబుల్ ల్యాండ్స్‌ని మీరు అనుభవిస్తున్నారా లేదా చెప్పమని అంటున్నాను. దయచేసి, చేసే పనులు అన్ని చేసి , ఇవాళ నేను చెప్పేది ఏదో పత్రికలు చూసి చెప్పడం కాదు. అధింటిటివ్‌గా 16 పొసిసరీ కాలంలో చంద్రబాబునాయుడుగారు ఈ భూములను అనుభవిస్తున్నట్టు రికార్డుడెడ్ ఎవిడెన్సు వున్నది. మీరు డికెడి పట్టా భూములు అనుభవించుకుంటూ...........................

MR. SPEAKER : You have to give Notice before making personal allegations.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, నేను ఏదో దెయ్యాలు వేదాలు వల్లిస్తునట్టు అనుకున్నాను, ఇది ఉల్టాచోర్ కొత్వలు, మీరా మాకు నీతులు చెప్పేది.

MR. SPEAKER : You leave it here.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: మీకు చట్టాలు వర్తించవా అంటున్నా ను నేను.

MR. SPEAKER : Jeevan Reddy garu, you please complete. You are making personal allegations. I have made it very clear, if you want to make personal allegations first you have to give Notice.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: It is not allegation. It is a fact. చంద్రబాబునాయుడుగారిని ఆదర్శంగా తీసుకొని, వారి పార్లమెంటు సభ్యులు సి.రామచంద్రయ్యగారు, స్వయంగా 150 ఎకరాలు డికెడి భూములు అనుభవిస్తున్నారు.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మనం మాట్లాడేది ఏమి సబ్జెక్టు, మనకు ఇచ్చిన నోట్ ఏమిటి సర్ ఈ రోజు వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు 310.57 ఎకరాల ప్రభుత్వానికి సరెండర్ చేసినారు, దాని గురించి మనం చర్చకు కూర్చొన్నాము. ఇక్కడ ఈ రాష్ట్రంలో ఉన్న అందరి సభ్యుల గురించి సపరేట్‌గా తీసుకోండి కాని సబ్జక్టు డివియోట్ కాకుండా చూడండి సభా సమయం వృధా కాకుండా చూడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 20 ఎంక్వైరీలు వేశారు. 23.11.06 నాడు 3 అధికారులను పెట్టి ఇంకో ఎంక్వైరీ వేశారు. ఇంకో ఎంక్వైరీ వేసి ప్రాపర్టీస్ ఎక్కడ ఉన్నాయో ఎంక్వైరీ చేయడంకోసం ఒకటి వేశారు. జీవన్‌రెడ్డిగారు చెప్పిన దాంట్లో 1989లొ అప్పటి ముఖ్యమంత్రిగారు మొత్తం ఎంక్వైరీ చేశారు. అక్కడ నాకు ఏమాత్రం ఇది లేదు. ఆయన అడంగల్ అవి అన్ని చూసుకొని వచ్చి అన్నాడు. మొటేషన్ చేసుకోలేదో తెలియదు కాని ఎప్పుడో ఆ ల్యాండ్స్ అమ్మాము. ఆయన చెప్పే ఆరోపణలు అసత్యం, సత్యదూరం, దాంట్లో వాస్తవాలు లేవు. నేను ఒకటి చెబుతున్నాను. అదికారం వీళ్లకు వున్నది.వాళ్లు ఆరోపణలు చేస్తున్నారు. వాళ్లు ఆరోపణలు చేసి ఎంక్వైరీలు వేసుకున్నారు, ప్రూవ్‌చేయలేకపోయారు. ప్రభుత్వం మీ దగ్గర వున్నది మా అందరిపైన యాక్షన్ తీసుకోవచ్చు . ముఖ్యమంత్రిగారు చెప్పింది ఆయన అడ్మిటెడ్ ఫాక్ట్, ఆయన అడ్మిట్ చేసింది వాస్తవం , చట్టానికి మీరు వ్యతిరేకంగా చేసిన మాట వాస్తవం చెప్పి నేరాన్ని ఒప్పుకున్న వ్యక్తి, మీ ముఖ్యమంత్రి దాని పైన చర్య తీసుకోమంటే తిరిగి తిరిగి మా మీద ఆరోపణలు బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. నేను ఒకటి అంటున్నాను. మీరు నోటీసులు ఇవ్వడం లేదు ఆరోపణలు చేస్తున్నారు. శ్రీ రోశయ్యగారు అప్పుడు మంత్రిగా వున్నాడు. జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఎంక్వైరీ వేశారు, 3 సంవత్సరాలు చేశారు. మీరు ప్రూవ్ చేయలేకపోయారు. ఇదే ఆరోపణలు 1989లో చేశారు. ఇప్పుడు అదే ఆరోపణలు చేస్తున్నారు. మీకు అధికారం వున్నది. మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి, కాని డివియేట్ చేసి ఎదురుదాడి చేసి మీరు తప్పించుకోలేరు. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి కోరుతూ ముఖ్యమంత్రిగారు నేరస్థుడు, ఒప్పుకున్నారు, ముఖ్యమంత్రిగారికి పనిష్మెంటు ఇవ్వాలి తప్ప ఎదురు దాడి చేయడం భావ్యం కాదు, ఇది కూడా గుర్తు పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.1.10

శ్రీ టి. జీవన్‌రెడ్డి: నాకు అర్ధంకావటంలేదు, ముఖ్యమంత్రిగారు ఏమి ఒప్పుకున్నారు? ఒప్పుకున్నారు, ఒప్పుకున్నారని పదేపదే వల్లిస్తే అవాస్తవాలు వాస్తవాలు అయిపోతాయా? ముఖ్యమంత్రిగారు చెప్పింది prior to 1980 వారి తండ్రిగారి కాలంలో though the lands were assigned lands, థర్డ్ పార్టీ పర్చేజ్‌చేసి on verification of the link documents, believing it as Patta Lands, అవి నిజంగా ఎసైన్డ్ ల్యాండ్స్ అయి ఉన్నట్లయితే Section 5 of Land Assignment Actకు అనుగుణంగా అవి రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు చేయబడి ఉంటాయి, అసలు రిజిస్ట్రేషనే కావు, విక్రయదారుడు డిక్లరేషన్ ఇవ్వటం జరుగుతుంది. సర్, నమ్మి మోసపోయినది రాజశేఖరరెడ్డిగారి కుటుంబం. జీవితకాలం కష్టార్జితాన్ని ఆ భూములపై వెచ్చించి ఫలసాయాన్ని పొందబోతోన్న సమయంలో బాధ్యతగల వ్యక్తిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆదర్శంగా నిలవాలనే భావనతో పేదప్రజలకు చెందవలసిన ఎసైన్డ్ భూములు ఎక్కడెక్కడైతే బినామీ పట్టాదార్లు, పెద్దపెద్ద కంపెనీలు అనుభవించటం జరుగుతుందో వాటిని వెలికితీసి మొత్తం భూపంపిణీ చేపట్టి అసలు పేదవాడు అనేవాడు లేకుండా ప్రతి రైతుకు, ప్రతి కుటుంబానికి, దళిత, బలహీనవర్గ కుటుంబాలకు కనీసం 5 ఎకరాల భూమి ఉండేట్లు చూడాలనే భావనతో రాజశేఖరరెడ్డిగారు ముందుకువెళుతుంటే మీరు వాస్తవాలను వక్రీకరించేవిధంగా మాట్లాడుతున్నారు.

హెరిటేజ్ ఫుడ్స్ కొన్నటువంటి భూమిగురించైతే deny చేయటంలేదు. సాంబశివరావుగారు 2006లో హెరిటేజ్ ఫుడ్స్‌గురించి ఏదైతే భూమిని కొనటం జరిగిందో దానిగురించి deny చేయటంలేదు. దీనినిబట్టే క్లియర్ అవుతుంది, knowing fully well that it is a DKT Patta ఆయన కొనుగోలుచేశారని, ఆయన

శాసనసభలో అంగీకరిస్తున్నారని నేను భావిస్తున్నాను. ఈనాడు బాలాయపల్లెలో వెరిఫై చేయించాను. ఈనాటికీ కూడా ఆయన బాలాయపల్లెలో 44 ఎకరాల 55 సెంట్లు కలిగి ఉన్నాడు. వారేగాని, వారి సతీమణిగాని, వారి కొడుకుగాని కలిగి ఉన్న మాట అవాస్తవమా అని నేను ప్రశ్నిస్తున్నాను. కేవలం వారు బాలాయపల్లెలో కలిగి ఉన్న ఆస్తే ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం ఉండవలసిన భూమిని మించిపోయిందని నేను మనవిచేస్తున్నాను.

డా. జి. విజయరామారావు: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, అదే సబ్జక్ట్‌ను మాట్లాడుతున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: విజయరామారావుగారూ, మీరేమీ తక్కువ తినలేదు. తెలంగాణా పేరు చెప్పుకుంటూ మీరెంత చేయాలో అంత చే స్తున్నారు. మీపై హైకోర్టు, లోకాయుక్త స్వయంగా .................. (అంతరాయం)

శ్రీ నాయని నర్సింహారెడ్డి: తెలంగాణాగురించి వీరు మాట్లాడుతున్నారు. తెలంగాణాకు ద్రోహం చేశారు. మీరు దోపిడీ దొంగలు. మీకు సిగ్గులేదా? మొన్ననే చెంపపై కొట్టి పంపించారు. ఏమి మాట్లాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్: నర్సింహారావుగారు, వారు పూర్తిచేస్తున్నారు, పూర్తిచేయనీయండి. జీవన్‌రెడ్డిగారూ, మీరు పూర్తిచేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: విజయరామారావు, నువ్వు తెలంగాణావోడివి, నేనూ తెలంగాణా వాడినే.

డా. జి. విజయరామారావు: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సర్, నేను వారి మీదేమీ ఎలిగేషన్ చేయటంలేదు. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే జీవన్‌రెడ్డిగారు నాపైన కూడా ఏదో సమాచారం సభముందు పెట్టేందుకు సిద్ధమౌతున్నారని నాకు అర్థమౌతోంది. నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమంటే సభను మిస్‌లీడ్ చేసే ఏ ఇన్ఫర్మేషన్ ఏ సభ్యుడినుండి కూడా రాకూడదు. సర్, నేను రూల్.302 క్రింద పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తాను. ఒకవేళ ఏ సభ్యుడైనా ఏ అంశాన్నైనా లేవనెత్తితే దానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ వారివద్ద ఉండాలి, సభలో కూడా పెట్టాలి. ఇక్కడ పాయింట్ ఏమంటే, జీవన్‌రెడ్డిగారు ఏమంటున్నారంటే సి.ఎమ్.గారి తండ్రిగారు ఆ భూములన్నీ కొన్నప్పుడు ఆ ల్యాండ్స్‌ను ప్రైవేట్ ల్యాండ్స్‌గా పరిగణించబడింది, దానికి లింక్ డాక్యుమెంటేషన్ కూడా ఉన్నదంటున్నారు. సర్, వారు లింక్ డాక్యుమెంటేషన్‌ను క్వోట్ చేశారు. Link Documentation is also in favour of the Patta. Since the Link Document is in favour of the Patta, the then Raja Reddygaru కొనుక్కున్నారని చెబుతున్నారు. ఆ లింక్ డాక్యుమెంట్‌ను సభముందు పెట్టాలి. సర్, nature of the land క్లాసిఫై అయి ఉన్నది. భూముల క్లాసిఫికేషన్ 1978లో జరగలేదు. నేనేమీ ఎలిగేషన్ చేయటంలేదు.

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు, నేను మొదలే చెప్పాను. ఇప్పుడు మాట్లాడేవారు మీ మీ రెస్పెక్టివ్ పార్టీస్ ఒపీనియన్స్ చెబుతున్నారు. జీవన్‌రెడ్డిగారు కూడా వారి పార్టీ ఒపీనియన్ చెబుతున్నారు. దానికి మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు. After the Minister's reply, if need be, you can seek clarification. All are expressing their respective party's opinion. The version of the

Government will be given by the Hon'ble Minister. You have to wait till that time, కూర్చోండి.

డా. జి. విజయరామారావు: Nature of the land, classification కూడా రివీల్‌చేస్తే బాగుంటుంది. ఇది ఒక్క సైడ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఆ వైపు, ఈ వైపువారు ఏమేమి క్లెయిమ్ చేస్తున్నారో అవన్నీ రావాలి. పోరంబోకు ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ లేక మరేమిటనేది తెలిపే nature of land, classification బయటకు రావాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: In this August House everybody is saying Point of Order. అధ్యక్షా, ఆర్డర్‌లేని హౌస్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటున్నారు. అది మీరు చూస్తున్నారు. మీ ఇబ్బందులేమిటో మేము చూస్తున్నాము. Let me mention this 302 Sir. Page 120 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, item No.6 reads as follows :"A member shall not raise a Point of Order (a) to ask for information; or (b) to explain his position. అనవసరంగా వాదనను ఇంటరప్ట్ చేస్తూ చర్చను పూర్తికాకుండా చేసే ప్రయత్నం మంచిది కాదు సర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: విజయరామారావుగారు ఏమి చెప్పారో నాకు తెలియటంలేదు సర్. నేను నోటీసు ఇవ్వలేదని అంటున్నారా లేక వారు తప్పుడు రసీదులు సృష్టించారని లోకాయుక్త చెప్పటం, హైకోర్టు భూకబ్జాదారునిగా పేర్కొనటం అవాస్తవమని చెబుతున్నారా? ఏమి చెప్పారు సర్? ఇదా, అదా? 145 ఎకరాల భూమి వివాదాస్పదంగా మారటంతో పవర్ ఆఫ్ అటార్నీ తీసుకోవటం వాస్తవమని నేను అంటున్నాను. ఆయన తప్పుడు రసీదులు సృష్టించారని లోకాయుక్త తీర్పు చెప్పింది సర్. తప్పుడు రసీదులు సృష్టించటం అవాస్తవమా సర్? చంద్రబాబునాయుడుగారిగురించి నేను ఏదైతే మాట్లాడితే దానిగురించి జవాబు చెప్పక దీనిగురించి మాట్లాడుతూ నోటీసు ఇవ్వలేదు …………….. (అంతరాయం)

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి: నోటీసు ఇవ్వకుండా ఈరకంగా మాట్లాడితే ఎట్లా? మీరు వారిని ఎలౌ చేస్తున్నారా? ఇది మంచిది కాదు సర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: నువ్వు అసలు సంగతి చెప్పవయ్యా, నోటీసుగురించి తరువాత మాట్లాడు.

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డిగారికి చెబుతున్నాను, అందరికీ చెబుతున్నాను. Without Notice, any allegations from either side will not go on record. I am again advising the Member to maintain restrain. Jeevan Reddygaru, you are well versed with the rules.

SRI T. JEEVAN REDDY: Speaker Sir, I am very much within my limits. ఉట్టిగా నన్ను ప్రొవోక్ చేస్తున్నారు. విజయరామారావు మా మిత్రుడు సర్, మా తెలంగాణా బిడ్డ సర్.
మ.1.20

డా.జి.విజయరామారావు: సార్, గౌరవ జీవన్‌రెడ్డి గారు నాకు 145 ఎకరాల భూమితో సంబంధం ఉందని అన్నారు. ఆ భూమికి సంబంధించి పర్టిక్యులర్ సర్వే నంబర్‌లో నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నా, లేక రిజిస్ట్రేషన్ చేయకుండా నేను అ భూమిని కబ్జా చేసుకున్నా, అధికారికంగా కాని అనధికారికంగా గాని ఆ

భూమిలో ఎప్పుడైనా కాలు మోపినా లేదా సరండర్ చేసినా ఈ సభలో ఒకవేళ వారు గాని లేక ఈ గౌరవనీయ సభ గాని రుజువు చేస్తే నేను నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. ఒక వేళ మీరు ప్రూవ్ చెయ్యకపోతే అధికారులు గాని ప్రభుత్వం వద్ద నున్న రికార్డులలో గాని నేను ఆ భూమిని కబ్జా చేసినట్లు లేక అమ్మినట్లు లేక రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్ధారిస్తే నేను రాజీనామా చేస్తాను. నా డిమాండ్ ఇంకొకటి ఉంది సార్.... ఈ విషయాలను నేను ప్రూవ్ చేయమంటున్నాను. ఒకవేళ అధికారులు కాని, ప్రభుత్వం కాని రికార్డుల మీద నేను అందులో కాలు మోపినట్లు, కబ్జా చేసినట్లు నిర్ధారణ చేసినట్లయితే నేను రాజీనామా చేస్తాను. ఎం.ఎల్.ఏ షిప్‌కే కాదు నేను రాజకీయాల నుండి పూర్తిగా, శాశ్వత ంగా రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోతాను. ఈనాడు ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒప్పుకున్నారు. వారే సరండర్ చేశారని చెబుతున్నారు. అది అసైన్డ్ భూమి అని మాకు తెలియక తీసుకున్నామని చెబుతున్నారు. పేదల నుండి మీకు ఆనాడు అందివచ్చిన అధికారంతో వారిని బెదిరించో, బ్రతిమలాడో ఆ భూమిని తీసుకున్నామని మీరు ఈరోజు చాలా స్పష్టంగా రికార్డ్ మీదికి వచ్చారు. కాబట్టి మీరు నన్ను రాజీనామా చేసి పొమ్మంటారా లేక మీరు చేస్తారా అనేది తేల్చవలసిన అవసరం ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడి: సార్, విజయరామా రావు గారు మా మిత్రులని ఇంతకు ముందే చెప్పాను. తెలంగాణా బిడ్డ అని చెప్పాను. దురదృష్టం ఏమిటంటే నీవు కనుక తెలంగాణాలో పుట్టినోడివైతే ఇటువంటి పొరపాట్లు చేస్తున్నావని నేను బాధపడుతున్నానని అంటున్నాను. నీవు ఆ భూమి మీద అడుగుపెట్టావో లేదో నాకు తెలియదు. నీవు భూమి మీద అడుగుపెట్టావని నేను అనలేదని అంటున్నాను. కాని, నేను అనకున్నా లోకాయుక్త అన్నది. మీరు తప్పుడు రసీదులు సృష్టించారని తీర్పు చెప్పిందని అన్నాను. నేను అన్నది ఏమిటి, నీవు ఇచ్చే రిప్లై ఏమిటి? ఈరోజు ఇంటెన్షన్స్ ఆర్ వెరీ క్లియర్. ఇవ్వాళ అడుగుపెట్టారా పెట్టబోతున్నారా , పెట్టగలనని చెబుతున్నారా వారికే తెలియాలి ఆ సంగతి. నేను అంత డీప్‌గా పోవడం లేదు. ఉన్నమాట చెబితే నేను రాజీనామా చేస్తానని అంటే ఎట్లా? నాయనా! ఉండు. ఇంకా రెండేళ్లుంది. నేను కోరడం లేదు పొమ్మని. రెండేళ్ల తరువాత ఎట్లాగూ ఉండరుమీరు . ఎందుకు? ఈ రెండేళ్లైనా ఉండండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డి గారు! ప్లీజ్ కంప్లీట్ చెయ్యండి. Let us get serious with the subject. Now you please conclude.

(INTERRUPTIONS)

During the course of the discussion, if a certain reference is made it is acceptable. But if there is an allegation definetely notice has to be given. I have made it abundantly clear. So we will complete it now. వారిని పూర్తి చేయనివ్వండి. వారు పూర్తి చేసిన తరువాత మీరు చెప్పాల్సిందేదో చెప్పవచ్చు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: సార్ దయచేసి నాకు టైం ఇవ్వండి. నేను ముందే చెప్పాను, వారి మీద వ్యక్తిగతంగా లేదని. మా తెలంగాణా సోదరుడని చెప్పాను.

డా.జి. విజయరామా రావు: ఇప్పుడు జీవన్‌రెడ్డి గారు లేవనెత్తిన అంశానికి వారికి నేను స్పష్టమైన సమాధానం చెప్పాలంటే వారు నాకు నోటీసు ఇస్తే ఈరోజు చెప్పమంటే ఈరోజే చెబుతాను. రేపు చెప్పమంటే రేపు చెబుతాను. ఒకవేళ నాకు ఉన్నాయని చెప్పబడుతున్న భూములు మీరు పర్మిషన్ ఇస్తే ఆ భూములకు

డాక్టర్ విజయరామా రావు గారికి ఎటువంటి సంబంధం లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారి నుండి సర్టిఫికేట్ తెప్పిస్తాను. వారు నోటీసు ఇచ్చిన తరువాత ఆ విషయాలన్నీ మీ ముందు పెడతాను.

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డి గారు మీరు పూర్తి చెయ్యండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : సార్, గురువింద గింజ లాగ తమ క్రింద తప్పులు పెట్టుకొని ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలనే ఒక భావనతో ఆనాడు వారి తండ్రి గారి కాలంలో ఏదైతే లింక్ డాక్యుమెంట్స్ అంటున్నారో వారు కొనుగోలు చేసే సమయంలో వారికి విక్రయదారు ఇస్తే యు మస్ట్ నో ది లింక్ డాక్యుమెంట్స్. వారికి విక్రయం చేసిన విక్రయదారు వారు కొనుగోలు చేసిన డాక్యుమెంట్స్ సమర్పించడం జరిగింది. రిజిస్ట్రార్ ఆఫీసులో అవి అసైన్డ్ ల్యాండ్‌గా లేకపోవడాన్ని కూడా దృష్టిలోకి తీసుకొని వారు పర్చేస్ చేస్తే ఇవ్వాళ తెలుగుదేశం నాయకులు నేను చంద్రబాబు నాయుడు గారిని అనడం కాదు. వారి మొత్తం పార్టీ చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకొని ఉండాల్సిందని కోరుతున్నాను. అయితే కడప జిల్లాలో శ్రీ రామచంద్రయ్య గారు పార్లమెంట్ సభ్యుల స్థాయికి ఎదిగిన వారు. వారు ఇవ్వాళ 150 ఎకరాల డీ..కె.టి పట్టా భూములు కొనుగోలు చెయ్యడమే కాదు ఒంటిమిట్ట మండల రెవెన్యూ అధికారి గారు చౌకుపల్లిలో అక్రమంగా కొన్న వాస్తవాన్ని ధృవీకరించారు. This is the fact ........

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి బైటాయించారు)

మిస్టర్ స్పీకర్ః సుబ్బరాయుడు గారూ, ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్ .........

డా.ఎన్.జనార్ధన రెడ్డి: సార్ సభలో లేని వారి గురించి నోటీసు ఇవ్వకుండా ఎట్లా మాట్లాడుతారు?

మిస్టర్ స్పీకర్: సభలో లేని వారి గురించి గాని సభలో ఉన్న వారిపై ఆరోపణలు చెయ్యాలనుకుంటే గాని నోటీసు ఇవ్వాలని స్పష్టంగా చెప్పాను. If anybody is deviating the Mike will be cut. I am making it abundantly clear.

(శ్రీ జి.కిషన్ రెడ్డి గారి నుంచి అంతరాయం )

MR. SPEAKER: I have clarified from the Chair itself. Nothing more to clarify.

మ.1.30

(Interruptions)

MR. SPEAKER: If you want to make any allegations you have to give notice. There is a rule. We will have to look into the rule. I am sorry. It is not proper. ఈ సైడ్ గాని, ఆ సైడ్ గాని Any allegation made without a notice will not be allowed. హౌస్‌లో ఉన్న ప్రతి సభ్యునికి ఇది వర్తిస్తుంది. It is applicable to the entire House.

The House is adjourned to meet again at 8.30 A.M on Friday, the 15th December, 2006.

**(The House then adjourned at 1.31 P.M to meet again at 8.30 A.M on Friday, the 15th December, 2006.)**

************